Vol. IX
No. 6

21st June, 1979.
(Thursday)
31 Jyeshtha, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 417 |
| Short Notice Question and Answer. | .. 437 |
| Written Answers to Questions. | .. 440 |
| Business of the House. | .. 470 |
| Announcement: | |
| re: Programme for conducting the Elections to the State Library Committee and various other Railway Users' Consultative Committees. | .. 470 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: (1) Scarcity or Drinking Water in Anantapur District. | .. 471 |
| re: (2) Strike Notice given by the Medical Employees. | .. 474 |
| Paper Laid on the Table. | .. 484 |
| Paper Placed on the Table: | |
| re: Report on the decisions of the Business Advisory Committee. | .. 485 |
| Government Bill: | |
| The Tirumala Tirupathi Devasthanams Bill, 1979. | .. 485 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD,
1980

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Sixth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 21st June, 1979.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Eviction of Hut Dwellers on the Lands of Municipal Corporation in the Twin Cities

61—

3942(G)Q- Sarvasri M Omkar (Narsampet) K. Satyanarayana (Repalle) and A. Lakshminarayana (Miryalaguda):-- Will the Minister for Endowments and Municipal Administration be pleased to state:

(a) the number of hut dwellers in the twin cities of Hyderabad-Secunderabad on the lands of Municipal Corporation, road sides, and landlords ;

(b) the number of such hut dwellers being evicted without showing alternative sites ; and

(c) the reasons therefor ?

దేవాదాయ, మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి (శ్రీ పి. వి. చౌదరి):- (ఎ) మునిసిపలు భూములు ప్రభుత్వ భూములు, రోడ్డు పక్కల ప్రైవేటు భూముల్లో నివసించుచున్న గుడిసెల నివాసుల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది;

---

An asterisk before the name indicates confirmation by the Member.

| | | |
|---|---|---|
| (i) మునిసిపలు, ప్రభుత్వ భూములలో | .. | 3,945 |
| (ii) రోడ్డుప్రక్క భూములలో | .. | 105 |
| (iii) ప్రైవేటు భూములలో | .. | 61,811 |
| మొత్తం | .. | 65,861 |

బి) ఈ క్రింది వివరాల ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలను చూపించకుండా 65 మంది గుడిసె నివాసులను ఖాళీ చేయించారు:

| | | |
|---|---|---|
| (i) లాలాగూడలోని సాయిబాబా దేవాలయం వద్దగల స్థలము నుండి | .. | 50 కుటుంబాలు. |
| (ii) పాన్ బజార్ వద్దగల స్థలము నుండి | .. | 15 కుటుంబాలు. |
| మొత్తం | .. | 65 కుటుంబాలు. |

(సి) ఉచిత ఖాళీ స్థలాలు లభ్యం కాకపోవటంవలన.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, మంత్రిగారు యిచ్చినటువంటి లెక్కలం కన్నా, మా దగ్గర వున్న సమాచారము ప్రకారము యీ భూములలో నివసిస్తున్నవారు సుమారు లక్షన్నర మందికంటే పైగా వున్నారు. నా యొక్క లెక్క వారి ద్వారా వచ్చింది. ఇప్పటికి ఖాళీ చేయబడిన సంఖ్య 65 మంది అని యిచ్చారు. దాని ప్రక్కన ఒక సున్నను చేర్చుకోవలసి వస్తుంది. దాదాపు 70కు పైగా ఎవిక్టు చేశారు. అనేక కాలనీలలో మీ నాయకుల పేర్లతో నివసిస్తున్నారు. సుమారుగా వేయి కుటుంబాలను తొలగించడానికి బయటనుండి హైర్డ్ గూండాలను పోలీసులను వుపయోగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ దృష్టితో చూచినప్పుడు ఆ స్థలాలనుండి బేదఖలు చేయకుండా ఆర్డర్సు జారీ చేస్తారా?

శ్రీ పి.వి. చౌదరి :- గౌరవసభ్యులు చెప్పినంత పెద్ద సంఖ్య నావద్ద లేదు, మరొకటి మాత్రం వుంది. బి.హెచ్.ఇ.ఎల్. సొసైటీ దగ్గర వున్నటువంటి భూమిలో—బి హైండు మెంటల్ హాస్పిటల్—64 మందిని ఎవిక్టు చేసినట్లు వుంది. స్పెసిఫిక్‌గా గౌరవసభ్యులు ఎక్కడెక్కడ ఎలాంటిది జరుగుతున్నదో చెబితే వాటిని ఆ విధంగా జరగకుండా చూడడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—పోయిన శాసనసభా సమావేశము సందర్భములో సికిందాబాదులోని పాన్ బజారులో అదే విధంగా ఎవిక్టు చేయడానికి ప్రయత్నిస్తే, ఊరేగింపు తీస్తే అప్పటి మంత్రి నాగేశ్వరరావుగారు జోక్యం చేసుకొని పరిష్కారం చేసి ఆల్టర్నేటివ్ స్థలం యిచ్చిన తరువాత ఎవిక్టు కావాలని రెండు మూడు సార్లు నాతో చర్చించిన సందర్భములో చెప్పిన సంగతి వుంది. పాన్ బజారులోని దురదృష్టకరమైనటువంటి వర్తకుల పరిస్థితి ఏమిటి? వారికి పునరావాసం కల్పించారా?

శ్రీ పి.వి. చౌదరి :—నావద్ద వున్న సమాచారము ప్రకారం పాన్ బజారులో రైలు కంపులువద్ద ఆక్ర్యుపై చేసినవారు 150 మంది వున్నారు. ముందు వున్నట్టి వంటి మంత్రిగారు వారితో సంప్రదింపులు చేసి రాష్ట్ర ప్రకారం ఏదో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేశారని తెలిసింది. అది ఏమైనా ఇబ్బందులు లేకుండా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపురం) :—పట్టణాలలో గృహవసతి చాలా ప్రధానమైనది. పాన్ బజారుకు సంబంధించి మంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చారు. ఆల్టర్నేటివ్ సైటు కల్పించేవరకు ఎవిక్టు చేయమని చెప్పారు. పాన్ బజారులో 50 మందికి ఆల్టర్నేటివ్ వసతి కల్పించి ఆ తరువాత చర్య తీసుకుంటే చాలా సంతోషం. అలా కల్పించకుండా తీసుకోవడం సబబు కాదు. చాలా ఇబ్బందులు గాకుండా చూడాలి. 61811 మంది ప్రైవేటు స్థలాలలో వున్నారన్నారు. ఇండ్లు లేనివారికి హోంస్టెడ్ చట్టంద్వారా ఇండ్ల స్థలం ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ పి. వి. చౌదరి :—ముందు వున్నటువంటి మంత్రిగారు అలాంటి ఎస్యూరెన్సు యిస్తే అది క్రమంగా నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తాను. 61811 మంది ప్రైవేటు ల్యాండులో వున్నవారు వున్నారు. వారి భూములు ఏ ప్రాంతములో ఎక్కడ వుంది తెలియదు గాని అయినా వారందరికి గృహవసతి కల్పించవలసిన బాధ్యత వుంది. తప్పకుండా కార్యక్రమము మొదలుపెట్టి వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—20 సూత్రాల పథకము అమలు జరిగేప్పుడు 1975లో ఒక యాక్టు చేశారు. హరిజనులు, గిరిజనులు, ఆర్టిజన్స్, భూస్వాముల భూముల్లో గుడిసెలు వేసుకొని వుండి కట్టుకుంటే వారిని తొలగించవద్దు, హోంస్టేడ్ సర్టిఫికెటు యివ్వాలని వుంది. కాబట్టి ఆ యాక్టును వర్తింపజేస్తారా?

శ్రీ పి. వి. చౌదరి :—ప్రభుత్వ అభిప్రాయం యిండ్లవసతి లేనివారికి కల్పించాలి. ఏదైనా వారందరికి వసతి కల్పించడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. 20 సూత్రాల కార్యక్రమము ప్రకారం గాని ప్రస్తుతం వున్న కార్యక్రమం ప్రకారం గాని వారందరికి వసతి కల్పించాలనేది ప్రభుత్వ పద్ధతి.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—మంత్రిగారు ఎప్పుడైనా కల్పిస్తామంటున్నారు. కల్పించదలచినప్పుడు వారు అక్కడనే వుండడానికి ఆర్డరు జారీ చేస్తారా?

శ్రీ పి.వి. చౌదరి:—అనుమతి లేకుండా చాలా చోట్ల గృహవసతి లేనివారు ఇండ్లు వేసుకొని వున్నారు. వారిని తొలగించడానికి కొన్ని యిబ్బందులు వున్నవి. వాటిని అమలు పరచవలసిన బాధ్యత వుంది. ఇండ్లవసతి వేరే చోట కల్పించవలసిన బాధ్యత వుంది. వారికి బాధ కల్పించాలని ప్రభుత్వ వుద్దేశం కాదు. వారికి వసతి కల్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీమతి మల్లు స్వరాజ్యం(తుంగతుర్తి): — గత సమావేశము సందర్భములో గుడిశెలవారు 100 మంది ప్రదర్శనచేసి మినిష్టరుగారికి దరఖాస్తు పెట్టుకున్నారు. వారు చేస్తామన్నారు ప్రత్యామ్నాయంగా చూపిస్తామన్నారు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? కనీసం చర్య తీసుకున్నారా? ప్రదర్శనలన్నీ అరణ్యరోదనేనా ?

శ్రీ పి.వి. చౌదరి — గౌరవ సభ్యురాలు చెప్పినటువంటిది, స్పెసిఫిక్‌గా ఏక్కడ ఏ ప్రాంతం ఎవరు అనేది వివరంగా చెబితే వివరంగా సమాధానం చెప్పగలను. గత కాలములో జరిగినటువంటి కార్యక్రమము గురించి యిప్పుడు అడిగితే నావద్ద సమాచారం లేదు.

## Unauthorised Constructions in the Areas of Municipal Corporation of Hyderabad And Secunderabad

62—

*4257-Q-Sarvasri Shivalal (Karvan) and S. Santhosh Reddy (Armur):—Will the Minister for Endowments and Municipal Administration be pleased to state

(a) the number of unauthorised constructions existing in the areas of Municipal Corporation of Hyderabad and Secunderabad ;

(b) whether the Corporation is issuing permission for constructions as per the sanctioned plans ; and

(c) the reasons for the abnormal delay in giving permission for construction of buildings even in legitimate and genuine cases.

దేవాదాయ మునిసిపల్ పరిపాలనా మంత్రి (శ్రీ పి. వి. చౌదరి): —

(ఎ) 171 అనధికారంగా కట్టారు.

(బి) అవునండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు. 1972 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను భవనాల నిబంధనావళికి, 1965 లేఅవుట్లు నియమావళికి అనుగుణంగా ప్రతిపాదనలు ఉన్నట్లయితే, అనుమతి ఇవ్వడానికి జాప్యమేమి జరగటం లేదు.

شری شیو لال :—میرے پرشن کا منتری جی نے جو اتر دیا ہے اس سے مجھے سمادھان نہیں ملا - میرا پرشن یہ ہیکہ حیدرآباد و سکندرآباد میں ان آتھورائزڈ کنسٹرکشن ہورہے ہیں خاص طور سے میونسپل کارپوریشن کے ٹاون پلانر شری جی - ایم - خان نے رولس اور ریگولیشنز کے خلاف خود اپنی ایک بلڈنگ بنالی ہے - میرے پاس اسکے فوٹوز بھی ہیں جو میں آپ کو پرستت کررہا ہوں - دو چار سال کے اندر ہی پورے سٹی میں میونسپل کارپوریشن کے

کے سرٹس قائم کردائے ہیں - ان میں کے اسسٹنٹ ٹاؤن پلانر ہیں - لیکن جب کبھی کوئی معصوم آدمی اپنا مکان بنانے کے لئے پرمشن چاہتا ہے تو پرمشن نہیں دیجاتی - پیسہ والوں کو پرمشن دیجاتی ہے اسکو روکنے کے لئے کیا کاروائی کیگئی اور کیا کارروائی کیجارہی ہے -

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, వారు ఏమిచెప్పారో నాకు అర్థంకావడంలేదు. కొంచెము కూడా తెలియలేదు. వారు చెప్పింది వ్రాసి పంపితే తప్పకుండా యాక్షను తీసుకుంటాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—శివలాల్ గారు చెప్పినది నేను 8-40 a.m.
మంత్రిగారికి తెలియుటకు చెబుతాను. పేదవారికి ఎవరికి డబ్బు లేకుండా పర్మిషను ఇవ్వడం లేదు, సిటీ టౌన్ ప్లానర్ అయిన జి. ఎమ్. ఖాన్‌గారు తన స్వంత బిల్డింగు రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌కు వ్యతిరేకంగా కట్టుకున్నారు, నేను ఆ ఇన్ఫర్మేషను మినిష్టరుగారికి పాస్ ఆన్ చేస్తున్నాను, దానిమీద తగిన చర్య తీసుకుంటారా అని అడిగారు.

శ్రీ పి. వి. చౌదరి :—అన్ ఆథరైజ్డు కనస్ట్రక్షను చేసి ఉంటే డిమాలిష్ చేయడానికి తప్పకుండా చర్య తీసుకోబడుతుంది. గౌరవ సభ్యులు సమాచారం అందించారు. దీనిమీద చర్య తీసుకుంటాను.

శ్రీ జనార్దనరెడ్డి (ఖైరతాబాద్) :—జి. ఎమ్. ఖాన్‌గారు డెప్యుటేషన్ మీద వచ్చారు. ఆయన డెప్యుటేషన్‌మీద ఇక్కడకు వచ్చి ఎన్ని సంవత్సరాలు అయింది. అన్ ఆథరైజ్డుగా బిల్డింగు కట్టుకున్న వ్యక్తిని సిటీ ప్లానర్‌గా ఎందుకు పెట్టారు ?

శ్రీ పి. వి. చౌదరి :—ఇప్పుడు శివలాల్ గారు ఇచ్చిన సమాచారాన్ని తప్పకుండా పరిశీలన చేయించి వారిమీద కఠిన చర్య తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అసలు ప్రశ్నలోనే క్లియర్‌గా ఉంది. దానిని గురించి మంత్రిగారు చెప్పలేదు. అనుమతి లేకుండా ఎన్ని ఇళ్లు కట్టబడినాయి ? అందు జి. ఎమ్. ఖాన్‌గారు ఉన్నారు. ఎన్ని పర్మిషన్సుతో కట్టబడినాయి ? అందులో మంత్రులు ఎంతమంది ఉన్నారు. ఆఫీసర్సు ఎంతమంది ఉన్నారు ?

మిస్టరు స్పీకర్ :—671 అనధికారంగా కట్టారని ఆన్సరులో ఉంది.

## Reservation of certain Seats in Ist Year Homeopathic Degree Course for Non-Local Candidates

63—

*3935-(H)Q-Dr. V. Sivaramakrishna Rao (Badwel) :—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state :

(a) whether it is a fact that certain seats for admission in Ist year Homeopathic degree Course in Govt. College, Hyderabad are reserved for non-local candidates ; and

(b) if so, the rules framed and the percentage of seats reserved for non-local candidates ?

సాంకేతిక విద్య మరియు భారతీయ వైద్య శాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :—(ఎ) (బి) కోర్సులోని మొత్తం సీట్లలో 85 శాతం స్థానికులకు రిజర్వు చేయబడినవి మిగతా 15 శాతం రిజర్వు చేయబడలేదు అందువలన రాష్ట్రంలోని స్థానికులు, స్థానికేతరులు ఉభయులు ఈ 15 శాతం సీట్లలో ప్రవేశించవచ్చును ప్రవేశ నియమావళి ప్రకారంగా విడిగా స్థానికేతరులకోసం సీట్లు రిజర్వేషను ఏమీ లేదు.

డాక్టరు వి. శివరామకృష్ణారావు :- లోకల్ క్యాండిడేట్సుకు 5 % యా లేక 15 % యా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—85% లోకల్ క్యాండిడేట్సుకు రిజర్వు చేయబడింది. తెలంగాణా, రాయలసీమ కలిపి లోకల్ క్యాండిడేట్సు క్రిందకు వస్తారు.

Mr. Speaker : M.L.A. Q. No. 64 will be taken up later.

Starting of Three more Thermal Stations in the State

65—

4469 Q.—Sri D. Narsaiah (Asifabad) :—Will the Minister for Finance & Power be pleased to state :

(a) whether it is a fact that the State Government have submitted a proposal to the Central Government to start three more new Thermal Stations in the State :

(b) if so, the stage at which the proposal stands at present; and

(c) the estimated cost of the same?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :— (ఎ) భద్రాచలం నుండి రాదాపు 50 కి. మీటర్ల దూరంలో మనుగూరు వద్ద కొత్తగా 2 × 20 మెగావాట్ల థర్మల్ స్టేషను ప్రారంభించుటకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

(బి) కేంద్రం నుంచి ఆమోదం రావలసి ఉంది.

(సి) మనుగూరులోని భద్రాచలం థర్మల్ స్టేషను అంచనా వ్యయం రూ. 164.88 కోట్లు.

శ్రీ డి. వెంకయ్య :—మంత్రిగారు మనుగూరు థర్మల్ స్టేషన్ గురించి చెప్పారు ఇంతకాలం జాప్యానికి గల కారణ లేమిటి ? ఈ ఆలస్యం గురించి సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసారా ? దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారు ?

శ్రీ జి. రాజారాం ;—ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వాని పదేపదే చెప్పడం జరుగుతున్నది వారు దేశం మొత్తం మీద లెక్క వేసుకొని ఎక్కడెక్కడ విద్యుచ్ఛక్తి అదనంగా ఉంది, రిక్వైయిర్ మెంట్సు ఏమిటి, డిమాండు ఏమిటి అని చూసి ఇస్తూ ఉంటారు. మేము మనుగూరు విషయంలో ఒత్తిడి తీసుకువస్తున్నాము దీనికి తప్పకుండా అంగీకారం వస్తుందని ఆశిస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ప్రశ్నలో మూడు కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాలను ప్రారంభించడానికి ప్రతిపాదనలు ఉన్నాయా అని అంటే మూడు చేయలేదు, మూడింటిలో ఒక మనుగూరు క్రింద మాత్రమే చెప్పారు. ఒకటి మాత్రమే చేశారా ? మిగతా రెండింటి సంగతి ఏమిటి ? మిగతా రెండింటి గురించి ప్రతిపాదిస్తే ఎక్కడ పెట్టాలని ప్రతిపాదించారు ? దాని ప్రపోజుడు కెపాసిటీ ఏమిటి ? 8-50 a. m.

శ్రీ జి. రాజారాం :— మూడు కాదు ఒకటే ప్రతిపాదించారు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) — ఉండే వాటిని ఏమైనా డిస్‌బాండ్ చేసే ఆలోచన ఏమైనా ఉందా ? మా కోవూరు థర్మల్ ప్లాంటుని త్వరలోనే డిస్‌బాండ్ చేయబోతున్నారని చెబుతున్నారు అది వాస్తవమా ?

శ్రీ జి రాజారాం : నెల్లూరు థర్మల్ స్టేషను డిస్‌బాండ్ చేసే ప్రతిపాదన ఏమీ లేదు.

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) — విశాఖపట్టణం స్టీలు ప్లాంటు రావడం ఆ ప్రక్కనే ఒక బాక్సైటు అల్యూమినియమ్ ప్రాజెక్టు రావడం, వీటి దృష్ట్యా థర్మల్ పవర్ స్టేషను కూడా ఒకటి పెట్టడానికి ఆలోచన చేస్తుందా ? ఇక్కడి నుంచి దీ ని ఏమైనా కేంద్రానికి రికమెండు చేస్తారా ?

శ్రీ జి రాజారాం :—ప్రస్తుతం ఒక మనుగూరు మాత్ర ప్రతిపాదన చేయడం జరిగింది దీని విషయం వత్తిడి చేస్తున్నాము. దీ వస్తుందని ఆశిస్తున్నాము. కాని కొత్తగా అనేక ప్రతిపాదనలు విద్యుత్ సంస్థ ఆలోచనలో ఉన్నాయి ఉదాహరణకు పోలవరం ఉంది. దీనిని ఇన్ వెస్ట్ గేట్ చేస్తున్నారు దీనివల్ల కూడా దానికి లాభం రావచ్చు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం .—రాయలసీమలో వ్యవసాయానికి విద్యుత్ కొంతగా ఉంది. అందువల్ల థర్మల్ స్టేషను ఒకటి పెట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ఇది ఏ స్థితిలో ఉన్నది. ప్రభుత్వము ఏమి ఆలోచిస్తున్నది ?

శ్రీ రాజారాం :—శ్రీశైలము ప్రాజెక్టువల్ల రాయలసీమకు ఎటువంటి కొరత ఉండదు. ఎటువంటి థర్మల్ స్టేషను అవసరం ఉండదు

Setting up of Powerful Broad casting Station at Tirupathi

66—

*4053 Q.—Sarvasri K. V. Subba Reddy (Nellore) and C. V. Sesha Reddy, (Sarvepally):—Will the Minister for Animal Husbandry and Information, and Public Relations be pleased to state :

(a) whether the State Government requested the Government of India to set up a powerful broadcasting station at Tirupati which was proposed through a resolution in the World Telugu Conference of 1975; and

(b) if so, the stage at which the matter stands ?

పశు సంవర్ధన, సమాచార పౌరసంబంధ శాఖ మంత్రి (శ్రీ బి. రామదేవ్):

(ఎ) లేదండీ. 1975 వ సంవత్సరం ప్రపంచ తెలుగు మహాసభలలో ఇటువంటి తీర్మానం ప్రతిపాదించ లేదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఏ. ఈశ్వర రెడ్డి (తిరుపతి) :—75లో వచ్చినట్లుగా పత్రికలలో చదివాము ఒక వేళ లేకపోయినప్పటికి ఇప్పుడు మనకు ఉన్న ఈ ప్రసార కేంద్రాలకు హైదరాబాదుగాని, కడప గాని, విజయవాడ గాని, ఇవి శక్తివంతంగా లేవు. మనం మద్రాసుతో పోల్చుకున్నప్పుడు చాల తక్కువ స్థితిలో ఉన్నాము. అందు చేత ఏదైనా క్రొత్త ప్రతిపాదన ఇప్పుడైనా ఆలోచన చేస్తారా ?

శ్రీ బి. రామదేవ్ :—ఇది తిరుపతి గురించి చేశాము మొదట. ఇది 1975లో ఎసంబ్లీలో ప్రశ్న వచ్చింది. అప్పుడు మంత్రి శ్రీ రంగా రెడ్డిగారు అప్పుడు భారత ప్రభుత్వానికి వ్రాస్తే వారు ఏమి చేశారు 'that it will not be possible to set up a Radio Station at Tirupathi till the frequency is coordinated with the International Telecommunication. అని వారు అన్నారు మళ్లీ దానిని పర్యాల్య చేస్తాము. వారు చెప్పినట్లు మళ్ళీ గూడా వ్రాస్తాము.

Continuation of the Teachers who Retire in the Middle of the Year upto end of the Academic Year

67—

*3930-(C) Q.—Sarvasri Nallapareddy Srinivasul Reddy (Venkatagiri). A. Laximinarayana, M. Omkar, M. Yerraiah Reddy (Bhadrachalam) and Smt. G. Dhanasuryathi (Nidumolu) :—Will the Minister for Education be pleased to state ;

(a) whether the State Government have taken a decision to continue the teachers, who retire in the middle of the year, upto the end of the academic year ; and

(b) if so, whether the decision has been implemented ?

విద్యాశాఖా మంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి) :—(ఎ) అవునండి.

(బి) ఏదయిన ఒక ఉత్తరువు జారీఅయినపుడు అవి అమలుజరిగినట్లే భావిస్తారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—గత సంవత్సరం మధ్యలో కొంతమంది రిటైరు అయినారు. రిటైరు అయిన నెల తరువాత జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. ఆ గేప్ పీరియడ్ కి కూడా వారు ఉన్నట్లుగా నే భావించడం న్యాయంగా ఉంటుంది. అందువల్ల పునఃపరిశీలన చేసి ఒక నిర్ణయం చేసి ఆ గేప్ పీరియడ్ కి కూడా వారికి జీతం ఇచ్చేటటువంటి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ బి వెంకట్రామిరెడ్డి :— ఆ ఉత్తర్వులో ఇది అంతా కూడా చాలా క్లియరుగానే చెప్పడం జరిగింది ఈ ఉత్తర్వు పాస్ అయ్యే లోపుగా, ఈ అక్టోబరు తరువాత ఎవరైనా రిటైరు అయి ఉన్నప్పుడు అతని బదులు ఎవరినైనా ప్రత్యామ్నాయంగా క్రొత్త అతనిని వేసినట్లయితే అతనిని పంపించి మళ్ళాంకో రిటైరు అయిన వారిని ఇంటి దగ్గర నుంచి తీసుకవచ్చి ఉద్యోగం చేయించడం సాధ్యంకాదు ఆ ఖాళీ అట్లాగే ఉన్నట్లయితే ఆ రిటైరు అయిన ఉపాధ్యాయుని పిలిపించి ఆయనతో సర్వీస్ చేయించుకొని ఆ గేప్ పీరియడ్ ఇవ్వమని చెప్పడం జరిగింది. ఈ ప్రత్యామ్నాయ ఏర్పాటు కూడా జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అది వేకెంటుగా ఉన్నట్లయితే ఆ వేకెంటుగా ఉన్న పోస్టులో ఈ రిటైరు అయిన వ్యక్తి ఉన్నట్లుగానే భావించి జీతాలు ఇవ్వడం జరిగిందా ?

శ్రీ బి . వెంకట్రామిరెడ్డి .— వేకేంటు పోస్టులో ఉద్యోగం చేయనప్పుడు ఉన్నట్లుగా భావించలేదుగాని వేకెంటుగా ఉన్న పోస్టులో మళ్లీ అతనిని తీసుకువచ్చి అపాయింటు చేసినప్పటినుంచి ఉద్యోగము చేసినట్లు సర్వీస్ చేసినప్పటినుంచే- సర్వీస్ చేసి ట్లుగా భావించాము

శ్రీ ఎం. ఓంకార్ :— వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయంలో మీకు మెమో సమర్పించిన మాట వాస్తవమేనా ? ఆ సందర్భ లో మీరు వారికి తప్పకుండా ఖాళీ ఉంటే ఆ పోస్టు ఇవ్వడం గాని ఖాళీ లేని సమయంలో వారికి వేతనం ఇవ్వడం గాని జరుగుతుంది, అట్లాగే రిటైరుమెంటు బెనిఫిట్స్ అన్ని కూడా అదే రూపములో వచ్చేటట్లు చేస్తాము అన్న మాట వాస్తవమేనా? ఇవి ఇప్పటికైనా అమలు జరుపుతారా ?

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి : ఉపాధ్యాయ సంఘాలు ఆ రకంగా విజ్ఞప్తి చేసిన తరువాతనే ఈ ఉత్తర్వులు చేయడం జరిగింది. అయితే నేను మనవి చేసి నట్లుగా ఆ జి. ఓ. ఇష్యూ చేసేనాటికి ఎవరైనా రిటైరుఅయి వెళ్లి పోతే అతని బదులు మరొక క్రొత్త అతనిని వేసినట్లయితే మాత్రం వారికి అవకాశం లేక పోయింది కాని అట్లాకాకుండా ఖాళీగా ఉంటే అతనిని పిలిపించి మళ్లీ తిరిగి ఎకడమిక్ ఇయర్ ఎండ్ అయ్యేంతవరకు ఉద్యోగం చేయించమని చెప్పడం జరిగింది. పని చేసిన పీరియడ్ కి మాత్రం తప్పకుండా జీతము ఇవ్వడం జరుగుతుంది.

శ్రీమతి జి. ధనసూర్యావతి :—దీనికి భిన్నంగా జరిగినవి ఏమైనా మీ దృష్టికి వచ్చినవా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— దీనికి భిన్నంగా జరిగినట్లుగా ఇంతవరకు నా దృష్టికి ఏమీ తీసుకురాలేదు. ఏమైనా వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

Introduction of Year-wise Public Examinations in Intermediate Courses

68—

*3639 Q.—Sri Poola Subbaiah (Markapuram) :— Will the Minister for Education be pleased to state :

(a) whether the Government propose to introduce year-wise public examinations in the intermediate courses in the State ;

(b) if so, from which academic year ;

(c) whether the consensus of the student population and teaching personnel has been taken in this regard ;

(d) if so, the views expressed by them ;

(e) whether the Government also propose to open regional offices of the Board of Intermediate Education in the State ; and

(f) if so, when and the places selected ?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి వెంకట్రామరెడ్డి):— (ఎ) అవునండి.

(బి) 1978-79 నుండి.

(సి) అవునండి,

(డి) 1978-79 నుండి సాలుసరి పరీక్షలు నిర్వహించడానికి సుముఖత వెలిబుచ్చారు.

(ఇ) అవునండి.

(ఎఫ్) 1978-79లో ఈ క్రింది చోట్ల 5 ప్రాంతీయ కార్యాలయాలు ప్రారంభించింది:

1. హైదరాబాదు.
2. వరంగల్లు.
3. గుంటూరు.
4. రాజమండ్రి.
5. కడప.

### Cancellation of Stay Orders of Supercession issued by the Deputy Registrar of Co-operative Socitieis, Vizag of Vizag Port Employees Co-operative Credit Societiey Ltd.

69—

*4383 Q.—Sri K. Govinda Rao :—Will the Minister for Co-operative and Small Scale Industries be pleased to state

(a) whether the Government are in receipt of a memoraudum submitted by Sri Ch. Rajeshwar Rao, M.L.A. and others dated 25-3-1979 seeking cancellation of the stay orders of supercession issued by Deputy Registrar of Cooperative Societies, Visakhapatnam port employees Cooperative Credit Society Limited ; and

(b) if so, the action taken thereon

సహకార, లఘుపరిశ్రమలశాఖమంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి):—(ఎ) అవునండి.

(బి) స్టే ఉత్తరవులు 7-4-1979న రద్దు అయ్యాయి.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) — ఇప్పుడు దీనికి స్పెషల్ ఆఫీసరుగా ఎవరిని వేశారో చెప్పగలరా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— ఇ తకు మునుపు తాలూకా కోపరేటివ్ ఆఫీసరుని సూపర్ సీడ్ చేసిన తరువాత వేయడం జరిగింది. తరువాత అక్కడ ఉన్న పోర్టు ట్రస్టు ఛైర్మన్ వారి రిప్రెజెంటేషను వారు చెప్పిన తరువాత Sri M.A.R. Ansari, the Executive Engineer of the Visakhapatnam Port Trust assumed Charge on 6-6-1979 as Special Officer.

### Nationalisation of Sandalwood Oil Factories

70—

*4069 Q.—Sri A. Mohan Reddy (Tamballapalli) :—Will the Minister for Cooperation be pleased to state :

(a) the number of Sandalwood Oil Factories in our State and the quantum of oil produced ;

(b) whether there is any proposal to nationalise the said factcries ; and

(c) if so, the steps being taken in this regard ?

సహకారశాఖమంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి):—(ఎ) రాష్ట్రంలో చందన నూనెను ఉత్పత్తిచేసేఫ్యాక్టరీలు నాలుగువున్నాయి చిత్తూరుజిల్లాకుప్పంవద్ద మూడు ఫ్యాక్టరీలు, హైదరాబాదులో ఒకటి వున్నాయి. అవి 1978–79 సంవత్సరంలో రూ. 98.9 లక్షల విలువచేసే 10,015 కిగ్రా.ల నూనెను ఉత్పత్తి చేశాయి; హైదరాబాదులో ఒకటి, రంగారెడ్డి జిల్లాలో మరొకటి రిజిష్టరు చేయబడ్డాయి. ఆ రెండు ఫ్యాక్టరీలు ఇంకా ఉత్పత్తి మొదలు పెట్టవలసి వుంది,

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి:— ఈ చందనపు చెక్క దొంగ రవాణా జరుగుతున్నది కాబట్టి ఈ ఫ్యాక్టరీ నేషనలైజు చేస్తే ఈ దొంగ రవాణా అరికట్టవచ్చు కదా, దానిని గురించి ఏమైనా మంత్రిగారు ఆలోచన చేస్తారా?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:— దొంగరవాణాకి ఈ ఫ్యాక్టరీ నేషనలైజు చేసే దానికి సంబంధం లేదు అయితే కొంత దొంగ రవాణా చేసే మాట వాస్తవం అని నాకుకూడా ఎవరో చెప్పారు. అయితే ఈ పెద్ద ఫ్యాక్టరీలు దేశానికి, సమాజానికి అక్కడ వున్న కార్మికులకు ఉపయోగపడే ఫ్యాక్టరీలు ఏమైనా నేషనలైజు చేసే పద్ధతిలో ఎక్కడైనా మనం టేకోవర్ ఆఫ్ మేనేజిమెంటు చేశాము గాని ఇక్కడ అది ఆలోచన లేదు. అయితే పరిశీలన చేయించే దానికి నాకు అభ్యంతరం లేదు.

9-00 a.m. శ్రీ బి. ఆర్. దొరస్వామి నాయుడు (కుప్పం) :— ఇప్పుడు కుప్పం తాలూకాలో కొన్ని ఫారెస్టులలో శాండల్‌వుడ్ ఉంది దీనిని ఇంత వరకు ప్రభుత్వం ఆక్షన్ వేయలేదు. దొంగతనంగా అక్కడ నుంచి స్మగుల్ అవుతోంది. దీనిని గురించి ప్రభుత్వం ఏదైనా ఆలోచించి ఆక్షన్ వేసే దానికి ప్రయత్నం ఏమైనా చేస్తారా ?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సలహాను నేను గౌరవ సోదర సభ్యులు అటవీశాఖా మాత్యులకు చెప్పి ఆ ఏర్పాటు చేయిస్తాను.

## Shortage of Railway wagons in the State

71—

*4551 Q.—Sri B. Ramasubba Reddy (Kanigiri) :—Will the Minister for Panchayati Raj and Roads & Buildings be pleased to state:

(a) Whether it is a fact that there is acute shortage of Railway wagons in the State;

(b) If so, whether the State Government have addressed the Government of India in this regard; and

(c) The reply received therefrom ?

పంచాయితీ రాజ్, రోడ్లు మరియు భవనాలశాఖ మంత్రి (శ్రీ యం. బాగారెడ్డి) :— (ఎ) అవునండి.

(బి) రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ మధ్య రైల్వే వారికి, భారత ప్రభుత్వానికి ఈ విషయమై వ్రాసింది.

(సి) వాగనుల లభ్యతను సాధ్యమైనంతగా మెరుగుపరిచేందుకుగాను వాగనులు బుక్‌చేసుకొన్న పార్టీలకు, ప్రభుత్వ సంస్థలకు సత్వరమే వాగనులను విడుదల చేయవలసిందిగా తరచు కోరుతూ సాధ్యమైన చర్యలను తీసుకొంటున్నట్లు

దక్షిణమధ్య రైల్వేవారు తెలియజేసారు. వ్యాగనులలో నుండి సరుకు దింపడానికి తీసుకునే సమయాన్ని తగ్గించవలసిందని, బయటకు వెళ్ళేవ్యాగన్లలో సరుకుఎక్కించడం త్వరితంగా పూర్తిచేయవలసిందిగా కూడా వారిని అనేక పర్యాయములు కోరడం జరిగింది. వ్యాగనుల సరఫరా పరిస్థితి ఇటీవలే మెరుగుపడిందని తెలియవచ్చింది.

శ్రీ కె. వి. పతి (పుంగనూరు):— అధ్యక్షా! ఈ వ్యాగన్ల కొరత చాలా విపరీతంగా వుంది. ఆహార ధాన్యాలు సరఫరా సరిగా కానందువల్ల చిత్తూరు జిల్లాలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం నిలిచిపోయింది. మంత్రిగారు ఎంత ప్రయత్నం చేసినా ఇది జరుగలేదు. కాబట్టి దీని విషయమై కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖా మంత్రిగారికి వ్రాసి వ్యాగన్ల కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి:— గౌరవ సభ్యులు పతిగారు చెప్పిన మాట వాస్తవమే. ఈ మధ్యనే చిత్తూరుకుగాని కడప, కర్నూలు, అనంతపురానికిగాని రైల్వే వ్యాగన్ల సప్లయి లేనందున కొంత యిబ్బంది జరిగింది. గూడూరు, బెజవాడ మధ్య రైల్వే లైను బ్రీచ్ అయినందువల్ల కొన్ని రైళ్ళు రాకపోకలు ఆగిపోవడం, కొన్ని రైళ్ళను వేరే రూట్స్‌లో డైవర్టు చేయడం వల్ల రద్దీ పెరిగి ఇబ్బంది జరిగిన మాట వాస్తవమే. పతిగారు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వానికి ఎన్నో సార్లు వ్రాయడం జరిగింది. వ్రాయడమే కాకుండా పర్సనల్‌గా కూడా వారికి చెప్పడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ వాళ్ళకు, రైల్వే వాళ్ళకు 19 జూన్ నాడు లెటర్ వ్రాయడం జరిగింది. అంతకుపూర్వం మార్చి 30న కూడా వ్రాయడం జరిగింది. ఇప్పుడు కూడా దానిని పర్స్యూ చేస్తున్నాం.

శ్రీ పూల సుబ్బయ్య:— పొగాకు బ్యారను కాలేప్పుడు కోల్‌కు వ్యాగన్స్ సప్లయి పొందరు. అందువల్ల రైతులు చాలా ఇబ్బంది పడతున్నారు. ఫెర్టిలైజర్స్ కావలసి వచ్చినప్పుడు వ్యాగన్స్ చిక్కక ఫెర్టిలైజర్స్ సకాలంలో రాక రైతులు యిబ్బంది పడుతున్నారు. కాబట్టి రైతులకు వ్యాగన్ల అవసరం వచ్చినప్పుడు ముట్టమొదలే కేంద్ర ప్రభుత్వంతో కరెస్పాండ్‌చేసి కోల్‌గాని, అట్లాగే ఫెర్టిలైజర్స్ కాని రైతులకు సకాలంలో సరఫరా అయ్యే విధంగా వ్యాగన్ల కొరత లేకుండా ప్రయత్నం చేస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి:— ఇప్పుడే మనవి చేసినట్టుగా ఇంతకు పూర్వంనుంచే కరెస్పాండ్ చేస్తున్నాం. జూన్ 19న కూడా లెటర్ వ్రాయడం జరిగింది. ఇబ్బంది జరుగుతుందనే వ్రాయడం జరిగింది. పొగాకుగాని, మ్యాంగో వంటగాని [illegible] సమయంలో ఎక్కువ వ్యాగన్లు అవసరం అవుతాయి. ఈ విషయం వ్రాస్తే ఇకముందు పెద్ద వ్యాగన్స్, ర్యాక్స్ ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. [illegible] ఇన్‌స్ట్రక్షన్స్ కూడా రైల్వే బోర్డు వాళ్ళు యిచ్చారు. వ్యాగన్లు ఎవరికి సప్లయి చేయబడుతున్నాయో వారు తొందరగా లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తే ఎక్కువసార్లు వ్యాగన్లు యుటిలైజ్ చేయడానికి అవకాశం వుంటుందని కూడా చెప్పారు.

### Construction of a Bridge on the Road from Burgampahad to Aswaraopet Down Stream of Kinnerasani

72—

*3945(E) Q.—Sri P. Ramachandraiah (Burgampahad) : —Will the Minister for Panchayati Raj and Roads & Buildings be pleased to state:

(a) whether it is a fact that a bridge has been sanctioned in the down stream area of the Kinnerasani on the road from Burgampahad to Aswaraopet in Khammam district;

(b) if so, the estimated cost for the same; and

(c) when it is going to be start?

పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి (శ్రీ యం. బాగారెడ్డి) :—(ఎ) అవునండి.

(బి) రూ. 38 లక్షలు.

(సి) ఇదివరకే పని మొదలయింది.

### L.A.Q. POSTPONED FROM 24-3-1979 TO 21-6-1979

### Diversion of Funds intended for Development of Higher Education in Backward Areas to Post-Graduate Centre, Guntur.

404—

*3395: Sri S. Alwardas:—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that an amount of Rs. 95 lakhs -Rupees ninety five (lakhs) out of rupees one crore intended for development of Higher Education in backward areas under Six Point Formula was given to the Post-Graduate Centre, Guntur which is situated in development Committee:

(b) if so, the reasons therefor ;

(c) whether it is also a fact that the educational institutions in backward areas are deprived of funds for development due to this diversion of funds ;

(d) if so, the steps proposed to be taken for the development of Higher Education in Backward areas ; and

(e) Whether it is also a fact that Guntur P.G. Centre has lost Rupees one crore grant from the U.G.C. as it was hastily declared as a University ?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) నాగార్జున విశ్వవిద్యాలయం క్రొత్తగా ఏర్పాటుచేసిన విశ్వవిద్యాలయం కనుక, దానిని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలతో సమానంగా వాటి స్థాయికి తెచ్చేందుకై త్వరితగతిని అభివృద్ధి పరుచవలసిన అవసరం ఉంది. అందుచేత భవనాలు, హాస్టళ్ళు, ప్రయోగశాలలు మొదలైన వాటి నిర్మాణానికై దాదాపు ఒక కోటిరూపాయల మొత్తం కేటాయించడం అవసరమని భావించబడింది.

(సి) (డి) కాదండి. మొత్తం ప్రాంతంలో పరిశ్రమలు, ఉన్నత విద్యాభివృద్ధికై "జిల్లా రంగం" క్రింద కాకుండా 'ప్రాంతీయ రంగం' క్రింద నిధులు సమకూర్చబడినాయి. ఆయా జిల్లాల వెనుకబడ్డతనాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్క జిల్లాకు జిల్లారంగం క్రింద విడిగా నిధులను కేటాయించారు. ఈ కేటాయింపు క్రింద శ్రీకాకుళం అత్యధిక గ్రాంట్లు పొందుతున్నది. మాతిపీడు పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాల అభివృద్ధి కోసం ఇరు సూత్రాల పథకం క్రింద ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రూ. 15.00 లక్షల మొత్తం కూడా కేటాయించబడింది.

పోస్టు గ్రాడ్యుయేటు సదుపాయాలు ఏర్పాటు చేసే నిమిత్తం నిధులను వినియోగిస్తున్నారు. విశ్వవిద్యాలయ కళాశాలలో ప్రవేశం పొందుటకు వెనుకబడిన ప్రాంతాలకు విద్యార్థులు కూడా అర్హులై ఉన్నారు. ఆ విధంగా వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రయోజనం పొందుతున్నారు.

(ఇ) విశ్వవిద్యాలయ విరాళాల సంఘం పూర్వామోదంతో గుంటూరు పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రాన్ని నాగార్జున విశ్వవిద్యాలయంగా మార్చారు. ఆ విశ్వవిద్యాలయానికి కేంద్ర సహాయం పొందే అర్హత గలిగే నిమిత్తం దానిని విశ్వవిద్యాలయ విరాళాల సంఘం చట్టంలోని 12-ఎ విభాగము క్రింద ప్రకటించే విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాసు (విశాఖపట్నం I):—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కు [illegible] అయిన గుంటూరులో విశ్వవిద్యాలయం వుండాలని కోరుకునేవాళ్ళలో నేనొకడిని. అయితే ప్లానింగ్ కమిషన్ క్రైటీరియా క్రింద బ్యాక్ వర్డ్ ఏరియాస్ [illegible].

All the 12 taluks in Srikakulam district and all the 12 taluks in Visakhapatnam district and some other taluks in some other districts were declared as backward areas and Guntur was not declared as backward area. My question is: why this money which was intended for the backward areas was misdirected to Post-Graduate Centre at Guntur ?

9-10 a.m. దానికి గవర్నమెంట్ వనరులు కల్పించాలి. లేకపోతే పబ్లిక్ వనరులు కల్పించాలి. వరంగలులో చేశారు అంటే వరంగల్ బ్యాక్‌వర్డ్ ఏరియా it was declared. ఎక్కడనుండో తెచ్చి సెంట్రల్ గవర్నమెంట్ డబ్బు ఇక్కడ ఖర్చుపెడతామా? అట్లానె దీనిని ఎందుకు డైవర్ట్ చేసారు అని అడుగుతున్నాను. శ్రీకాకుళం పి.జి. సెంటర్ డబ్బులేక యిబ్బంది పడుతుంటే మరొకదానికి డైవర్ట్ చేసారు, 5 లాక్స్ యిచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చింది ఏమీలేదు Andhra University it was also declared as backward area దానికి స్పెషల్ కింద పెట్టిన ఫండ్స్ కూడా జీతాలకు యుటిలైజ్ చేయవలసివచ్చింది అటువంటి పరిస్థితిలో ఆ ఇన్‌స్టిట్యూషన్ బ్యాక్‌వర్డ్ ఏరియాలో వున్నప్పుడు ఈ డబ్బు డైవర్ట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ?

రెండవ ప్రశ్న ఏమిటంటే పి.జి సెంటర్‌కు 1 కోటి వనరులు వుంటే, 1 కోటి యు.జి.సి. ఇస్తుంది. ఆ 1 కోటి తీసుకోకుండా మీరు యూనివర్సిటీ చేయడంవల్ల we have lost Rs. 1 crore there whereas Anantapur Centre have got it. ఒక కోటి తీసుకున్నట్లయితే 2 కోట్లు వచ్చేది. యూనివర్సిటీ అయినతరువాత 2 కోట్లు వున్నట్లయితే వాళ్ళు 2 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ యిస్తారు. It is a blunder we have and we should agree అదే జరిగింది డైవర్టు అయిన గ్రాంట్స్ అయినా ఆంధ్ర యూనివర్సిటీకి శ్రీకాకుళం పి.జి. సెంటర్‌కు యిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—ఆయన స్టేట్‌మెంట్ కొంత, క్వశ్చన్ కొంత వుండడంవల్ల కన్‌ఫ్యూజన్‌గా వుంది I do not know how I can convince him but anyway I will try my best. ఇప్పుడు గుంటూరు వెనుకబడిన ప్రాంతం కాదు కాబట్టి ఎందుకు వారు యివ్వవలసివచ్చింది అని ప్రశ్న వేసారు. ఎకనమికల్లి బ్యాక్‌వర్డుగా డిక్లేర్ చేసిన ఏరియాస్‌లో యూనివర్సిటీస్ లేవు. వైజాగ్ కూడా ఎకనమికలి బ్యాక్‌వర్డు ఏరియా కాదు పోనీ ఎక్కడైతే యూనివర్సిటీస్ వున్నాయో ఆ జిల్లాలలో ఎకనమికల్లి బ్యాక్‌వర్డు ఏరియాస్ వున్నాయా లేవా అనే విషయాన్ని ఆలోచిస్తే గుంటూరు జిల్లాలో సత్తెనపల్లి, పల్నాడు వంటి డిక్లేర్డు ఎకనమికలి బ్యాక్‌వర్డు ఏరియాస్ వున్నాయన్న సంగతి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను అట్లాగే విశాఖపట్టణంలో ఉండే విశ్వవిద్యాలయంకు కూడ [illegible] లో, శ్రీకాకుళంలో ఉండే బ్యాక్‌వర్డు ఏరియాస్‌కు సర్వ్ చేస్తున్నది కాబట్టి [illegible] టౌన్‌లో యూనివర్సిటీ ఉన్నా కూడ హాస్పిటల్ [illegible] కేటాయించడం జరిగింది. 12—ఎ. క్రింద మనం ఒక కోటి రూపాయలు [illegible]

వారు ఒక కోటి రూపాయలు యిస్తారని అన్నారు. నాకు తెలిసినంతవరకు అట్లాంటి పరిస్థితి కాదు వున్నది మనం రెండు కోట్ల రూపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు గాను ఖర్చు పెట్టిన తరువాత 12-ఎ. క్రింద మన యూనివర్శిటీస్‌కు కూడ యు.జి.సి. నుంచి డబ్బు పొందేదానికి అర్హత సంపాదించుకొనే అవకాశం వున్నది. ఆ దృష్టితో ఒకటిన్నర కోటి రూపాయలు కాకతీయ యూనివర్శిటీకి యివ్వడం జరిగింది అట్లాగే నాగార్జున యూనివర్శిటీకి దాదాపు కోటి రూపాయలు యివ్వడం జరిగింది. మిగతా కోటి రూపాయలు మేము సమకూరుస్తాము అని విశ్వవిద్యాలయానికి వ్రాయడం జరిగింది. ఆ దృష్ట్యా ఏ రకమైన జాప్యం జరగడం లేదని మనవిచేస్తున్నాను

Sri S. Alwardas :—The Planning Commission criteria is different The basis is taluk not the town That he can learn from the Chairman of the Board. ఇకపోతే బ్యాక్‌వర్డ్ ఏరియాలో పెడుతున్నాము, ఇది బాక్‌వర్డ్ ఏరియాస్‌కు సర్వీ చేస్తున్నది అంటే ఉన్న బ్యాక్‌వర్డ్ ఏరియాస్ అన్నీ మా విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో వున్నాయి అవి బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌గా డిక్లేర్ అయినాయి. అందుచేత అది కరెక్ట్ కాదు అనంతపురానికి ఒక కోటి రూపాయలు వచ్చినది. నేను చెప్పినది కరక్ట్ కాదు అంటే Let him again verify and make a statement. వారు యిచ్చాను అన్నారు. ఎంత యిచ్చారు? డబ్బు యివ్వలేదు. నాకు తెలుసు I am in the Syndicate of the Andhra University. I know what is what. We do not want any excuses. We want some help. When the Government would give some Grant to Srikakulam Post Graduate Centre ?

Sri B. Venkatram Reddy :—I know what economically backward area is and under what criteria the funds are to be allotted. The funds are allotted strictly within the purview of the rules.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :— యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్ నుంచి ఎయిడ్ తెచ్చుకోడానికి తీసుకోవలసిన చర్యల గురించి పరిశీలనలో ఉన్నదని చెప్పారు యూనివర్శిటి పెట్టి దాదాపుగా నాలుగు ఏళ్ళు అవుతుంది అనుకుంటాను. ఇంకా పరిశీలనలో వున్నది అన్నారు, పరిశీలన ఎప్పుడు పూర్తి అవుతుంది. ఆ గ్రాంట్స్ తీసుకోడానికి కావలసిన నిర్దిష్టమైన చర్యలు ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :—ఈ విషయం గతంలో కూడ శాసన సభ వారి ముందు మనవి చేయడం జరిగింది. 12-ఎ. క్రింద ఈ యూనివర్శిటీస్‌కు నిధులు సేకరించడానికి అర్హత పొందాలి. అంటే రెండు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టడం గాని ఎస్యూర్ చేయడం గాని జరగాలి. యూనివర్శిటి గ్రాంట్స్ కమిషన్ వారు యిప్పుడు ఉండే యూనివర్శిటి యాక్ట్సుకు ఎమెండ్‌మెంట్ పెట్టాలని కోరారు. వారు సూచించిన మేరకు ఎమెండ్‌మెంట్స్ పెట్టడానికి యిష్టపడ్డాము గాని ఒక విషయం ఒప్పుకోలేదు. అది కరెస్పాండెన్స్‌లో వున్నది. వైస్ ఛాన్సెలర్‌ను రిమూవ్ చేసేదానికి ఒక ప్రొవిజన్ కాకతీయ, నాగార్జున యూనివర్శిటీలలో, ఉస్మానియా, వెంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాల

యాంలలో ఏ రకంగా వున్నదో అదే రకంగా పొందుపరచబడింది. వైస్ ఛాన్సెలర్‌ను రిమూవ్ చేసే అధికారం గవర్నమెంట్‌కు ఉండనక్కర లేదు ఏదైనా తప్పు చేస్తే కూడ జుడిషియల్ ఎంక్వయిరి చేసిన తరువాత, ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేసినతరువాత ఆయనను రిమూవ్ చేయవచ్చుననే క్లాజ్ తీసిపారేయాల్సినది. The king does no wrong అన్నట్లుగా The Vice-Chancellor cannot commit any mistake అనే assumption తో యు.జి.సి. వారు ఆ రకంగా మార్చమని చెప్పినప్పుడు యిది కరెక్టు కాదు. మిగతా మూడు యూనివర్శిటీలకు ఏ రకంగా ఉన్నాయో అదే ప్రొవిజన్ పెట్టాము. 12-ఎ క్రింద చేయాలంటే ఆ ఎమెండ్‌మెంట్ తప్ప మిగతావన్నీ అమలు పరుస్తాము అని చెప్పాము. ఇంకా వారి దగ్గర నుంచి సమాధానం రాలేదు. రాగానే యివన్నీ చేస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య (ఆల్లూరు) :— పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్‌కు రు. 95 లక్షలు యిచ్చారు. Is it not improper and reckless on the part of the concerned authori- ties to divert funds of P.G. Centres in backward areas to the already developed areas ?

Sri B. Venkatram Reddy :—Let this question be put to relevent quarters

శ్రీ ఎస్.ఎన్.ఎస్. రెడ్డి (విశాఖపట్నం II) :—మంత్రిగారు విశాఖపట్టణం బాక్ వర్డు కాదు మా మిత్రుడు అళ్వార్ దాస్ చెప్పినట్లు విశాఖపట్టణం జిల్లాలో తాలూకా బాక్ వర్డు అందుచేత మిగతా జిల్లాలో దేనికైనా కళాశాల పెట్టడానికి స్థలం గాని డబ్బు గాని వస్తుంది. విశాఖపట్టణంలో పెట్టడానికి డబ్బు సంపాదించడం కష్టం. ఫస్టు క్లాసులో పాస్ అయిన వారికి యింటర్ మీడియేట్‌లో గాని ఎక్కడా కూడ సీట్ దొరకలేదు. మంత్రిగారు సహృదయముతో చెప్పారు. క్లాస్సు చేస్తాము అని. స్త్రీల కళాశాలలు ఉన్నాయి విశాఖపట్టణంలో ఉండే అప్లికేషన్సు చూడడానికి అడ్‌హాక్ గ్రాంట్ యివ్వడానికి సత్వర చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి వెంకట్రామ్ రెడ్డి :—సప్లిమెంటరి క్వశ్చన్ కాదు. ఒక సూచన, వారి సూచన తప్పకుండా తీసుకుంటాము.

Incentives for the Govt. Servants who underwent Sterlisation Centre prior to 27-9-1976.

64—

* 3946-Z-Q Sri. Bhattam Sreerama Murthy ( Paravada ) : will the Minister for Health and Medical be pleased to state :

(a) Whether it is a fact that certain incentives for the Government Servants who undergo sterilisation are given from 27.9.1976,

(b) if so, whether the same incentives are given to those who joined service later;

(c) if not the reasons therefor:

(d) whether the Government servants who underwent sterilisation prior to the said date are given the same incentives;

(e) if not whether the Government would consider extending them the same incentives at least prospectively with national basis for the past period; and

(f) if not, the reasons therefor ?

Minister for Healh and Medical Sri A. Madan Mohan :-

(a) Yes Sir. This was with effect from 20-8 1976.

(b) Yes Sir. Such of the employees who have joined service on or after 20.8.1976 and underwent sterilisation operation thereafter are eligible for the incentive increments.

(c) Does not arise.

(d) No Sir.

(e) No Sir.

(f) The Family welfare incentives cannot be made operative retrospectively as it is a scheme meant as an incentive and not to be treated as a reward.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—ఈ ప్రశ్న పోయినసారి వేశాము. మరల వచ్చినది. 1976 తరువాత ఎవరైనా ఆపరేషన్ చేసుకుంటే, గవర్నమెంట్ ఉద్యోగస్థులు, వారికి రెండు యింక్రిమెంట్స్ యిస్తాము అని చెప్పారు. తరువాత కొంత వత్తిడి జరిగింది. దాని ఫలితాలు చూశాము. ఇంక్రిమెంట్స్ యిస్తామని చెప్పకుండానే కొంతమంది ఉద్యోగస్తులు జాతీయ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని తమంతట తామే ఆపరేషన్ చేయించుకొన్న వారికి ఈ ప్రతిఫలాన్ని, బహుమానాన్ని, ప్రోత్సాహాన్ని, ఈ యిన్‌సెన్‌టివ్‌ను ఎక్స్టెండ్ చేయడం న్యాయమైన విషయం మంత్రిగారు సూత్రప్రాయంగా అంగీకరించారు. తరువాత అటువంటిది విస్తరింప చేసేది ఎరైజ్ కాదు అని మంత్రిగారు చెప్పడం న్యాయంకాదు. ఇప్పుడైనా దానికి ముందు వలంటరిగా చేయించుకొన్న వారికి ఈ యింక్రిమెంట్స్ వర్తించే విధంగా మంత్రిగారు పరిశీలన చేస్తారా ? 9.20 a.m.

Sri A. Madan Mohan :—The Government would congratulate them and compliment them for the patriotic favour they have shewn. Beyond that, nothing can be done.

Sri S. Jaipal Reddy (Kalwakurthy) :—The Minister is interested more about the non-patriotic people.

Sri A. Madan Mohan :—It is not like that. There are persons who sacrificed and came into public life and there are also persons who will not come into public life without any incentive.

శ్రీ కె. వి. పతి :—డాక్టర్ కోర్స్ పాస్ అయి ఉండి డాక్టరుగా వారు గవర్నమెంట్‌లో ఉద్యోగం లేకుండానే ముందుగాకూడ దేశక్షేమందృష్ట్యా స్టెరిలైజేషన్, వేసక్టమి చేసుకొని ఉంటారు. అటువంటి వారికి తరువాత ఉద్యోగం వస్తే వారికి యిన్‌సెన్‌టివ్ లేకుండా పోతున్నది. ఈ తారీఖు నుంచి అని చెప్పిన దానివల్ల యిబ్బంది వస్తున్నది. ఉద్యోగంలో చేరకముందు ఆపరేషన్ చేసుకుంటే కూడ ఈ యిన్‌సెంటివ్ యిచ్చేదానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఆలోచన చేస్తారా ?

Sri A. Madan Mohan: —It may be very negligible percentage. Even if one or two cases are there, we cannot make a general rule for them and they have to bear with it.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—27–9–76 కంటే పూర్వం స్టెరిలైజేషన్ చేయించుకున్న ఉద్యోగులకు ప్రోత్సాహం యిస్తామని జి.ఒ. యిచ్చారు. తరువాత దానిని వుపసంహరించుకున్నారు. దానిపై పునరాలోచన చేసి, ఆ జి.ఓ.ను తిరిగి ధృవీకరించడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—ఇస్తున్న ఇన్‌సెన్‌టివ్స్ అట్లాగే వున్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—27–9–76 కంటే ముందు ఎవరయినా ప్రభుత్వోద్యోగులు తమంతటతాము స్టెరిలైజేషన్ చేయించుకుని వున్నట్లయితే వారికి ప్రత్యేకమైన సహాయం చేస్తామని జి.ఒ. ఇస్యూ చేశారు. తరువాత దానిని విత్‌డ్రా చేసుకున్నారు. మంత్రిగారికి కావాలంటే నేను ఆ జి.ఒ., కాపీ యిస్తాను. దానిపై తిరిగి పరిశీలన చేసి, ఆ ఉద్యోగులకు ప్రత్యేకమైన సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అది నేను పరిశీలన చేస్తాను.

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—ఈ స్టెరిలైజేషన్ విషయంలో— ప్రప్రథమంగా ఎవరయితే చేయించుకుంటారో వారికి వర్తించేట్లుగా ఒక జి ఓ వచ్చింది. ముందు ప్రైవేటు డాక్టర్సు వద్ద వారు గనుక చేయించుకుని వున్నట్లయితే ప్రభుత్వ హాస్పిటల్ నుండి సర్టిఫికేట్ తీసుకురావాలని జి.ఒ యిస్యూ చేశారు. ఆ తరువాత, ప్రభుత్వ ఆసుపత్రిలోనే, ప్రభుత్వ డాక్టర్ల వద్దనే చేయించుకోవాలని మరల జి.ఓ. ఇస్యూ చేశారు. మళ్ళీ కొన్నాళ్ళకు కొంతమంది ప్రైవేట్, డాక్టర్ల వద్ద చేయించుకోవచ్చునని జి.ఒ. ఇస్యూ చేశారు, మళ్లీ దానిని విత్‌డ్రా చేశారు. ఈ జి.ఒ.ల కన్‌ఫ్యూజన్‌లో కొందరు తెలియక ప్రైవేటు డాక్టర్లవద్ద చేయించుకుని, ప్రభుత్వ డాక్టర్లవద్ద సర్టిఫికేట్ తీసుకోనివారికి అన్యాయంజరిగింది. అటువంటి వారికి న్యాయం కలిగించడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—ఇదివరకు చేసుకున్న వాటి గురించి మేమేమీ చెయ్యలేము. ప్రస్తుతం జి.ఒ.ల దృష్ట్యా ఆ కండిషన్స్ ప్రకారంగా వారు చేసుకుంటే తప్పకుండా వారికి ఇన్‌సెంటివ్స్ యిస్తాము.

డాక్టర్ వి. శివరామకృష్ణరావు :— ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఆ ఇన్ సెంటివ్స్ ఇచ్చే రోజుల్లో, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ ది ఏజ్ ఎవరు చేసుకున్నప్పటికి రెండు ఇంక్రిమెంట్స్ యిస్తామన్నారు. వారికి ఇంక్రిమెంట్స్ పాస్ చేయడం కూడా జరిగింది, తరువాత, 50 సంవత్సరాలయితే ముదిరిపోయినారని, ఇప్పుడు స్టెరిలైజ్ చేసుకున్నా లాభం లేదని, తిరిగి ఆ పాస్ చేసిన ఇంక్రిమెంట్స్ మొత్తాలను కట్టమంటున్నారు. శాంక్షన్ చేసిన ఆ డబ్బును వెనక్కి కట్టమంటున్నారు.

Sri A. Madan Mohan :—I have no idea about it But, according to Medical theory the man is potent even at the age of 90 years. I do not know why the orders are like that. I will look into it.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) — ఈ ఉద్యోగులకు ఇంక్రిమెంట్సులో వెయిటేజి యిస్తారా ? ఎందుకంటే ఇంక్రిమెంట్సు ఆగిపోయిన వారి గురించి జి.ఒ.లో చెప్పలేదు. ఒక స్టేజ్‌లో ఉద్యోగులకు ఇంక్రిమెంట్సు ఆగిపోతాయి.

రెండవది—యీ స్టెరిలైజేషన్ పద్ధతిగాక యింకా అనేక మెథడ్స్ వున్నాయి. ఆయుర్వేదంలో వున్నాయి. గాంధీజీ మెథడ్ వుంది అవి అప్లయ్ చేస్తే ఇంక్రిమెంట్స్ లేవా ? సంతానం కలగకుండా చూడటమే మీ బాధ్యత కావాలి గాని హాస్పిటల్‌లో స్టెరిలైజ్ చేసుకుంటేనేతప్ప యివ్వమంటే గందరగోళ పరిస్థితి వస్తుంది, కాబట్టి వారి విషయం కూడా కన్సిడర్ చెయ్యాలి. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆయుర్వేద విషయం హయగ్రీవాచారిగారిని అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, జంటనగరాలలో లక్షన్నర మంది గుడిసె వాసుల చావు బ్రతుకు సమస్య గురించి ఒక చూపు, దీనికి సంబంధించి మరొక చూపు మీరు చూపుతున్నారు. ఆ విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి :—ఎమర్జెన్సీ రోజుల్లో కుటుంబ నియంత్రణ కేసులు మూడు అప్పజెప్పమని ఉద్యోగులపై చర్య తీసుకుంటామని ఆర్డరు వేశారు. అది ఇంకా అమలులో వుందా ? రెండవది — ఆ రకంగా బలవంతంగా చేయకపోతే, కొంతమంది డి.ఇ.ఒ.లు యాక్షన్ తీసుకోవడంవల్ల, ఎవరినో బ్రహ్మచారులను పట్టుకుని పెళ్ళి చేసుకోవడంవల్ల, ఆపరేషన్ చేసుకుంటే, ఆ కుటుంబానికి శాశ్వతంగా నష్టం వచ్చింది. దానికి నష్టపరిహారం చెల్లిస్తారా ?

Sri A. Madan Mohan :—I have no such information, Sir.

## Short Notice Questions and Answers

### Thousand Additional Teachers in Progressive Primary Schools

72—A.

S.N.Q. No. 4872-B. Sri K. B. Siddaiah :—Will the Minister for Education be pleased to state

(a) whether it is a fact that the State Government have decided to appoint one thousand teachers addionally in the progressive primary schools ;

(b) if so, whether any special training has been imparted to them ; and

(c) whether they will be appointed in the existing schools or in the new schools ?

విద్యా శాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి) :—

(ఎ) ఆదర్శపాఠశాలలకు ఒక వెయ్యి అదనపు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల పదవులను మంజూరు చేయాలని ప్రతిపాదించబడింది.

(బి) ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే ప్రశ్న వారిని నియమించిన తరువాత పరిశీలించబడుతుంది.

(సి) ఉపాధ్యాయులను ప్రస్తుతమున్న ఆదర్శ పాఠశాలలలో నియమిస్తారు.

శ్రీ కె. బి. సిద్దయ్య :—బికి. సమాధానంగా మంత్రిగారు ఆ వెయ్యిమంది టీచర్సును నియమించిన తరువాత ట్రైయినింగ్ యిస్తామంటున్నారు. మొదట ట్రైయినింగ్ యిప్పించి తరువాత అప్పాయింట్ చేస్తే బాగుంటుందిగాని ముందు ఎప్పాయింట్ చేసి, తరువాత ట్రైయినింగ్ యివ్వడం సమంజసం కాదు. దానిని పునరాలోచన చేస్తారా?

రెండవది—వీరిని కొత్త పాఠశాలల్లో ఏమైనా నియమిస్తారా? లేక వున్న పాఠశాలలలోనే నియమిస్తారా? వెయ్యిమంది ఇప్పుడున్న పాఠశాలలకు సరిపోతారా? లేక కొత్తగా అభ్యుదయ పాఠశాలలు పెట్టబోతున్నారా? మంత్రిగారు వివరించాలి.

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—అభ్యుదయ పాఠశాలలకు కావలసిన ఉపాధ్యాయులను ఎంపిక చేసుకున్న తరువాత, వారికి యిచ్చే ప్రత్యేకమైన శిక్షణ విషయం పరిశీలన చేయబడుతుందని మనవిజేశాను. అంటే, ఇప్పుడు వున్న కరికులం వేరే వున్నది కాబట్టి, దానికి తగిన శిక్షణ, ఆ స్కూల్సుకు సంబంధించి డ్రాఫ్టు చేసుకున్న తరువాత జరుగుతుందని మనవిజేశాను. రెండవది-ఇప్పుడు వున్న వాటిలోనే వేస్తారా, కొత్తగా వేస్తారా అంటే, ఇప్పుడు టీచర్ ప్యూపిల్ రేషియో మెయిన్‌టెయిన్ చేయ్యాలనుకుంటున్నాం కాబట్టి, అక్కడ సరిపోయినంతమంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేసిన తరువాత మిగతా వాటికి ఇవ్వడం జరుగుతుంది,

శ్రీ బి. మచ్చేందరరావు (సికిందరాబాదు—కంటోన్‌మెంటు):—ఇన్ సర్వీసు టీచర్సు-హెచ్.ఎస్.సి., ఇంటర్ పాస్ అయిన వారికి యీ ట్రైయినింగ్ యివ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—అది వేరే ప్రశ్న.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మొదలే రామస్వామి అంటే ముగ్గురి కయినా ఉద్యోజనం పెట్టమన్నారు. 2,800 చిల్లర టీచర్సు బాధపడుతున్నారని చెబితే దానికి కోటి రూ.లు కావాలి అన్నారు. డబ్బు లేదు, ఆలోచిస్తామన్నారు. గ్రామ సీమలలో కనీసంగా అవసరమైన టీచర్సు లేరు. ఇప్పుడు అదిషనల్‌గా టీచర్సును ఆదర్శ పాఠశాలలలో నియమించడం సెపరేట్ క్లాస్‌ను క్రియేట్ చేయడం అవుతుంది. అందుకని యీ వెయ్యిమంది టీచర్సును ముందు ఎక్కడెక్కడయితే టీచర్సు పోస్టులు ఖాళీగా వున్నాయో తక్షణమే అక్కడ వారిని నియమించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—వెయ్యిమంది ఉపాధ్యాయులను అభ్యుదయ ప్రాథమిక సంస్థలకు ఇవ్వాలని అనుకోవడమంటే, వున్న విద్యాలయాలకు నష్టం కలిగే విధంగా చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం కాదు. ఈ రెండు వేలమంది చిల్లర ఉపాధ్యాయులను ఒక ఫేజ్డ్ ప్రోగ్రాంగా వెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి దీనికీ విఘాతం రాదు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—ఈ రెండువేల చిల్లర మందిని వేసేవరకు ఆ వెయ్యి మందిని ఆదర్శ పాఠశాలలో వెయ్యకుండా అవుతారా? ఇది ఎమర్జెన్సీ, అది స్పెషాలిటీ. తెలివితేటలుగా ఫేజ్డు ప్రోగ్రాం క్రింద వేస్తామంటున్నారు. ఈ 2,800 చిల్లర టీచరు పోస్టులు పూర్తి చేసిన తరువాత, యీ స్పెషాలిటీ ఫిలప్ చెయ్యడానికి పూనుకుంటామని హామీ యిస్తారా?

Sri B. Venkatram Reddy :—I appreciate the suggestion given by the Member. We will see that necessary adjustment is made so that the Institution may not suffer.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— దాదాపు ఎనిమిది నెలల క్రిందట ఎం.ఎల్.ఏ.ను మీ సమితిలో ఒక స్కూలు పేరు పంపించమన్నారు. అట్లాగే అభ్యుదయ పాఠశాలకు పనికివచ్చే టీచర్సు విషయంలో డెప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్సును సంప్రదించి పంపించమన్నారు. మేము పంపించాము ముందు యీ టీచర్సుకు ట్రెయినింగ్ యిస్తే, తరువాత స్కూలు పెట్టిన తరువాత తీసుకోవచ్చు. ముందు ట్రెయినింగ్ యివ్వడం అవసరంగదా. అలాగాక ముందుబండి, తరువాత గుర్రం కట్టే ఈ పద్ధతి ఏమిటి? స్పష్టంగా ఈ విషయమై హామీ యివ్వవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటార్రామరెడ్డి :—రెండు మూడు రోజుల క్రితమే ఈ విషయమై సమాధానం చెప్పాను. అభ్యుదయ పాఠశాల లేని సమితుల విషయంలో తప్రయత్నం చేసి సహాయం చేస్తాం 9-30 a.m

శ్రీమతి ఎం స్వరాజ్యం :—మా సమితిలో రెండు అభ్యుదయ పాఠశాలలు ప్రారంభించారు. అక్కడ టీచర్లు లేరు, గ్రాంట్లు లేవు. అవి పనిచేయడం లేదు. దీనిని పరిశీలించి ఏమైనా కొనసత్సు తీస్తారా?

శ్రీ బి. వెంకటార్రామరెడ్డి:—గౌరవ సభ్యురాలు ఆ గ్రామాల పేర్లు చెబితే తప్పకుండా వెంటనే చర్య తీసుకుంటాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అభ్యుదయ పాఠశాలల్లో ఆరితేరిన ఉపాధ్యాయులను శిక్షణ ఇచ్చి వేస్తాం అంటున్నారు. రాహోండ్సును ఇప్పుడు తీసుకొని శిక్షణ ప్రత్యేకంగా ఇప్పించే బదులు ఇప్పుడు పాఠశాలల్లో పని చేస్తూ అనుభవం ఉన్న వారికే ఈ ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తే బాగుంటుందని నా సూచన.

Sri B. Venkatarama Reddy :-That is a suggestion given by the Member and it is noted.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల):-అభ్యుదయ పాఠశాలలు కాక మామూలు పాఠశాలలున్నాయి కదా. వాటిలో సింగల్ టీచర్ కూడా లేని స్కూల్సు ఉన్నాయి. వాటి విషయంలో ఏమి ఆలోచిస్తారు?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—సింగల్ టీచర్ లేని పాఠశాలలు లేవు. కాని సింగిల్ టీచరు పాఠశాలలున్నాయి. వాటిని ప్లూరల్ స్కూల్సుగా చేసే ప్రయత్నం చేద్దాం.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—ఇప్పుడు శిక్షణ ఇప్పించే వెయ్యిమంది ఉపాధ్యాయులు క్రొత్తగా శాంక్షన్ చేసిన పోస్టులా? లేక ఇప్పుడున్న వారికే ఇప్పిస్తున్నారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—అదనంగా పంపాలనే ఉద్దేశం.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—పట్టణాలలో కూడా అభ్యుదయ పాఠశాలలున్నాయి. ఇప్పుడు శిక్షణ పొందిన వారు వచ్చిన తరువాత ఇప్పుడున్న వారిని మారుస్తారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—ఉన్న వారికి శిక్షణ ఇస్తాం, మార్చవలసిన పని ఉండదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—30 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు అనే పద్ధతిలో ఇదివరకు పోస్టింగ్స్ ఉండేవి. ఇప్పుడు 50కి పెంచారు. ఈ విధంగా వచ్చిన ఎక్సెస్ ఉపాధ్యాయులనే అభ్యుదయ పాఠశాలలకు పంపుతున్నారు. దీనివల్ల పాత స్కూల్సు సఫర్ అవుతున్నాయి. 80 పిల్లలకు ఒక టీచరు పద్ధతి పెడతారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—ఆ విధంగా చేయాలనే ఉద్దేశంతోనే ఈ స్కీము ఏర్పాటు చేశాం. ఉన్న స్కూల్సు సఫర్ కావాలని కాదు.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Handing over of Surplus Land assigned to the Harijans of Panduluru Village

31—

1771-Q.—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that an extent of two hundred acres of surplus land under Land Ceiling Act has been assigned to the Harijans of Panduluru village in Gudur taluk, Nellore district for the purpose of cultivation :

(b) whether the said lands have been handed over to the beneficiaries ;

(c) if not, the reasons for the delay :

(d) whether the Collector of Nellore has received a representation from Sri N. Sreenivasul Reddy, M.L A. in 1978 to hand over the said lands to the beneficiaries and to provide community irrigation wells and pumpsets to irrigate the said lands; and

(e) if so, the action taken in this matter?

A.—

(a) An extent of Ac. 2.68 wet and Ac. 189·09 dry was distributed to 86 Harijans, 4 Girijans and 28 Backward Class members.

(b) Possession of the land assigned was given to the beneficiaries in September-October, 1977:

(b) Does not arise.

(d) and (c) A representation dated 6th July, 1978, of Sri N. Sreenivasul Reddi, M.L.A., was received by the Collector on 10th July, 1978. The lands have been handed-over to the beneficiaries. The Block Development Officer, Gudur has formed a Co-operative Farming Society on 23rd September, 1978 with the beneficiaries as members and he has proposed to sink 6 irrigation wells and to supply 6 oil engines and 6 metal caps for the benefit of the beneficiaries.

Villages affected in Nizamabad and Adilabad Districts on account of Construction of Pochampad Project

32—

2240-Q.- Sarvasri P. Janardhan Reddy and Ch. Kasaiah:— Will the Chief Minister be pleased to state:

రోజుకు 4.5 మిలియనుల గ్యాలనుల మేరకు నీటి సరఫరాను అధికం చేసే నిమిత్తం రూ. 115.66 లక్షల ఖర్చు కాగల నీటి సరఫరా అభివృద్ధి పథకం ఒకటి ప్రభుత్వంపరిశీలనలో ఉంది. ఈ పథకంలో భాగంగా పండమేరు ప్రవాహ మార్గంలో ఎండిపోయిన ప్రాంతంలో 6 బోర్లును ఏర్పాటుచేసే పని చేపట్టబడింది. గాంధీపార్కులో 2 లక్షల గ్యాలనుల పరిమాణం గల ఎలివేటెడు సర్వీసు రిజర్వాయరు నిర్మాణపు పని కూడా చేపట్టబడింది.

ధర్మవరం మునిసిపాలిటీ:

ఈ పట్టణానికి ప్రస్తుతం గొల్లపల్లి వంకలో గల 3 ఇన్-ఫిల్ట్రేషను బావుల నుండి, అక్కడే వున్న కొన్ని గొట్టపు బావుల నుండి నీరు లభ్యమవుతున్నది. ఇవి కాక పట్టణంలో కూడా కొన్ని గొట్టపు బావులు ఉన్నాయి. పట్టణంలో 6 అం-గొట్టపు బావులు మొత్తం 22 త్రవ్వబడ్డాయి. ఈ గొట్టపు బావులలో ఒక సబ్ మెర్సిబుల్ పంపుసెట్టు, 5 ఎజక్టు పంపులు పని చేస్తున్నాయి మరికొన్ని పంపుసెట్లకు ఇండెంట్లు పంపబడ్డాయి. సాధారణంగా రోజుకు 3 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడుతుంది. కాగా ప్రస్తుతం ఉదయంపూట మాత్రమే దాదాపు 1న్నర లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడుతున్నది. తీవ్ర అనావృష్టి పరిస్థితి మూలంగా నీటిమట్టం తగ్గిపోయి నీటి కొరత ఏర్పడింది. పై వాటికి అదనంగా పట్టణంలో 4న్నర అం-గొట్టపు బావులు 22 వున్నాయి. 17 గొట్టపు బావులకు చేతి పంపులు అమర్చబడ్డాయి ఇప్పుడు మిగిలిన వాటికి పంపులు అమర్చబడుతున్నాయి.

అనంతపురం జిల్లాలో 5 శాఖీయ రిగ్గులు, 4 ప్రైవేటు రిగ్గులు పనిచేస్తున్నాయి. 1-4-1979 తేదీ నుండి ఇంతవరకు అనంతపురం జిల్లాలో 152 గొట్టపు బావులు త్రవ్వకానికి రూ. 10 00 లక్షలు, మామూలు బావుల త్రవ్వకానికి రూ. 25 000 లు విడుదల చేయడం జరిగింది. పరిస్థితిని ఎదుర్కొనటానికి అదనపు రిగ్గులను కేటాయించవలసిందని జిల్లా కలెక్టరుగాని, ఎగ్జిక్యూటివు ఇంజనీరుగాని ఏవిధమైన రిక్వీజిషను పంపలేదు.

9-40 a. m. శ్రీ బి. టి. ఎల్. ఎన్ చౌదరి (అనంతపురం) :---మా దురదృష్టమో, దౌర్భాగ్యమో కాని అనాదిగా కరువు, కరువు అని వారిముందు ప్రాధేయపడ్డం, మా జిల్లానుంచి వచ్చిన ఏ శాసనసభ్యులకైనా పదేపదే కల్గడం చాల విచారకరమైన విషయం. మంత్రిగారు చెబుతూ గొట్టపు బావులను త్రవ్వుతున్నాం. డబ్బు లేదనే సమస్య అధికారులనుంచి ప్రభుత్వ దృష్టికి రాలేదని అన్నారు. మిగతా కొన్ని ప్రాంతాలలో వర్షాలు ఎక్కువయి తీవ్ర నష్టము సంభవిస్తూవుంటే, మా జిల్లాలో వర్షాభావంతో త్రాగునీటి సమస్య వుంది అంటే మా పరిస్థితి ఏమని చెప్పాలి. రెండవసారి దీనిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దీనికేమైనా శాశ్వత పరిష్కారమార్గము కనుగొంటారా ? ముఖ్యమంత్రిగారిచేత పునాదిరాయి వేయబడి పని జరుగుతున్న పెన్నహోబిలం రిజర్వాయరును ఆధారాగా తీసుకొని, అక్కడున్న అరవకూరి చెరువులో నీటిని నిలువచేసుకొని అనంతపురం పట్టణానికి, మిగతా పట్టణాలకు మంచినీటి సమస్యను తీర్చే పథకాన్ని చేపట్టవచ్చునని చెప్పాం దీనిని దృష్టిలో వుంచుకుని శాశ్వత పరిష్కార మార్గము ఏర్పాటు చేస్తామనే వాగ్దానమును మంత్రిగారు యివ్వాలని కోరుతున్నాను కరువు పైన చాలసార్లు ప్రసంగించడం జరిగింది గత సంవత్సరం దీనిని ప్రస్తావించినపుడు వెళ్ళి చూసి నివేదకను సమర్పించాలని రెవెన్యూ మంత్రిగారిని ఆదేశించారు

వారు రావడం, చూడడం జరిగింది. ఆ నివేదిక ఏమిటి, తరువాత ఏమి చర్యలు తీసుకొన్నారో తెలియచేయలేదు. ఈ సంవత్సరం కూడ అరణ్యరోదనే అయితే శాసనసభకు ప్రజలలో వున్న గౌరవము సన్నగిలే ప్రమాదం వుంది. అందువల్ల ప్రాతిపదికలో చేపట్టాలని మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు మంత్రిగారు మా జిల్లాకు చెందినవారు, నాకన్నముందు దినపత్రిక లో ప్రకటన చేశారు. ఇటీవల మంత్రిగారు అనంతపురమును సందర్శించి శాశ్వత పరిష్కార మార్గము కనుగొనా లని చెప్పారు. ఏ చర్యలు తీసుకొంటున్నారో చెబుతూ వెంటనే కార్యక్రమాన్ని చేపట్టాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి వి. చౌదరి :—అనంతపురం జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలకు నీటి ఎద్దడిని పరిష్కరించడానికిగాను మొన్ననే పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుకు సంబంధించిన యస్. ఇ. గారికి చెప్పినపుడు వారు జియోలజిస్టుని తీసుకువచ్చారు. సభ్యులు చెబుతున్నట్లు సెన్నహోశలం దగ్గర వున్న బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నుంచి తీసుకొన్నట్లయితే లక్ష జనాభాకే కాకుండా 2 లక్షల జనాభాకు పెరిగినా కూడ శాశ్వత పరిష్కారమవుతుందని చెప్పడం జరిగింది. ఇది సముచితమైన అభిప్రాయమని వారు పరిశీలన చేస్తున్నారు అనంతపురం జిల్లా కరువుకాటకాలకు గురవుతున్న విషయం తెలియనిది కాదు నీటి ఎద్దడిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము. ధర్మవరంకు సంబంధించి చిత్రావతి నదినుంచి నీరు తీసుకొనడానికి నిపుణులైన ఇంజనీర్లు జియోలజిస్టులతో పరిశీలనచేసారు బృహత్తర కార్యక్రమానికోసము పరిశీలన చేస్తున్నారు. అనంతపురం మునిసిపాలిటీకి సంబంధించినది నా దగ్గర వుంది మొత్తము జిల్లాలో వున్న పట్టణాలలోని నీటి ఎద్దడిని తగ్గించడానికి తీసుకొనే కార్యక్రమాలను ముఖ్యమంత్రిగారు చేపట్టారు. ఆ కార్యక్రమాలను తీసుకొన్నప్పుడు అనంతపురం జిల్లాకు వున్న నీటి ఎద్దడి తొలగి పోతుందనే ఆశతో వున్నాను.

శ్రీ జి. అనంతరెడ్డి (ధర్మవరం) .—గత 2 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో వర్షాలు లేవు. త్రాగునీటి సమస్య వస్తుందని డిసెంబరు నెలలోనే అధి కారులను కోరడం జరిగింది. మా విజ్ఞప్తులను అనుసరించి అక్కడి అధికారులు, జిల్లా కలెక్టరు సమితి మీటింగుకు అటెండ్ అయి బోర్ వెల్స్ శాంక్షన్ చేయడం జరిగింది. వాటిని అమలులోకి తీసుకురావడానికి జియోలజిస్టు పాయింట్ ఔట్ చేయడం, బోర్ వెల్స్ వేయడం జరగలేదు. కొన్ని బోర్స్ మాత్రమే వేశారు. మా విజ్ఞప్తులను పురస్కరించుకుని అధికారులు బోర్స్ వేయడం ప్రారంభించారు. 21-2-79 న చీఫ్ ఇంజనీరుగారికి చెప్పిన తరువాత 11-3-79 న [illegible] వచ్చారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. [illegible] మోటార్స్ ఫిక్స్ చేసే పరిస్థితి కన్పించలేదు. [illegible] ఇంతకు ముందు నాలుగు బోర్స్ వేశారు. మునిసిపాలిటీ వారు 1977 లో 86 వేలు ఇచ్చారు. గేదీప్ కాటన్ కంపెనీ వారికి డబ్బు ఇవ్వటం జరిగింది, కాని ఇంతవరకు పంపులు ఫిక్స్ చేయలేదు. సి ఇ గారిని అనేక సార్లు అడిగినా ఏమీ చర్య

లేదు. మా జిల్లాలో డ్రింకింగ్ వాటర్ సమస్య ఎక్కువగా వుంది. మునిసిపల్ శాఖామంత్రిగారు మా జిల్లా వారు ధర్మవరం శాసనసభ్యులుగా 11 సంవత్సరాల నుండి వారు వున్నారు. వారికి అన్ని సంగతులు తెలుసు. ఇప్పటికైనా అక్కడ శాశ్వతంగా మంచి నీటి కొరత తీర్చటానికి మునిసిపాలిటి వారు చర్యలు తీసికొనేట్లు మంత్రిగారు చర్యలు తీసికోవాలని కోరుతున్నాను.

9-50 a.m. శ్రీ పి. వి. చౌదరి :— గౌరవ సభ్యులు తెల్పినట్లు ధర్మవరం గురించి నాకు బాగా తెలుసు. మంత్రిగానే కాకుండా నేను ఆ ప్రాంతం ప్రతినిధిగా వుండటం వల్ల అక్కడ నీటి ఎద్దడిని తొలగించాలనే ఉద్దేశంతో సి. ఇ. గారిని పిలిపించి చిత్రావతి నది నుండి కూడా నీరు తీసుకొంటే ఇప్పుడున్న 40 వేల మంది జనాభాకే కాకుండా లక్ష జనాభాకు పెరిగినా కూడా శాశ్వతంగా నీటి ఎద్దడి తగ్గించటానికి మాట్లాడాము. తాత్కాలికంగా రిగ్స్‌తో బావులనుండి నీరు తోడి నీరు సప్లయి చేయించటానికి ప్రయత్నిస్తున్నాము. తాత్కాలికమైన వాటికి ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టకుండా శాశ్వత నివారణ పథకాలకే ఎక్కువ ఖర్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నాము. నీటి ఎద్దడి లేకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి :— శాశ్వత పరిష్కారానికి ఒక ఇన్వెస్టిగేషన్ డివిజన్‌ను వేశారు. ఇప్పుడు దానిని డిస్బాండ్ చేశారు. దానిని రివైవ్ చేస్తే తప్ప ప్రజలలో పథకాన్ని చేపడతారనే నమ్మకం కలగదు కనుక దానిని పునరుద్ధరిస్తారా ?

శ్రీ పి.వి. చౌదరి :— తప్పక వారి అభిప్రాయాన్ని అనుసరించి చేస్తామని మనవి చేస్తున్నాను.

re : (2) Strike Notice given by Medical Employees

Sri A. Madan Mohan (Minister for Health and Medical):—The Andhra Pradesh Medical Employees' Union has represented to the Government that there is delay in implementing the agreed decisions arrived at the highest levels of the Ministry and that, unless a high level meeting is held with the participation of Health and Medical and Finance Department representatives, they have no choice but to embark upon a State-wide programme of hunger strike from 27th June, 1979 before all Hospitals and Teaching Institutions and the Secretariat and to hold a strike Ballot on 1st July 1970 for a State wide strike on and from the 2nd week of July, 1979.

2. The demands of the Union were discussed with the Representative of the Union at a meeting held in my chambers on 24.2.79 and certain decisions were taken. A statement showing the Demands

of the Union, the decisions taken at the meeting and the action taken on the decisions is placed on the Table of the House. Some of the demands of the Union are covered by the terms of reference to the Pay Revision Commission and they are under consideration of Pay Revision Commission. Certain demands of the Union involve financial implications and these demands could not be considered immediately in view of the ban on unbudgetted expenditure.

3. The Union has now come up with the following fresh demands:

1. that the additional staff such as watchmen, dhobis, tailors, sweepers, sanctioned on the basis of revised yardstick should be confirmed as regular employees as their requirement is of permanent nature.

2. that with the introduction of new timings, the casual leave to the medical employees may be increased from 30 days to 60 days.

3. that the problems of Nizams Orthopaedic Hospital staff like provident fund, settlement of strike period should be settled.

4. that the decision taken to supply 3 uniforms has not been implemented.

5. that the rules relating to the training of Laboratory Technicians and Laboratory Attendants may be modified so as to provide adequate quota for in-service candidates.

The demand of the Union referred to in item 5 is under consideration of the Government. The other demands of the Union will be examined in consultation with the Director of Medical Education and Administration.

Statement

Statement placed on the table of the House in pursuance of Calling Attention Notioce

| Sl. No. | Demand of the Union | Decision arrived at the Meeting held on 24—2—1978. | Action taken on the decision. |
|---|---|---|---|
| | (1) | (2) | (3) |
| 1. | Rectification of anomalies in the pay structure of Medical employees. | As the terms of reference to the Pay Commission also cover the aspect of rectification of anomalies, it has been agreed to await the Pay Commission's Report. If the report does not cover all the anomalies, the left–over items will be taken–up separately and necessary action completed. | Action will be taken on receipt of Pay Revision Commission recomendation. |
| 2. | Classification of Class IV employees. | The Union Representatives were assured that the G. O. notifying classification of staff into the categories as in Prasad Commission's recommendation would issue within the next 2 or 3 days, as also the orders rectifying the anomaly in pay scales of the two categories of Ambulance Drivers and Dressers. | The Government considered that the nature of duties attached to the categories of posts in inferior service are not Skilled or Semiskilled or arduous in nature warranting higher scale of Rs. 175–275 in the revised classification 1 (b). The proposal of the Director of Medical Education and Administration |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | | was accordingly rejncted–vide G.O. Ms. No. 173, M.&H., dated 5–3–79. Orders have been issued allowing the scale of pay of Rs. 240—420 to the Ambulance Driver and the Dressers. |
| 3. | Risk Allowance Special Pay : | | |
| | (a) Payment of Risk allowance to the categoriees left–over. | (a) The Union Representatives were assured that in case the Pay Revision Commission Report failed to cover this aspect, then the Department would process the same in consultation with Finance Department and try to secure the special pay for the identified categories not covered by the Pay Commission Report. | (a) Action will be taken on receipt of Pay Revision Commission recommendation. |
| | (b) Since entire staff in M.N.J. Concer Hospital, from Lay Secretary downwards had been covered in regard to the payment of Risk allo- | (b) The Government was also re-examining the issue as regards which specific categories of staff should be eligible for payment of Risk allowance. The Union Representatives agreed to await the final orders of the Government in this regard. | (b) The matter is under consideration in consultaion withe the Director of Medical Education and Adminis-tration. |

| (1) | (2) | (3) | (4) |
| --- | --- | --- | --- |
| | wance by the recently issued G.O., the same concession should be given to all categories of Health staff working in the Medical Institutions. | | |
| | (c) While all categories covered by G.O.Ms.No. 463,Finc. Dated 2-11-76 were receiving special pay of Rs. 15/- per month the Thoties who had been given the special pay in terms of an earlier G.O. continued to receive only Rs. 5/- as special pay. | (c) The Representatives were given assurance that the anomaly would be specifically examined and all attempts to set it right expeditiously would be made. | (c) Proposals for enhancement of special pay from Rs. 5/- to Rs. 15/- to the Thoties working in Mental Hospital, Hyderabad and Waltair have been received from the Director of Medical Education and Administration. The case has been remitted to Finance and Planning Department on 11-6-1979 for issue of orders. |
| 4. | Sanction of Selection Grade for left over categories. | As no proposals for the sanction of Selection Grade posts for left-over categories have been received from the Director of | Proposals for creation of Selection Grade posts in respect of certain categories in Government Head-Quarters. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | | Medical Education and Administration, the Union has been asked to give copies of their representations to the Director of Medical Education and Administration, who in turn, is to forward the same to Government fully justifying the proposals. | Hospitals, Nellore and Adilabad are under consideration of the Government. In respect of Selection Grade posts in the S.V.R.R. Hospital, Tirupathi, the matter is under consideration in cousultation with the Director of Medical Education and Administration. |
| 5. | Increase in Uniform and Washing alllowance to the Health Visitors and A.N. Ms. | This has been agreed to and orders are to be issued. | Proposals for enhancement of washing allowance and uniform allowance to the Health Visitors and A.N.Ms have been received from the Director of Medical Education and Administration and they are under consideration. |
| 6. | Bus pass facility on concessional rates. | It was explained to the Union Leaders that this being a general issue it would be appropriate to await the decision that would be taken at Joint Staff Council which was scheduled to be held on 3rd March, 1972. The Union Representatives agreed to await the decision. | The matter is under consideration. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 7. | Contingency Employees : | | |
| | (a) Facility of C.L. and weekly offs as was given to regular departmental staff. | (a) It was agreed that this would be done and that the Director of Medical Education and administration would issue orders in the matter. | (a) The Director of Medical Education and Administration has issued a Circular Memorandum to grant C.E upto a limit of 30 days in a year and weekly offs to the contingent employees on par with regular employces. |
| | (b) The absorption of Contingent employees on permanent basis against vacancies arisen in the permanent establishment of the Institutions in which they work, with out once again 'referring to the Employment Exchanges. | (b) The Representatives were assured that this issue would be duly examined at the Government-level in consultation with the Labour, Employment and Technical Education Department. | (b) The matter is under consideration of the Government. |
| 8. | Sanction of additional staff in various hospitals. | It was explained to the Union Leaders that though it would not be possible in view of the | The Director of Medical Education and Administration has reported that this |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| | | resources position to implement the yardsticks in all the hospitals, the creation of certain selective posts in the Institutions would be considered. The Director of Medical Education and Administration was to discuss this with the Union Representatives and came-up to the Government with proposals based on the immediate necesscity of creating the posts in identified Institutions. | demand involves financial commitment and it has to be examined in detail. The proposals in this regard are awaited. |
| 6. | Provision of staff quarters. | The Union Leaders were assured that steps would be taken to ensure that the existing quarters are got repaired with the maintenance outlay placed at the disposal of the Chief Engineer (Roads and Buildings) to carry-out annual maintenance work on the buildings belonging to this Department. The Director of Medical Education and Administration was to take-up this in consultation with the Union Representatives. | The Director of Medical Education and Administration has reported that the Chief Engineer (P. R.) has been requested to issue instructions to all the Executive Engineers to take-up the repairs to all the staff quartert of Medical and Health Department. |
| 10. | Increase in Casual Leave. | It was agreed in principle to increase the casual leave from 30 to 35 days and that necessary action to issue orders in this regard would be taken-up immediately. | The matter is under consideration of the Government. |
| 11. | (a) Avenues of promotion to the Pharmacists. | It was explained to the Union Leaders that the orders relating to in-service training for cate- | Proposals in this regard are awaited from the Director of Medical Education and Administration. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | (b) Creation of the posts of Stock Verifiers in all the Hospitals<br>(c) Increase in training facilities and refresher course.<br>(d) Relaxation of age and educational qualifications for training of Laboratory Technicians and Laboratory Attendants. | gories of staff such as Laboratory Technicians, Laboratory Attendants, Pharmacists and Dark-Room Assistants have already been issued in December, 1978. During discussions, they were also convinced that the decision not to make further recruitment to the posts of Stock Verifiers need not be re-opened. They were also assured that attempts would be made to create promotional avenues for the category of Pharmacists. The Director of Medical Education and Administration was to come with the proposals in this regard. | |
| 12. | Finalisation of Integrated rules for various cadres in order to provide promotional avenues and training facilities | It was explained to the Representatives that the work relating to compilation of rules had been submitted to General Administration Department only recently. It was decided that finalisation of issue of Rules be expedited. | The Integrated Special Rules for Andhra Pradesh Medical Subordinate Service are being referred to the Andhra Pradesh Public Service Commission for its concurrence. |
| 13. | <u>Problems of Nizam's Orthopaedic Hospital staff:—</u><br>The Goveenment pay scales are not yet imple- | The Union Leaders were informed that the issue of orders of absorption of the Nizam's | In G.O. Ms. No. 285, M & H., Dated: 10-4-1979, orders were issued |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | mented for certein posts though this Hospital was taken over by the Government more than 2 years ago. The accumulated amounts of the Provident Fund have not been refunded to date Certain employees who were arbitrarily removed from service before the take-over of the Institution have not been reinstated. | Orthopaedic Hospital staff would issue in the near future. It was also indicated that weightage to the extent of 50% of service under the previous management would also be given while finalising the absorption. During discussions, it was reiterated to the Union Representatives that the Government would examine staff problems relating to the period subsequent to take-over only. Decisions of the previous management prior to take-over terminating the services of the employees could not be re-opened now. | absorbing certain categories of employees into Government service with effect from 13-2-1976. The Director of Medical Education and Administration was also requested to absorb certain categories of staff by relaxing the relevant rules wherever necessary under the powers vested in him. Orders regarding allowing 50% of past service rendered by them in the Institute prior to its take-over have also been issued in G.O.Ms. No 365, M and H., dated 18-5-1979. |

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా 1970 ఫిబ్రవరి 24వ తేది ఎగ్రిమెంటు కుదిరింది. 18 డిమాండ్లు మీద కుదిరిన ఎగ్రిమెంటు అది. కొన్ని పే కమీషన్ నివేదిక కోసం వేచి యున్నామంటే అర్థం చేసుకోవచ్చు. పే కమీషన్ సూచనలు త్వరగా అమలు జరపాలనేదానికి సంబంధించి మేమిచ్చిన కాలెటెన్షన్ రిజెక్టు చేయబడింది పే కమీషన్ రిపోర్టును గవర్నమెంటు ఎప్పుడు అంగీకరిస్తుందో, ఎప్పుడు బయటకు వస్తుందో తెలియదు. కాని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ పరిధిలో అమలు జరిపే విషయాలు కొన్ని వున్నాయి. ఉదాహరణకు ఏ.ఎస్.ఎమ్.కు వాషింగ్ ఖర్చు పెంచాలనేది దానిని పెంచుతున్నామన్నారు కాని ఇప్పటివరకు శాంక్షన్ చేయలేము ఫిక్సేషన్ ఆఫ్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ గురించి రెండు రోజుల్లో పూర్తి చేస్తామని అప్పుడు ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఇప్పుడు సాధ్యం కాదని రిజెక్టు చేస్తున్నారు. మొత్తం 18 డిమాండులలో 4 తప్ప మిగిలిన 9 డిమాండ్లు గవర్నమెంటు చేతుల్లో వున్నాయి. వారికి రెండు రోజుల్లోనో రెండు వారాల్లోనో పూర్తి చేస్తామని ఎస్యూరెన్స్ ఇచ్చి ఇంతవరకు పూర్తిచేయక పోవడంవల్ల చిక్కులు వస్తున్నాయి. ఇప్పటికైనా యూనియన్ లీడర్స్‌తో మాట్లాడి పరిష్కరించండి. ఇది ఆలస్యం చేయటం మంచిది కాదు. పే కమీషన్ రిపోర్టు త్వరగా పబ్లిష్ చేయండి, వీటిని అంగీకరించారో లేదో తెల్పండి.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అధ్యక్షా, ప్రభుత్వం సదుద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నది. ఉద్యోగులు మొదటిసారి నోటీసు ఇచ్చారు మెమోరాండం ఇచ్చారు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, నేను, సెక్రటరీ వారి రిప్రెజెంటేటివ్స్‌ను పిలిపించి చిన్న స్థాయిలో వుండే ఉద్యోగులు దురవస్థలో వుండటం మంచిది కాదని వారితో చర్చలు జరపటం జరిగింది. వారు కూడా మాకు వున్న ఇబ్బందులను సానుభూతితో అర్థం చేసుకొని అంగీకరించారు. మిగిలిన వాటిలో డైరెక్టరు ఆఫ్ మెడికల్ సర్వీసెస్ ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది స్టాఫ్ క్వార్టర్స్ గురించి టేబుల్ మీద పెట్టాను స్టాఫ్ క్వార్టర్స్ మెన్‌టెనెన్స్ గురించి అక్కడ వుండే కన్సరన్ ఇ.ఇ కి వెంటనే తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. ఎక్కడ సాధ్యమవుతుందో, ఎక్కడ ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ వున్నదో వాటి గురించి వెంటనే ఉత్తర్వులు జారీ చేశాము. మిగిలినవాటిగురించి పే కమీషన్ రిపోర్టు కోసం వేచియున్నాము. ఇవి కాక యింకా కొన్ని రికమెండేషన్స్ వున్నాయి. కొన్నిటని ఫైనాన్స్ డిపార్టుమెంటు క్లియర్ చేయాలి, మేము కొన్ని చేయాలి, వారి కష్ట నష్టాలు దృష్టిలో వుంచుకొని త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని మనవిచేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### (1) Notification of rules of A.P. Gram Panchayats Act, 64.

Sri M. Baga Reddy (Minister for Panchayati Raj):—Sir, I beg to lay on the Table, a copy of the following notification in which certian rules have been made under clause (b b) of Sub-section (1) of section 69 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 which has been published in the Andhra Pradesh Gazette as required under sub-section (5) of section 217 of the said Act.

| Refernnce to the G. O. & Date with which the Notification has been published in the Andhra Pradesh Gazette. | Reference to the Gazettee and Date. |
|---|---|
| G.O.Ms. No. 293, Panchayat Raj, Samithi-I) Department, dated 4-4-1979 | Published at pages 1 to 8 of the Rules supplement to Part-VII of A.P. Gazette, dated 17-5-1979 |

(2) Amendment to the A. P. Forest Produce Transit Rules, 1970.

Sri A. Veerappa (Minister for Forests, Marketing & Where-housing):—Sir, I beg to lay on the Table of the House, a copy of the amendment to the Andhra Pradesh Forest Produce Transit Rules, 1970 issued in G.O. Ms. No. 165 Forests and Rural Development (For III Department dated: 23-2-1979, published at pages 85-90 in Rules supplement to Andhra Pradesh Gazette issue No: 9, dated 1-3-1979 as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

Mr. Speaker:—Paper laid.

## PAPERS PLACED ON THE TABLE

re: Decisions of the Business Advisory Committee on 20-6-1970

Sri M. Baga Reddy :— Sir, On behalf of the Leader of the House, with your permission, I beg to place on the Table of the House, a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 20th June 1979.

Mr. Speaker:—Paper placed.

(Mr. Deputy Speaker in the Chair)

## GOVERNMENT BILL

### THE TIRUMALA TIRUPATHI DEVASTHANAMS BILL, 1979

10.00 a.m.

( Further consideration )

శ్రీ పి.వి. చౌదరి :—అధ్యక్షా, నిన్నటి రోజు తిరుమల తిరుపతి దేవస్థానం బిల్లు ఎందుకు తీసుకురావలసి వచ్చిందనే విషయాన్ని గురించి కొద్దిగా చెప్పడం జరిగింది. దాదాపు 1200 సంవత్సరాల క్రితం నుండి పవిత్రత కలిగినటువంటి

దేవాలయం. మన దేశములోనే గాకుండా ప్రపంచ దేశాలలో కూడ ప్రతీతి వున్నటువంటి దేవాలయం. ప్రస్తుతం వున్న దేవాదాయ ధర్మాదాయ చట్టం ననుసరించి.

Sri Jaipal Reddy :—Sir, yesterday I submitted that there is reason for the Minister to explain as to why ordinance had to be promulgated and as to why the Government could not waitfor three weeks, when they could wait for 30 years to bring forward the Bill for adoption before the Assembly?...

అది చెప్పకుండా వేరే ఏమో చెబుతున్నారు. రెండవది, మా డిమాండు, జాయింటు సెలక్టు కమిటీకి రెఫరు చేయాలనేది. ఎందుకు రెఫరు చేయకూడదు? మేజరు బిల్లు. దానిగురించి మినిష్టరుగారు చెప్పాలి.

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, నిన్నటి రోజు దీని విషయములో కొంత విపులంగా చెప్పడం జరిగింది.

Sri S. Jaipal Reddy :—Sir, let him repeat for our benefit.. నిన్న ఏమీ చెప్పలేదు, యివాళ ఏమీ చెప్పడం లేదు. ఎందుకు ఆర్డినెన్సు యిష్యూ చేశారు? బిల్లు ఎందుకు తీసుకురాలేదు? మేజరు బిల్లు, దానిలో వున్న అర్జన్సీ ఏమిటి? జాయింటు సెలెక్టు కమిటీకి ఎందుకు రెఫరు చేయకూడదు?

Mr. Deputy Speaker :—I think there is something wrong in both of you; you are not able to explain the Minister, or he is not in a position to understand you about your point...

Sri S. Jaipal Reddy :—Sir, it is true. The Hon'ble Deputy Speaker must have noticed that the Minister has not even cared to refer to the points raised.

Mr. Deputy Speaker :—Yesterday the Minister was kind enough to explain.

Sri S. Jaipal Reddy :—Sir, he was not kind but he was obliged to explain to us.

Mr. Deputy Speaker:—You were not here when actually he tried to explain the position in regard to the Ordinances issued. I think you were in B.A.C.

Sri S. Jaipal Reddy :—Sir, I was here and the B.A.C. started after the House was adjourned. అత్యవసరం గాబట్టి చేశామన్నారు, ఏమిటి అత్యవసరం?

Sri P. Janardhan Reddy :—Sir, we are ignorant what the Minister pleads. The Business Advisory Committee is different from the House.

నేను మనవి చేసేది, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏమి ఎక్స్‌ప్లైన్ చేశారో తెలియదు. దయచేసి చెప్పమనేదీ ఏమంటే, ఆర్డినెన్స్ ఎందుకు యిష్యూ చేశారు? దాని కారణాలు చెప్పాలి రెండవది, దీనిని పంపనే సెలక్ట్ కమిటీకి రెఫరు చేసి క్షుణ్ణంగా చర్చించాలి. దీనికి ఏమి తొందర వచ్చింది? ఎవరు ముఖ్యమంత్రిగారు వున్నా ఎవరు మంత్రిగారు వున్నా తిరుపతి దేవస్థానం నడుస్తూ వుంటుంది దీనిని జాయింటు సెలక్టు కమిటీకి రెఫరు చేసి దానిలో వున్న మంచి చెడ్డలను చర్చించాలి ఆ కమిటీ ద్వారా యిక్కడకు చర్చకు రావాలి.

శ్రీ పి.వి. చౌదరి :—అధ్యక్షా, జాయింటుసెలక్టు కమిటీకి పంపించాలనే కోరిక వెలిబుచ్చారు. ఎందుకు పంపించాలి? మంచి చెడ్డలు అంటున్నారు, అంతా మంచే వుంది, చెడ్డ లేదు. దేవుడి దర్శనానికి వచ్చే యాత్రికులకు కావలసినటువంటి సౌకర్యాలు......

Sri S. Jaipal Reddy:—Sir, if a Minister, who is moving the Bill, claims all virtue for his Bill, there is no need for discussions in this House. The merits of the Bill, will have to be scrutinised by the Joint Select Committee. It is a major Bill.

Mr. Deputy Speaker:—First, let the Minister explain the things' and you see, always the House is at the liberty to disapprove the Bill also, ie., the Ordinances issued. You can as well bring before the House through a notice and I am here to entertain, if you give the notice. But how long shall I ask the Minister to go on explain?

Sri S. Jaipal Reddy :—Sir, I would like to point out that this House is not the Body meant for ratifying the Ordinances. It is not the Body for merely approving the Bills. It is a Body for scrutinising and discussing the Bills.

Mr. Deputy Speaker :—It is true. That is correct.

Sri S. Jaipal Reddy :—You cannot straight away approve the Bills. Then, where is the need for discussion ? They can have as well, the Ordinances adopted.

Mr. Deputy Speaker :—It is prerogative of the House either to approve or to disapqrove the Ordinances.

Sri S Jaipal Reddy :—Sir, that is the ultimate authority of the House and what about the intermediary processess ?

Mr. Deputy Speaker :—We are at it now. If you want you can disapprove the Bill and the Ordinances you can give the Notice for disapproving the Ordinance and the Bill now moved. We can place it before the House. That is the only thing which I can do now but I cannot make the Minister to see that you are convinced.

Sri S. Jaipal Reddy :—Sir, we can always vote down the Bill and the ultimate authority rests with us. But the question is as to whether we are adopting certain procedures for scrutinising the merits of the Bill or not.

Mr. Deputy Speaker :—Let us hear atleast the Minister, and there are so many amendments also. I think you have also moved amendments and when there are so many amendments, there is no question of going back on that.

Sri S. Jaipal Reddy :—Sir, the Minister has moved the Bill, without prejudice to our right to demand for Joint Select Committee. The principle established, does not operate in this case.

10.10 a. m.

శ్రీ పి వి చౌదరి :—అధ్యక్షా, ఇక్కడ యీ బిల్లును చర్చకు వుంచబడింది జాయింటు సెలక్టు కమిటీలో ఏ కొద్దిమందో చర్చించేదానికంటే యింతమంది యిక్కడ విపులంగా చర్చించి అవసరమో లేదో అనే విషయాన్ని తేల్చవలసినటు వంటిది వుంది. కాబట్టి జాయింటు సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరములేదు ఇదివరకున్నటువంటి ట్రస్టుబోర్డుకు సంబంధించి దినదినము పెరిగిపోతున్న ఆదాయము దృష్టిలో పెట్టుకొని దర్శనానికి వచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని, వారిని ఏవిధంగా ఆదుకోవాలనే విషయము గురించి నిధులను ఏ విధంగా ఖర్చు పెట్టాలనే విషయము గురించి చర్చించడానికి ఈబిల్లు వెంటనే అవసరమనే దృష్టితో తీసుకొనిరాబడింది. ప్రధానంగా దీనిని ఏవిధంగా చేయాలనే విషయం గురించి మొట్టమొదట ఒక పాలసీ మేకింగ్ బాడీగా 13 మంది సభ్యులతో ఒక ట్రస్టు బోర్డు ఏర్పాటుచేయడం జరిగింది. ప్రతిదినం కార్యక్రమాలనుపరిశీలించి ప్రతి కార్యక్రమం చక్కగా జరిపించడానికి 5 మంది సభ్యులతో కూడినటువంటి మరొక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు—ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు, 2. దేవాదాయ శాఖకు సంబంధించినటువంటి కమీషనరు, 3. గవర్నమెంటుచేత నామినేట్ చేయబడినటువంటి — అనుభవం కలిగినటువంటి ఒక నాన్ అఫీషియల్, వీరు కాకుండా ఇందులో విశ్వాసం ఉన్నటువంటివారిని ఇద్దరిని సభ్యులుగా ఉంచి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఇక్కడికి వచ్చే యాత్రికులకు కావలసిన సౌకర్యాలు కాని వచ్చిన నిధులు ఏవిధంగా ఖర్చు చేయాలనే విషయం గురించి కాని మిగతా పరిపాలన గురించి కాని అవసరం అయినప్పుడు అక్కడ కావలసిన అధికారులను నియమించడానికి — ఇటువంటి పరిపాలనా విషయాలన్నీ ఆ కమిటీద్వారా జరగడానికి అవకాశం ఉంది వీటి నన్నింటినీ క్లాజువారిగా ఇప్పుడు చర్చించుకుందాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— అధ్యక్షా, నిన్న నేను ఇంగ్లీషులో మాట్లాడిన మేమకు తెలుగు అర్థం కాదని మంత్రిగారు అన్నారు. ఇంగ్లీషు రాని మంత్రిగారు ఇంగ్లీషులో బిల్లు పెట్టారు. తెలుగులో పెట్టలేదు. రూల్సు ప్రకారం తెలుగులో కూడా ఒక కాపీ పెట్టాలి,

శ్రీ పి వి చౌదరి :— తెలుగులో కూడా పెట్టాము. నా తెలుగు వారికి అర్థం కాదని చెప్పాను కాని నాకు ఇంగ్లీషు రాదని మాత్రం నేను చెప్పలేదు. దానిని అర్థం చేసుకోగలిగిన పరిజ్ఞానం నాకు ఉంది. వేసినటువంటి కమిటీ యొక్క పరిధి 3 సంవత్సరాలు ట్రస్టు బోర్డులో ఒక మహిళా సభ్యురాలు ఉంటారు, షెడ్యూల్డు కాస్టుకు సంబంధించినవారు ఒకరు ఉంటారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉంటారు, కమీషనరు ఉంటారు, చైర్మను ఉంటారు వీరు కాకుండా 8 మంది సభ్యులు ఉంటారు. అందులో మన శాసనసభ నుంచి ప్రస్తుతం సిటింగు మెంబర్సుగా ఉన్నటువంటివారు కూడా ముగ్గురు ఉంటారు. ఇది ట్రస్టు బోర్డు అక్కడ కమిటీ ఏర్పాటు జరిగిన తరువాత అక్కడ జరిగే పరిపాలనా వ్యవహారాలన్నీ ఆ కమిటీ చూస్తుంది ప్రభుత్వ గైడ్ లైన్సును అనుసరించి ఈ కార్యక్రమం అంతా జరుగుతుంది. ఇదివరకు ప్రతిసంవత్సరం బడ్జెటు అనేది ఒకసారి నిర్ణయించడానికి ఉండలేదు. ఇప్పుడు ప్రతిసంవత్సరం జనవరి 15 వ తేదీ లోపల తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క బడ్జెటును లేక ఓట్ ఆన్ అకౌంటును, అడిట్ వీటన్నింటిని ఒక పరిమితమైన కాలంలోపల జరిపించాలనే నిర్ణయం కూడా ఈ బిల్లులో ఉంది. వీటినన్నింటిని ఒకసారి పరిశీలన చేసుకొని దీనిని ఏకగ్రీవంగా సభ్యులందరూ ఆమోదిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు క్లాజు వారీగా డిస్కషనుకు తీసుకోవలసిందిగా నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి — అధ్యక్షా, ఎన్నోసార్లు నిన్న. ఈ వేళ ఎందుకు ఈ ఆర్డినెన్సు తేవలసి వచ్చిందని, ఈ ఎండోమెంటు యాక్టు 1966లో పాస్-అయితే 13 సంవత్సరాలు నడిచిన తరువాత 3 వారాలు ఆగకుండా ఆర్డినెన్సు రూపంలో ఇంత ప్రధానమైన బిల్లును ఎందుకు తేవలసి వచ్చిందని అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పలేదు. దానికి కారణం ఏమిటంటే వారి దగ్గర సమాధానం లేదు. దీనివల్ల ఏ కారణాలచేత ఇటువంటి ఆర్డినెన్సు తీసుకొని రావలసి వస్తున్నదో మనకు అర్థం అవుతున్నది. టి.టి.డి. బోర్డు చైర్మన్‌గా అన్నారావు అనే వ్యక్తి ఉండేవారు. వారు మంచివారు, చెడ్డవారు అనే విషయంలోకి నేను పోదలచుకోలేదు. I also do not consider him to be an angel of virtue కొన్ని రాజకీయ కారణాలచేత కక్షగా అతనిని సస్పెండు చేస్తే అతను కోర్టుకు వెళితే కోర్టులో కేసును అధిగమించడానికి మొత్తం యాక్టునే మార్చి ఆర్డినెన్సు తెచ్చే దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. I therefore consider this Bill to have been politically motivated అని నేను ఆరోపిస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైనటువంటి బిల్లు. దీనిలో 51 సెక్షనులు ఉన్నాయి ఇంత పెద్ద బిల్లును ఆర్డినెన్సు రూపంలో తేవడం చాలా

అక్రమం. ఇక ప్రధానమైన బిల్లు విషయంలో హౌసును కన్సల్టు చేయకుండా జాయింటు సెలక్టు కమిటీ క్లాజువైజు కన్సిడరేషను చేయకుండా ఇంత తొందరగా దీనిని హాజిల్ చేయడమనేది ఇంత వరకు ఎప్పుడూ జరుగలేదు. కాబట్టి ఇప్పుడైనా ప్రభుత్వం ప్రిస్టయిజ్ అని అనుకోకుండా జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని మనవిచేస్తున్నాను మేము ఆర్డినెన్సు ప్రొమల్గేట్ చేసాము కనుక ఏవిధంగా అయినా ఇది పాస్ కావాలనేటటువంటి పట్టుదలతో కాకుండా దీనిని జాయింటు సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను. ఈ ఆర్డినెన్సు తొందరలో రాజకీయ కక్షతో చేసారు కనుక It is not even well drafted It has been very illegibly and shabbily drafted మీ డ్రాఫ్టింగు గురించి ఒక మాట చెబుతాను సెక్షను 23, సబ్-సెక్షను 1 చూడండి T. T. D. shall have its own funds. అది చెప్పవలసిన అవసరం ఏమిటి? అది బిల్లులో వ్రాసే భాషా? The corpus of which shall include all the amounts by way of donations, gifts and kanukas. కానుకలకు గిఫ్టులకు వ్యత్యాసం ఏమిటో నాకు లీగల్‌గా కాని మరొకవిధంగా కాని అర్థం కాలేదు. అదే సెక్షను 23 లో సబ్‌సెక్షను 3 లో All moneys belonging to the funds of T T D అంటే పోయింది. ఈ విధంగా The whole bill was hastily and shabbily drafted. కాబట్టి దీనిని జాయింటు సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులో రెండు సంస్థలను ప్రవేశపెట్టారు They have introduced the principle of duality of authority. From now on there will be a diarchy in T T D Board—one is the committee and the other the Board. ఆ కమిటీలో ఎవరు ఉంటారంటే 6 మంది సభ్యులు ఉంటారు. అందులో చైర్మన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కమీషనరు ఉంటారు. ఈ ముగ్గురూ ఎక్స్ అఫీషియోలే మిగతా ఇద్దరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుందట Why cannot these two people be nominated by the Board when there is a Board of 13 people. ఈ కమిటీ అన్ని కార్యక్రమాలు చేసేటప్పుడు ఈ బోర్డు ఎందుకు? దీనికి ఒక సమాధానం చెప్పారు. బోర్డు చాలా పెద్దదిగా ఉంటుంది. It is an unwieldy body, it cannot meet frequently and transact business. Therefore you reduce the number of members on the Board, make it more wieldy and manageable. దానిని అన్‌వీల్డీగా ఉంచి, బోర్డులో 13 మందిని ఉంచి పొలిటికల్ అకామొడేషన్ ఎంప్లాయిమెంటును పరిష్కారం చేసి, దానికి మాత్రం అధికారం లేకుండా ఉంచారు. అందులో బోర్డుకు ఉన్న అధికారాలేమిటి? సంవత్సరానికి ఒకసారి కూర్చుంటే బోర్డు కార్యక్రమం అయిపోతుంది ఒక రోజున కూర్చుని యాన్యువల్ బడ్జెట్టు, యాన్యువల్ ఎడ్మినిస్ట్రేషను రిపోర్టు—రెండూ కన్సిడరేషన్ చేసివేస్తే It need not meet for a second time in the whole year. This Board has been rendered completely impotent, innocuous and irrelevant.

10 20 a. m. తరువాత ఈ ఐదు మంది మేనేజింగు కమిటీలో ఒక లెజిస్లేటరు కూడా లేదు కాబట్టి నేను కోరేదేమిటంటే ఈ మేనేజింగు కమిటీని తీసివేయండి. బోర్డు సభ్యుల సంఖ్య తగ్గించండి. Make it a weildy and workable body

అప్పుడు మన పర్పస్ సర్వ్ అవుతుంది. లేదా ఈ రెండూ ఉండాలి అనేటటు వంటి పట్టింపు మీకు ఉన్నట్లయితే ఈ ఇద్దరు మెంబర్లను అయినా కనీసం బోర్డు ఎన్నుకునేటట్లుగా మీరు పెట్టండి ఆ ఇద్దరిలో కనీసం ఒక లెజిస్లేటరు ఉండాలి ఆ తిరుపతి లోకల్ లెజిస్లేటరు మీ పార్టీ లెజిస్లేటరే టి.టి.డి బోర్డులో అతనికి ఏమీయు లేదు. Local Legislator may be made ex-officio member of the Board atleast, if not of the Managing committee నేను మంత్రిగారికి మనవి చేయడం ఏమిటంటే మేము ఏదో అర్జెన్సీ ఇచ్చాము కాబట్టి తూ చా తప్పకుండా మేము అది పాస్ చేయించుకోవాలి అని కాకుండా ఓపెన్ మైండుతో మా సలహాలు అన్ని సూచనలు అన్ని మీరు ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను ఈ బిల్లుకు ఈ ఆబ్జెక్ట్సు చూసినట్లయితే ఇంతకుముందు ఏ సంస్థలు ఉన్నాయో, విద్యాసంస్థలు గాని, వైద్య సంస్థలుగాని, అవి తప్ప ఇంకా ఏ సంస్థలు సృష్టించేందుకు దీంటో అవకాశం లేదు. ఈ బిల్లు 1966 లో పెట్టినట్లయితే అసలు టి.టి.డి బోర్డు క్రింద ఇన్‌స్టిట్యూషన్సే ఉండేవి కావు, I will draw you attention to Sec. 23 (4) (ii). The maintenance, management and administration of the educational or other institutions specified in the second schedule and the endowments and the properties there of వీటిని మాత్రమే మెంటెయిన్ చేయాలి. వీటిలో ఏ మాత్రం మార్పులు చేయాలి అన్నా, చేర్పులు చేయాలి అన్నా. కూర్పులు చేయాలి అన్నా అన్ని ఏమిటి చేయాలి అంటే Provided that the Government may on a resolution passed by both the Houses of the State Legislature by notification published in the A. P. Gazette alter, add to or omit any of the items in the said schedules క్రొత్తగా ఒక ప్రయిమరీ స్కూలు తెరవాలి అన్నా టి.టి.డి బోర్డు సమ్మతితో, ఈ ఎసెంబ్లీకి ఈ కౌన్సిలులో రిజల్యూషను పాస్ అయి ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో పబ్లిష్ అయి ఆ తరువాతనే ఈ షెడ్యూల్సు మార్చడానికి అవకాశం ఉంటుంది. అంటే ఇప్పటినుంచి ఈ భజనలు తప్ప వేరే కార్యక్రమం టి.టి.డి.కి ఉండదు అన్నమాట. I therefore consider this Bill to be a backward looking Bill.

ఏ మతము యొక్క ఉద్దేశము అయినా ధ్యేయం అయినా మనుషుల యొక్క సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పెంచేందుకు ఉపయోగపడాలి. విద్యావకాశాల్లో వైద్య అవకాశాల్లో లేక ఆర్థిక ప్రతిపత్తి కొరకో సామాన్య న్యాయం కొరకో అక్కరవచ్చే ఏ విషయం కూడా మతానికి సంబంధించే విషయం కాదు అనే ఈ ప్రభుత్వం దృష్టి ఈ ప్రశ్నకు జవాబు యివ్వాలని నేను కోరుతున్నాను. కాబట్టి ఇటువంటి సంస్థలు కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశం ఉండవలె. అందుకని సెక్షన్ 23 లో సబ్ సెక్షన్ 4లో క్లాజు 14 లో ఈ ఎమెండుమెంటుకి మేము ప్రపోజు చేయడం జరిగింది. ప్రభుత్వం చాల లిబరల్‌గా ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం

ఉందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం, కాంగ్రెసు(ఐ) పార్టీ వందకు ఉంటే కూర్చుంటే నిద్రపోతే ఏ రకమైన పెషన్స్ అని చెబుతుంది మరి అర్చకులను నియమించే విషయంలోను ధర్మాచార ధర్మప్రచారక్స్ విషయంలో హరిజనులకు గిరిజనులకు వెనుకబడిన తరగతులకు అవకాశం ఉండాలనా లేదా అని ప్రభుత్వం ఆలోచించవలసిన విషయం హిందూమతం అనేది ఏ ఒక్క జాతికో కులానికో సంబంధించినది కాదు. అన్ని జాతులకు సంబంధించిన విషయం అయినప్పటికి మరి ఈ జాతులకు రిప్రజెంటేషను ఏవిధంగా రావాలి అనే విషయం కూడా ఆలోచించవలసి ఉంది ఈ రిజర్వేషను స్కీము ఈ టి.టి.డి బోర్డు ట్రయినింగు ప్రోగ్రాములో ఎంప్లాయిమెంటు ప్రోసెస్‌లో ఇంటర్‌డ్యూస్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందుకు అనుగుణంగా మేము ఎమెండుమెంట్సు ఇచ్చినాము. ప్రభుత్వము వాటిని పరిశీలించాలని కోరుతున్నాను. అధ్యక్షా, వారు బోర్డులు అపాయింటు చేస్తారు. ముఖ్యమంత్రి మారినప్పుడు లేక ముఖ్యమంత్రి చిత్తము మారినప్పుడు బోర్డు మారిపోవాలా ? బోర్డు తప్పుచేసింది అని మనం అనుకుంటే కమీషనరులో రికమెండేషను తెప్పించుకొని మా క్రింద ఉండే ఐ.ఎ.ఎస్ ఆఫీసర్సు కాబట్టి మేము బోర్డు మార్చేయవచ్చు అని ఇప్పుడు యూనివర్శిటీలో వైస్ ఛాన్సలర్‌ని మార్చాలి అంటే మన ఏక్టులో ఉంది, జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టిన తరువాత ఆ జుడీషియల్ ఎంక్వయిరిలో తప్పు చేశాడని తేలిన తరువాత మార్చడానికి వీలువుంటుంది అదేవిధంగా టి.టి.డి బోర్డుని మార్చాలి అన్నా మేనేజింగు కమిటీని మార్చాలి అన్నా చైర్మన్‌ని మార్చాలి అన్నా కూడా ఒక జుడిషియల్ ఎంక్వయిరీ అయిన తరువాత దాంట్లో తప్పు తేలినతరువాత మాత్రమే అనేందుకు అవకాశం ఉండాలి. ఆ జుడిషియల్ ఎంక్వయిరీ ప్రొవిజన్ కూడా ఉండాలని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు బోర్డు పవర్స్ ఏమి ఉన్నాయి అంటే ఈ రూల్సు క్రింద మేము నిర్ణయిస్తాము అని చెప్పి, 18 మెంబర్ల బోర్డు మీరు సృష్టించి వాటికి ఎటువంటి అధికారం ఉంటుందో వాటి ఫంక్షన్స్ ఏమిటో మీ రూల్సులో చూపిస్తారా ? ఒక చిన్న వైదిక స్కూలుకి ఎయిడ్ కావాలి అంటే అది ఏక్టులో ఉంటుందా? మీరు లిటరేచరు ప్రొడ్యూసు చేయవచ్చునా? లిటరేచరు ఎవరు ప్రొడ్యూసు చేయాలి? ఎటువంటి లిటరేచరు ప్రొడ్యూసు చేయాలి దీనికి ఒక ఎక్స్‌పర్ట్సు కమిటి కావాలి. దీనికి ఏక్టులోనే ఉండాలి, రూల్సులో పెడతారని నమ్మకం లేదు, రూల్సులో ఉంటే కూడా నమ్మకం లేదు. కాబట్టి ఏ లిటరేచరుని ప్రొడ్యూసు చేయాలో దానిని స్క్రూటినైజు చేసేందుకు దానిని ఎప్రూవ్ చేసేందుకు ఒక ఎక్స్‌పర్ట్సు కమిటి దాని కొరకు ఎపాయింటు చేయాలి, దాని కొరకు ఆక్టులోనే ప్రొవిజన్ ఉండాలి. దాని కోరకు మేము ఎమెండుమెంటు ఇవ్వడం జరిగింది మరొక హాస్యాస్పదం అయిన విషయం ఏమిటంటే 18 మెంబర్ల బోర్డుకి కోరం రెండే. 5 మెంబర్ల మేనేజింగు కమిటీకి కోరమ్ రెండే. మిగతా వారికి నోటీసు ఇవ్వవలసిన అవసరం కూడా లేదు, ఇద్దరు కూర్చుని చేసుకోవచ్చు. ఎగ్జిక్యూటివ్ అఫీసరు చేస్తాడు. ఇంత రెడిక్యులస్ ప్రొవిజన్ ఏ బిల్లులో అయినా ఏక్టులో అయినా ఉందా? నేను మంత్రిగారిని తెలవివ్వమని కోరుతున్నాను. 18 మెంబర్ల బోర్డుకి రెండే కోరమూ, ఐదుగురు మెంబర్ల మేనేజింగ్ కమిటీకి రెండే

కోరమా? అసలు ఎందుకు బోర్డు పెట్టుకుంటారు? మీరే ఒక ఎండోమెంట్సు కమిషనరు ఆఫీసు పెట్టుకోవచ్చు కదా టి.టి.డి. బోర్డుకి నడిపించుకోవచ్చు కదా It can be one of the department of the Government ఈ టి.టి.డి. బోర్డుకి ఉన్న అటానమీ ఏమిటి ? కాబట్టి దీంట్లో ఎన్నో మార్పులు తేవలసి ఉన్నది. ఏదో ప్రిస్టేజి అనే మాట కాకుండా అవసరం అయితే మీరు ఆర్డినెన్సును, ఒక లీగల్ డిఫెక్ట్సు ఉంటే, మీరు రేటిఫై చేయించుకోండి కాని let the Bill be referred to Select Committee. మినిస్టరుగారు ఏమి అంటారు అంటే ఈ ఆర్డినెన్సు పాస్ చేసుకుందాము మనం తరువాత అవసరమైనప్పుడు ఎమెండుమెంట్సు తీసుకుంటాము అని అంటున్నారు. మీరు అటువంటి ఎమెండు మెంటులు తేరు. మీకు తోచదు. ఈ బిల్లు ఇదే రూపంలో పాస్ అయినట్లయితే We will have passed a backward-looking Bill, we will have passed a Bill with obnoxious features. Therefore I would request the Minister not to stand on prestige and to view all our suggestions with open-mind.

శ్రీ సి.హెచ్. పరశురాము నాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా, ఇది వరలో ఈ తిరుమలా తిరుపతి దేవస్థానం తాలూకు శాసనము ఏమో వేరొక చట్ట ములో ఒక చిన్న భాగముగా ఒక చాప్టరుగా ఉండేది. తిరుమల తిరుపతి దేవస్థా నానికి ఈ నాడు 80 కోట్ల రూపాయలు బ్యాంకులో ఉన్నది. రోజుకి 20 వేల మంది జనాభా అలాగే దైవదర్శనానికి వస్తున్నారు. మరి ఈ ఎసంబ్లీలోనే ఎన్నో విషయాలు ఎన్నో ఫిర్యాదులు వచ్చి ఉన్నాయి. లడ్డూ గురించి కూడా ఫిర్యాదు ఉన్నది. అక్కడ అర్చకుల గురించి ఫిర్యాదు. అందుచేత ఆ పరిపాలన పటి ష్టంగా ఉండాలి దానికి ఒక ప్రత్యేకత ఉండాలి ఆ ప్రత్యేకతకు తగినటువంటి ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరీని రెడీ చేయడం అనేది ప్రభుత్వం బాధ్యత అని నేను మనవి చేస్తున్నాను. ఇక మిత్రులు జైపాలరెడ్డి ఒక మాట అన్నారు. ఏదో ఈ శాస నాన్ని తెచ్చారు ఇది పొలిటికల్ మోటివేటెడ్ అని. ఆధారాలు లేనటువంటి మాటలు చెప్పడం అనేది వీలైనంత వరకు ఈ ఎసంబ్లీలో తప్పించుకోవాలి అనేది సత్సాంప్రదాయం.

డిప్యూటీ లీడర్ హోదాలో వున్నటువంటి శ్రీ జయపాల్ రెడ్డిగారు ఇక్కడ అలా చెప్పడం అసెంబ్లీ గౌరవానికి కొంచెం లోపమని నేను బాధపడుతున్నాను. ఇకపోతే బిల్లు తాలూకు ప్రొవిజన్స్ ఏమిటి, అవి ఎఫెక్టివ్ ప్రొవిజన్స్ అవునా కాదా అనే విషయం తప్పక చూడవలసివుంది. అంతా కలిపి 40 ప్రొవిజన్స్ వున్నాయి. అచ్చులో వేస్తే 40 పేజీలకంటే మించదు. కాబట్టి సెలక్ట్ కమిటీ అని చెప్పి ఇంకా కొంత కాలం చేయవలసిన అవసరం లేదు. ఇది యాక్టు చేయవలసినటువంటి ఒక ఆర్డినెన్స్. కంపల్సరీగా ఒక ఆర్డినెన్స్‌ను శాసనం చేయాలి. ఆర్డినెన్స్ జారీచేయడమే అర్జెన్సీని తెలియజేస్తుంది కాబట్టి దీనిని ఆలస్యం చేయకుండా తొందరగా శాసనం చేయడం సబబు అని నేను మనవిచేస్తున్నాను. అంతేకాని సెలక్టు కమిటీముందు వుంచి ఆలస్యం చేయవలసిన పని కాదు. ఒక 10-30 a.m.

కమిటీ దానిలో మెంబర్స్. ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు-కాన్సిడెంటల్ ప్రొవిజన్స్ తప్ప మరేమి లేదు. The administration of T.T.D is vested in a Committee consisting of five persons. అయితే ఒక్క విషయం మాత్రం ఇద్దరు అఫిషియల్స్ ముగ్గురు నాన్‌అఫిషియల్స్ అయినప్పుడు సబబైన విషయమే అయితే ఆఫిషియల్స్ హోల్ టైమ్ మెన్ అవుతారు. నాన్ ఆఫిషియల్స్ కారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఫలానా ర్యాంక్ వారే వుండాలని ఈ శాసనంలోనే పెట్టి ప్రభుత్వంవారు తమ చేతులను తామే కట్టేసుకున్నారు. అలా ఎందుకు చేయవలసి వచ్చిందో నాకు తెలియదు జిల్లా కలెక్టరుగా పని చేసినవారు గాని, లేకపోతే జిల్లా కలెక్టరు కేడర్‌లో వుండిన వారు గాని, లేదా అటువంటి యితర సర్వీసెస్‌లో వుండి వారు గాని, మొత్తం మీద సర్వీస్ మెన్ గాని, ఎక్స్ సర్వీస్ మెన్‌గాని, ఇతర త్రా జ్యుడిసియల్ ర్యాంక్‌ను చి గాని, జ్యుడిషియల్ ఆఫీసు హోల్డ్ చేసగలిగిన క్వాలిఫికేషన్స్ వున్న ఇతర నాన్ అఫిషియల్స్‌గాని ఎవరినైనా ద్రా చేయడానికీ-ఆ విషయాన్ని శాసనం లోనే యిరికించివలసిన అవసరం లేదని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు యిలా చేతులు కట్టుకొనవలసిన అగత్యం ఎందుకు వచ్చింది ? క్వాలిఫైడ్ నాన్ అఫిషియల్స్ ఎంతమంది లేరు - Able men more competent. Why do these people get themselves oppressed by the IAS domination only. It is always our grievance that the services are being monopolisedbe all the bigger services are being monopolised by these IAS gentlemen One thing, with all respects to my good friends, I cannot agree that they have the sole monopoly of ability or capacity. There are gentlemen who had occupied the position of Ministers, and leader of opposition and they are also qualified.

లా గ్రాడ్యుయేట్స్ వున్నారు. జడ్జెస్ పోస్టులలో వుండవలసినటువంటి వారు వున్నారు. వారే కాకుండా ఎండోమెంట్స్ సర్వీసులో వున్న ఆఫీసర్సు కూడా వున్నారు. వాళ్ల జీవితకాలం అందులోనే గడచిపోతుంది వాళ్ళలోకూడా క్వాలిఫైడ్ పర్సన్స్ వుండవచ్చు. వాళ్ళకుకూడా ఎంబిషన్స్ అండ్ ఏస్పిరేషన్ వుంది. ఏఫిషియంట్ పర్సన్స్ వున్నారు. ఒక్కసారి ఈ ప్రొవిజన్స్‌లోనే వాళ్ళను నిరాశపరుస్తే వాళ్ళు సర్వీస్‌కూడా ఉత్సాహంగా చేయలేరు: చేయడానికి అవకాశంకూడా లేదు. అందుచేత ఈ విషయాన్ని పునరాలోచించి ఫలానా ర్యాంక్ ఆఫీసరు అన్న విషయాన్ని అందులోనుంచి తీసివేయాలని మనవి చేస్తున్నాను.

ఇక రిమువల్ గురించి ప్రొవిజన్ పెట్టుకున్నారు. ఇంతకాలం అది ఒక ఎటానమస్ బాడీగా వుండడంవల్ల ఎడ్మినిస్ట్రేషన్ అంతబాగాలేదు. ఎందుకంటే కొన్నిచోట్ల మణులు కిరీటాలు పోయాయి. దొంగలెత్తుకుపోయారు అంటే ఆ దొంగలెవరో చెప్పలేని పరిస్థితి వుంది. దేవుణ్ణి కూడా తినివేసే మహానుభావులు లేకపోలేదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రభుత్వం మీద కూడా ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. ఆరోపణలు వున్నాయి కాబట్టి రిమువల్‌కు స్కోప్ వుండాలంటే ఈ ప్రభుత్వాన్ని తీసివేయడానికి కూడా ఏదైనా స్కోప్ వుందా అని వారిని అడుగుతున్నాను.

Sri Ch. Parasurama Naidu :-It is a deliberate obstruction.

Sri S. Jaipal Reddy .-It is the art of oposition.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—అట్లాంటి దేవాలయ ఆస్తులు కాపాడడానికి ఇందులో ఏర్పాట్లు లేవు. అవసరం అయితే ఇటువంటి విషయాలలో క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పవర్స్ ఇవ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. కోటానుకోట్ల విలువ చేసే జువ్వెలరీ ఉత్సవం రోజున మాత్రమే దేవునికి తగిలించి మిగతా రోజుల్లో ఎక్కడో ఖజానాలో పెట్టడం, ఆ ఖజానా వాడు ఎవడో పట్టుకుపోవడం, దానికి దిక్కూమొక్కూ లేక ఇన్వెస్టిగేషన్స్ లేకుండా వున్నటువంటి సంఘటనలు వున్నాయి. మొత్తం మినిస్టర్ గారు ఆలోచించి ఈ బిల్లును తీసుకువచ్చారు. మొత్తం మీద ఈ బిల్లు బాగానే వుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి:—అధ్యక్షా మహాశయా! ఇంతకుముందే చెప్పినట్లు ఇది ఆర్డినెన్స్ ద్వారా తేవడాన్ని మేము గర్హిస్తున్నాం. దీనిని ఆర్డినెన్స్‌గా తీసుకు వచ్చే తొందర ఏముండిందో మంత్రిగారు చెప్పలేదు; ఎక్స్‌ప్లనేటరీ నోట్ కూడా యివ్వలేదు. దీనిని తేవడానికి ముందే ఎక్స్‌ప్లనేటరీ నోట్ ఇచ్చివుంటే బాగుండేది. ప్రజలకు అర్థం అయ్యేది. ఒక బిల్లు విషయం మనం ఇక్కడ శాసనసభలో చర్చిస్తామంటే అది ప్రజలకు అర్థం కావాలి. ప్రజాప్రతినిధులుగా మేము యిక్కడ చర్చ జరుపుతాము కాని మంత్రిగారికి అర్థం కావడానికి లేక బిల్లు వ్రాసిన ఆఫీసరుగారికి అర్థం కావడానికో కాదు. ఇది కేవలం ముగ్గురికి సంబంధించిన విషయం కాదు. ప్రజోపయోగం కొరకు మనం యిక్కడ చర్చిస్తాం. అది వీలు లేకుండా చేసారు మంత్రిగారు. దీనిలో ఒక బోర్డు, ఒక మేనేజింగ్ కమిటీ వుంది. ఎవరు ఉండాలి? అక్కడ 30 కోట్లు ఆదాయంవుంది కాబట్టి దానిని ఎట్లా గుటకాయస్వాహా చేయాలనే దానికోసం ఈ బిల్లులు యాక్టు పెట్టుకున్నారు. ఇదంతా మాకు తెలుసు. అక్కడ ఇదివరకు వున్నటువంటి చైర్మన్ సస్పెండు అయ్యాడు. అక్కడవున్న డబ్బు మీదే ప్రేమాభిమానాలు కాని ప్రజల మీద మాత్రం కాదు. ఈ డబ్బును మంత్రులుగా వుండి, చీఫ్ మినిష్టర్ గా వుండే వారి ప్రయోజనాలకు ఎట్లా వాడుకోవాలి అని ఈ బోర్డులు, కమిటీలు యివి నిర్మాణం చేయడం జరుగుతున్నది. ఇదివరకు బోర్డు వుండెను. అన్యాయం జరిగేది. తమ తాబేదార్లను, అనుకూలురకు ఒత్తే కొందరిని బోర్డు మెంబర్స్‌గా వేసుకొని డబ్బులు దుర్వినియోగం చేస్తూ వచ్చారు. అప్పుడప్పుడు రెబెల్ చేస్తారు. ఎమ్. ఎల్. ఎస్ ఆఫీసర్స్ కమిటీ వేశారు. అధికారాలన్నీ ఆఫీసర్సుకు ఇచ్చారు. కమిషనర్. ఎక్కడ చీఫ్ మినిష్టర్ ఎవరిని అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆయన కమిషనర్.

ఆ కమిషనర్ ఈ కమిటీ ఉద్యోగులు. బోర్డుకు అధికారాలు లేవు. కమిటికి అధికారాలులేవు అన్ని అధికారాలు కమిషనర్ కు యిచ్చకొన్నారు కమిషనర్ బోర్డు డబ్బులు యిక్కడ ఎట్లా వస్తాయనే ఆలోచనతోనే కమిటీలు పెట్టుకోవడం జరిగింది. దీనిలో ఆర్డినెన్సు అనవసరం బిల్లు అనవసరం, అర్చకుల విషయం వున్నది. హిందూ ధర్మం పుట్టినప్పటి నుంచి యిప్పటిదాకా వున్నది, దీనిలో కొత్తగా వ్రాయడం జరగలేదు. ఈ ఆబ్జక్టులో ఘనంగా చెప్పుకున్నారు. "Relief of poverty or distress', advancement of any other object of utility or welfare to the general public ..

ఇది యింకా బాగా వున్నది. హిందూ ధర్మం తెలుగు ధర్మం, వైదిక ధర్మం పెట్టా , డిఫినిషన్స్‌లో రిలీఫ్ ఆఫ్ పావర్టి అండ్ డిస్ట్రెస్ అన్నారు, పావర్టి ముస్లిమ్స్‌లో వుంటుంది, క్రిస్టియన్స్‌లో వుంటుంది, అన్ని కులాలలో పావర్టి వున్నది అన్ని కులాలకు తిరుపతిదేవస్థానం డబ్బు పెడతాము అనే వీలు లేదని క్రింద వ్రాశారు, వ్వయిట్ కాంట్రిడిక్టరి. ఇది తొందరగా అవసరంలేదు. మొదట ఒక సెక్షన్‌లో హిల్స్ ఉన్న ప్రాపర్టి అంతా ఎక్జిక్యూటీ ఆఫీసర్స్ దేవస్థానానికి, మంత్రులకు సంబంధించినది అని వ్రాసుకొన్నారు హిల్స్ గ్రామ పంచాయితిగా డిక్లేరు చేస్తున్నాము అని ఒక సెక్షన్ వ్రాశారు, గ్రామ పంచాయితికి అక్కడ ఉండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు రోజూ తన్నులాట పెట్టారు. గోడ కట్టాలంటే నాపర్మిషన్ లేదే కట్టవద్దని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంటారు నాన్ అధికారంలోనిది కట్టవద్దు అని గ్రామ పంచాయితి అంటారు డియార్కి ఒకవిధంగా లేదు డ్యూయల్ సిస్టమ్. అక్కడ గ్రామ పంచాయతికి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు రోజూ తన్నులాట పెట్టారు కమిటీ, బోర్డు మన అసెంబ్లిలో మెంబర్స్ కూర్చున్నట్లు సంవత్సరానికి ఒకసారి కూర్చుని పోయే బోర్డు గాని దానిలో ఏమీ లేదు. ముగ్గురు ఎమ్. ఎల్. ఏస్ అని వ్రాశారు దీనిలో మనం ఖుణ్ణంగా వ్రాసుకోవాలి 13 మందిలో ఆరుగురు అప్పొజిషన్ వారు ఉండాలి. అంటే దానిలో కడమ వారు ఆఫీసర్స్ ఉంటే ఏమి అవుతుంది. 20 కోట్ల రూపాయలలో దుర్వినియోగం జరిగితే ఆపడానికి ఆస్కారం ఉంటుందేమో గాని డబ్బు దుర్వినియోగం కాకుండా ఒక క్లాజ్ పెట్టలేదు. నేను మంత్రిగారితో మనవి చేసేది దీనిని బాగా ఖుణ్ణంగా చర్చించవలసిన అవసరం వున్నది. దీనిని సెలక్ట్ కమిటికి రిఫర్ చేసి ఈ ఆఫీసర్స్‌కు ఎన్ని అధికారాలు ఉండాలో మేనేజింగ్ కమిటికి ఎన్ని అధికారాలు ఉండాలో గ్రామ పంచాయితికి ఏమి ఉండాలో, తిరుపతి బోర్డుకు ఏమి ప్రాపర్టి ఉండాలో ఆలోచించి చేయాలి. ఇవన్ని అనాలోచితంగా చేసినట్లయితే ఒకడు కోర్టుకు పోతే ఈ బిల్లు అంతా నష్టపడిపోతుంది. అంతా అనాలోచితంగా ఈ బిల్లు తయారు చేయడం జరిగింది అని మనవి చేస్తున్నాను. మంత్రిగారిని ఖర్చు చేయకుండా ఆపామా, తిరుపతి దేవస్థానంలో ఉండే డబ్బు అంతా స్వయంగా వాడుకున్నా మిమ్ములను ఆపడం లేదు. ఇంత త్వరగా పెట్టుకోకుండా సెలక్ట్ కమిటికి దీనిని రిఫర్ చేయండి. మంత్రిగారు సమాధానం చెప్పారు ఇంత పెద్ద అసెంబ్లి చర్చించాక సెలక్ట్ కమిటికి యింతకన్న పెద

ఔన్నియన్స్ ఉంటాయా అన్నారు. చాల అనాలోచితంగా అన్నారు. పెద్ద పెద్ద ప్రాబ్లెమ్స్ లాండ్ రిఫారమ్ వంటివి సెలక్ట్ కమిటీకి పంపుకోవడం జరిగింది. తొందర పడక మంచిగా ఎనాక్టుమెంట్స్ చేస్తాము. దానికి వచ్చినది ఏమిటి? మిమ్మల్నలను ఏమి చేస్తున్నారని? Annarao is the creation of the then Chief Minister మేము కాదనడం లేదు.

శ్రీ పి. వి. చౌదరి :—అన్నారావుగారు నాకు చాల ఆత్మీయులు. వారు ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు అక్కడ పాలక సభ్యులలో ఒకరుగా ఉన్నాను. చాల ఆత్మీయుడు. అందులో వ్యతిరేకత ఏమి లేదని మనవి చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—It is not an allegation against the Minister. It is an allegation against the Government

Sri P. V. Chowdary :—Minister is also one of the members.

Sri S. Jaipal Reddy :-Minister is a part of the Government and not the whole of the Government.

శ్రీ పి జనార్ధనరెడ్డి : — మీకు తెలుసు ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గం ఉండదు. మంత్రులు ఉంటారు. ఒక్కడే ముఖ్యమంత్రి, ఇప్పటి నుంచి కాదు. మొదటి నుంచి చూడండి సాంప్రదాయం ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గం ఉండదు. ఒక్కడే ముఖ్యమంత్రి ఈ బిల్లు మీవల్ల వచ్చినది? ఈ బిల్లు ఎందుకు వచ్చినదో మాకు తెలుసు. దానికి బాహాటంగా చర్చ అవసరం లేదు. దీనిని యిమీడియేట్‌గా సెలక్టు కమిటీకి రిఫర్ చేయండి. వైదికులు, అర్చకులు, సనాతనిస్ట్స్, యింకా ఎవరిని అయినా సరే వారందరిని యిన్‌క్లూడ్ చేసి బ్రాడ్ బేస్‌డ్‌గా ఆలోచించి మంచిగా ఈ బిల్లును తేవాలని, యిమీడియేట్‌గా సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా. మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టక ముందు ఎందుకు ఆర్డినెన్స్ యిచ్చినది, దాని యొక్క బాగోగులు గురించి ప్రస్తావించారు. శాసనసభ అప్పుడు సెషన్‌లో లేనందువల్ల దీనిని ఆర్డినెన్స్ రూపేణా తీసుకొని వచ్చారు ఇప్పుడు ఈ బిల్లును సమగ్రంగా చర్చించుకుంటు న్నాము. దీనిలో చాల విప్లవాత్మకమైన చర్యలు వున్నాయని మనవి చేస్తు న్నాను. టు ఎపెక్స్ బాడీస్ పెట్టాలని అనుకొన్నారు. పాలసీ మేకింగ్ బాడీ దానిలో 18 మంది ఉంటారు. వారు పరిపాలన వ్యవస్థను, ఆ పరిపాలనాయం త్రాగాన్ని, దిన దిన అడ్మినిస్ట్రేషన్ యాస్పెక్ట్‌కు వారు చూస్తారు. కాబట్టి ఇది చాల బాగానే వున్నదని మనవి చేస్తున్నాను. జైపాల్‌రెడ్డిగారు చెప్పినట్లు లోకల్ రిప్రజెంటేషన్ కూడ దీనిలో ఉంటే బాగాఉంటుందని మనవి చేస్తున్నాను. ఒక శాసన సభ్యుడుగాని, మునిసిపల్ చైర్మన్‌గాని, ఇతలాదిమంది చేత ఎన్నుకో బడిన వాడు, తిరుమలై ఏరియా తిరుపతి నియోజకవర్గంలో వున్నది. కాబట్టి ఆ సమస్యల గురించి దృష్టికి తీసుకవచ్చే దానికి వారు ఉంటే ఎంతో బాగా ఉంటుంది ఈ రెవల్యూషనరీ యాస్పెక్ట్ క్రింద ఈ బిల్లు తీసుకురావడంతో

రెడ్ టేపిజమ్‌ను ఎంతయినా కర్బ్ చేస్తుందని మనవి చేస్తున్నాను. The Board of T. T. D. has passed a unanimous resolution for donating 27 lakhs for Cancer Therapy in S. V. R. R. Hospital. రిజల్యూషన్ యునానిమస్‌గా పాస్ చేశారు. According to the Religious Endowments Act, an Executive Officer is lesser Officer than the Commissioner of Endowments. ఆయన దానిని పంపించడం, కమీషనర్ ఆఫ్ ఎండోమెంట్స్ దానిని స్ట్రయిక్ డౌన్ చేయడం It is a non-religious activity and temple money should not be spent for it అని చెప్పి అడ్డు తగిలి చడం అని చెప్పి దానికి అడ్డు తగలడం జరిగింది. అది రిలీజ్ కావడానికి మూడు నాలుగేళ్ళు పట్టింది. అందుకని—

10.50 a. m. "The Commissioner of Endowments is an Ex-Officio Member and the Executive Officer is also an ex-officio member along with the Chairman and other members. వీళ్ళు తుర్ణంగా ఒక డెసిషన్ తీసుకుంటే వెంటనే దానిని అమలు జరపడానికి అవకాశం వుంటుంది తద్వారా యీ రెడ్ టేపిజాన్ని ఎట్లానయినా పోగొట్టవచ్చుననే భావంతో దీనిని తీసుకువచ్చారని మనవి చేస్తున్నాను చైర్మన్‌ను టువంటి వారిని పెట్టాలి? అన్ ఇంపీజబుల్ ఇంటిగ్రిటీ వున్న వారిని—they could have marked in some field of activity అధ్యక్షా, నేను చెప్పేదేమంటే, వారు చైర్మన్‌గా వుంటూ ఎక్స్ అఫిషియో కెపాసిటీలో ఎన్నో ఇన్‌స్టిట్యూషన్స్‌పై ఆయన వ్యవహారం చేయగలిగిన వ్యక్తిగా వుండాలి. కాబట్టి కొంచెం ఇంగ్లీషు, ఇతర భాషలు తెలిసిన వారై వుండాలి ఈ దేవస్థానం ధనాన్ని సరిగా వినియోగం చేసే సామర్థ్యం గలవారు కావాలి యావద్భారతం నుంచి కానుకలు వస్తాయి కాబట్టి ప్రజల సంక్షేమం కూడా దృష్టిలో పెట్టుకని వినియోగించేవారు కావాలి రెలిజియస్ యాక్టివిటీస్, నాన్-రెలిజియస్ యాక్టివిటీస్ అని డిమార్కేట్ చేయడమంటే—తిరుపతిలో హాస్పిటల్‌ను అభివృద్ధి పరచాలి, సర్వీస్ టు హ్యూమానిటీ యీజ్ సర్వీస్ టు గాడ్ కాబట్టి, యాత్రికులెవరయినా జబ్బు పడితే వారిని అక్కడకు తీసుకువెళ్ళి, సరియైన ట్రీట్‌మెంట్ యివ్వాలంటే కూడా అక్కడ సరియైన హాస్పిటల్ వుండాలి... వేద పారాయణం కొరకే ఆలోచించాలి. శిల్ప సంపద గురించే ఆలోచించాలి అనేగాక ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూడా ఆలోచించ వలసి వున్నది. మానవ సేవా తత్పరతతో యీ కార్యక్రమం చేయడానికి యీ డబ్బు వినియోగించాలి ఇవన్నీ చాలా బాగా వున్నాయి, అయితే యిందులో కొన్ని లోపాలు కూడా వున్నాయి. ఒకటి — ఇంతకుముందు యూనివర్సిటీకి సాలీనా ఏడు లక్షలు యిస్తున్నారు ఇప్పుడు దానిని స్లయిస్ చేసి, రెండున్నర లక్షలకు తగ్గించారు చాప్టర్-4 చూడండి. "T.T.D. shall every year out of its funds set apart a sum of not less than Rs. 2 and a half lakhs towards the maintenance of Sri Venkateswara University". అంతకు ముందు 7 లక్షలు వున్న దానిని పది లక్షలు చేశారు. పది లక్షల నుండి 2.5 కి తగ్గించడటమంటే యూనివర్సిటీలో చైర్‌ను ఏర్పాటు చేయడానికి కూడా

యీ మొత్తం చాలదు ప్రతి సంవత్సరం యీ దేవస్థానానికి 16 కోట్ల వరకు ఆదాయం వస్తున్నది. దీనితో తిరుపతి యూనివర్శిటీని అభివృద్ధి పరచాలి.

తరువాత, ఇందులో శ్రీ వెంకటేశ్వర శిష్టాచార విద్యా సమితి అన్నారు. వేదపారాయణం కొరకు, వేద పాఠశాలల కొరకు యీ డబ్బు వినియోగించ వచ్చునన్నారు. అది బాగుంది గాని యూనివర్శిటీకి యిచ్చే మొత్తాన్ని మాత్రం తప్పక పెంచాలి. కనీసం 15-20 లక్షలయినా యూనివర్శిటీకి యివ్వాలని నేను మనవిజేస్తున్నాను. అలాగే, కామన్ గుడ్ ఫండ్ నొకటి రూపొందించుకున్నారు. దీనివలన ఎక్కువ అన్యో ఇంటరెస్టుతో ఏమి పనులు చేయడానికి వీలుగా వుంటుందో కూడ ఆలోచించాలి ఉదాహరణకు — తిరుచానూరు నుంచి రేణిగుంటకు ఆ మధ్య ఒక రోడ్డు వేయడానికి దేవస్థానం వారిని తిరుచానూరు పంచాయతీవారు 25 వేలు యివ్వమని అడిగితే దానిని ఇవ్వకుండా, అట్లాగే పెట్టేశారు. ఇప్పుడు ఆ రోడ్డు పిడబ్ల్యుడి అండ్ బి వారికి శాంక్షన్ అయిన తరువాత బాగుపడింది ఎన్నో ఏళ్లు యిటువంటి మంచి పనులకు డబ్బు శాంక్షన్ చేయకుండా వూరుకోవడంవలన ప్రజలకు ప్రయోజనం వచ్చే యిటువంటి మంచి పనులు జరగకుండా వుండిపోతున్నవి. పుష్కరిణిని క్లీన్ చెయ్యడం, పరిశుభ్రమైన వాతావరణంలో యీ వ్యవహారమంతా జరగడానికి, కోట్లకొద్ది యాత్రికులు వస్తూవుంటారు కాబట్టి, వారికి తిరుపతిలో అనేక సౌకర్యాలు కల్పించాలి.

కొంతమంది మిత్రులు సివిక్ కమిటీ గురించి చెప్పారు. తిరుమలై హిల్స్‌కు సంబంధించి సెపరేట్ పంచాయతీ చేస్తే బాగుంటుందని ఆ ప్రజలు చెబుతున్నారు. అక్కడకు వచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను ఎగ్జిక్యూటివ్ అథారిటీగా పెట్టుకున్నారు. ఎలక్టెడ్ ప్రెసిడెంట్ ఎవరూ లేరు. 9 వేల మంది వోటర్లు వున్నారు, 15 వేల మంది జనాభా వున్నారు. అటువంటప్పుడు యీ సివిక్ కమిటీని అయినా పెట్టి, వారు వ్యవహారం చేస్తే బాగుంటుందని అంటే, దానికి లోకల్‌గా కొన్ని ఇబ్బందులు వస్తాయి వారందరూ కూడా టెంపుల్ అంతా మా ఆవరణలో వున్నది, మాకు టాక్సు కట్టాలని అంటారు, తద్వార భేదాభిప్రాయాలు వస్తాయని అది చేస్తే బాగుంటుందని చెప్పారు. నిజమే, యిబ్బందులు రావచ్చు, ఎప్పుడూ వీళ్ళు గుడికి వచ్చే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు, దేవస్థానం అధికారులకు యిబ్బంది కలిగిస్తారేమోననే భావంతో వుంటే ఎట్లా? సామరస్యంగా నడిచే విధంగా, యీ కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని, దీనిని గురించి ఆలోచించాలని నేను కోరుతున్నాను.

ఇక పోతే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ వుంటారు, సెలక్షన్ గ్రేడ్ గలిగిన ఒక జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను పెట్టారు. విధుల నిర్వహణలో వీరిద్దరికి కొంత తారుమారు అయ్యే పరిస్థితి వుంటుందని కాబట్టి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఒకరు వుంటూ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను యింకా కొంతమందిని పెట్టి వ్యవహారం నడిపిస్తే బాగుంటుంది.

ఇంతకుముందు వున్న బోర్డును రద్దు చేసి ఒక అధికారిని దీనికి చైర్మన్‌గా పెట్టడం, దీనిపై కూడా కొంత వాదోపవాదాలు జరిగినవి. రెవిన్యూ సెక్రెటరీగా వుండేవారు దీనికి చైర్మన్‌గా వుంటే, రెవిన్యూ ఎఫెయిర్స్‌కు సంబంధించినవి వస్తే వారు ఎపలేట్ అథారిటీగా వారే దీనిపై నిర్ణయం తీసుకుంటే బాగుండదని చెబుతున్నారు. ఇది ఆలోచించవలసిన విషయమే. ఈ అఫిషియల్ బాడీకి బదులు నానఫిషియల్ బాడీని వేసి యీ సంస్థను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తోడ్పడితే బాగుంటుంది. దీనిని మెరుగుపరచడానికి అన్నివిధాల సహకరిస్తూ కృషి చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-00 a m

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ దేవస్థానం ప్రాముఖ్యత గురించి ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో చెప్పారు. ప్రతి రోజు 15-20 వేల మంది యాత్రికులు అక్కడకు వస్తున్నారు. సంవత్సరానికి 14 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఇప్పటికే బాంకులలో ఉన్న నిల్వలు, ఇతర ఆస్థులు 30 కోట్లవరకు ఉంటాయి. ఇది ఒక పెద్ద సంస్థ. దీనికి సమగ్రమైన బిల్లు రావలసిన అవసరం ఉంది. ఇది ఒక అంతవరకు బాగానే ఉంది. ఈ సందర్భంగా జనరల్‌గా కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. మనం నివసిస్తున్నది శాస్త్ర యుగం. అనేక విషయాలు అంతకు ముందుకు మానవ జాతి తెలుసుకుని బైటకు వచ్చి వెనుక ఉన్న మూఢ విశ్వాసాలు పోయి వాస్తవ పరిజ్ఞానం అందజేయబడుతున్న యుగం. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం తీసుకున్న ఏచర్య ఇప్పటికి మూఢ విశ్వాసాలను మరింత పెంచే చర్యగా ఉండకూడదు. తగ్గించేట్టు ఉండాలి. ఈ బిల్లు చూస్తే దానికి భిన్నంగా ఉంది. వెనుకటి కాలంలో ఏమైనా అర్థం చేసుకోగలుగుతాయి కాని ఇప్పుడు కాదు మూఢ విశ్వాసాలను పెంచవలసిన అవసరం రెండు రకాలుగా ఉందని చెబుతూ వచ్చారు. పీడిత వర్గాల దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయకుండా ఉపయోగపడుతుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. అందుచేత మూఢ విశ్వాసాలు పెంచాలని అను ని పెంచారు. ఈ రోజులలో ఇది మంచిదికాదు. ఉదాహరణకు క్లాజు 24, ఇందులో హిందూ ధర్మ రక్షణ సంస్థ అని ప్రత్యేకంగా పెడుతున్నారు. వేదం ప్రచారం చేసుకోవచ్చు. దేవుని మీద జనానికి నమ్మకం ఉన్నంతకాలం ఆ నమ్మకాన్ని గాయపరచవలసిన పని లేదు. చేయవచ్చును. ఐతే మనది సెక్యులర్ స్టేటు అంటున్నాము. భిన్న మతాల వారు నివసిస్తున్న ఈ దేశంలో శాసన సభనుంచి తయారయే బిల్లులో ఒక క్లాజులో హిందూ ధర్మ రక్షణ సంస్థ అని పెట్టడం ఒక రకంగా మనంతట మనమే మత తత్వం రెచ్చగొట్టడానికి మూఢ విశ్వాసాలు పెంచడానికి దోహదకారి అవుతుందని మనవిచేస్తున్నాను. పరిపాలనా వ్యవహారాలలోనికి వచ్చేసరికి బోర్డు, కమిటీ అని రెండు వేర్వేరుగా ఉన్నాయి. ఈ రెండు దొంతరలు అనవసరం. ఒకే బోర్డు ఉంటే సరిపోతుందని బలంగా అభిప్రాయపడుతున్నాము. చేర్మనుగా ఎవరు ఉండాలనే విషయంలో రాజకీయ నిరుద్యోగులకు పునరావాసం కల్పించే సంస్థగా టిటిడి ఉండకూడదని మా బలమైన అభిప్రాయం. చేర్మన్ బైటవారు కాకుండా కమిషనరే చేర్మన్‌గా ఉంటే సరిపో

తుంది. అక్కడ ప్రభుత్వ ఉద్యోగులు కలెక్టరు రాంకు వారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఉంటున్నారు. జాయంటు కలెక్టరు రాంకు వారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఉంటున్నారు. ఇంత సమర్థులైన ఆఫీసర్లు ఉంటున్నప్పుడు బైటవారు చేర్మన్‌గా అవసరం లేదు. డబ్బు దుర్వినియోగం కాకుండా ఉండడానికి రాజకీయాలు ఇందులో ప్రవేశించకుండా ఉండడానికి మిస్‌అప్రాప్రియేషను చేసేవారిని రక్షించకుండా ఉండడానికి కమీషనరు ఛైర్మనుగా ఉంటే సరిపోతుంది. క్లాజు 4 లో ఇందులో ఎవరెవరికి సభ్యత్వం వుండదనేది చెప్పారు. ఇందులో ఎస్సీలకు స్త్రీలకు సభ్యత్వ ఇచ్చారు కాని కుడిచేత్తో ఇచ్చి ఎడమచేత్తో లాక్కున్నట్లు చేశారు. శాసన సభ్యులు హరిజన్ లయినవారుకాని స్త్రీలుకాని ఇందులో సభ్యులుగా ఉన్నట్లయితే రిజర్వ్ చేయబడిన స్థానాలలో మరల చేయవలసిన అవసరంలేదని అన్నారు. అంటే సవరణలో స్త్రీలకు హరిజనులకు రిజర్వేషను లేకుండా చేస్తున్నారు. హరిజనులకు స్త్రీలకు మాత్రమే కాకుండా గిరిజనులకు కూడా రిజర్వేషను ఉండాలి. శాసనసభ్యుల నుంచి తీసుకోదలచినవారైనప్పటికి హరిజనుడైనా స్త్రీ అయినా గిరిజనుడైనా దానితో నిమిత్తం లేకుండా రిజర్వేషను ప్రాతిపదిక పైన వారికి రావలసిన స్థానాలకు భంగం వుండకూడదు. పీపుల్స్ రిప్రెజెంటేషను చట్టం ప్రకారము హరిజనుడు జనరల్ సీటుకు వచ్చినప్పటికి రిజర్వుడు సీటుకు రాకుండా పోదు. విద్యా సంస్థలలో కూడా హరిజనుడు జనరల్ సీటుకు వస్తే రిజర్వు చేసిన కోటాలో తగ్గించవలసిన పనిలేదు. ఇక్కడ కూడా అదే సూత్రం వర్తింపచేయాలి. లెజిస్లేచరు నుంచి తీసుకునే ఐదుగురిలో నలుగురిని శాసనసభ నుంచి ఒకరిని కౌన్సిలు నుంచి తీసుకోవాలని చెప్పారు. దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఎన్నుకునేట్లు చేసినట్లయితే ప్రతిపక్షాల నుంచి ఒకరైనా అక్కడకు వెళ్ళడానికి జరిగే దుర్వినియోగం కొంతఅయినా అరికట్టడానికి అవకాశం వుంటుంది. కనుక ప్రపోర్షనల్ రిప్రెజెంటేషను ప్రకారం శాసనసభ నుంచి నలుగురిని కౌన్సిలు నుండి ఒకరిని ఎన్నుకోవలసిన అవసరం వుంది. క్లాజు 23 లో దీనికి సంబంధించిన డబ్బును ఏ విధంగా ఉపయోగించాలో చెప్పారు. మారుతున్న కాలంలో రాష్ట్రఅభివృద్ధి కార్యక్రమాలకు చాలా డబ్బు అవసరం వున్న దృష్ట్యా ఈ నిధులను పరిశ్రమలకు విద్యా వైద్యసంస్థలకు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేయవలసి ఉంది. కమిటీ నిర్ణయించినప్పటికి ప్రభుత్వం స్పెషల్ ఆర్డర్సు ప్రకారం చేసినప్పటికి ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి అవకాశము వుండాలని కోరుతున్నాను. మెంబర్లను ఎన్నుకోడంలో కాని ఆఫీసర్లను అప్పాయింట్ చేయడంలో కాని వారు హిందూమతం ప్రొఫెస్ చెసేవారై ఉండాలని పెట్టారు. హిందూమతానికి వ్యతిరేకంగా వుండేవారు కాకూడదంటే అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు జైపాల్‌రెడ్డిగారు దేవునిపై తనకు నమ్మకం లేదన్నారు. జనార్దనరెడ్డిగారు కూడా ఎంతవరకు నాస్తికులో తెలియదు. నేను మాత్రం సంపూర్ణమైన నాస్తికుణ్ణి. మాలాంటివారు ఎన్నిక కావడానికి వీలులేదంటే ఎట్లా? అట్లాగే అక్కడి అప్పాయింట్ చేసిన ఆఫీసర్లు హిందూమతానికి చెందాలని ఉంది. హిందూమతానికి ప్రచారం చేసేవారై ఉండాలి వారు.

Mr. Deputy Speaker:— It does not apply in the case of members.

శ్రీ ఎం. ఓంకార్ :—మెంబర్లకు ఆఫీసర్లకు కూడా వుంది. తమరు అనుమతి ఇస్తే చదివి వినిపిస్తాను. దేవుని పేర మోసం చేయకుండా ఉండడం ఎట్లా అనేది మేము చూడవలసి ఉంది. "The persons appointed as members under section 1 shall be persons professing Hindu religion" అని వుంది. ఇది క్లాజు 4 లో ఉంది. అటువంటప్పుడు ఒక పని చేయవచ్చు— "Members shall not be persons professing anti-Hindu religion". అని అంటే అర్థం చేసుకోవచ్చును. సభ్యులు అధికారులు ఎవరినయినా వేయవచ్చు క్లాజు 21 క్రింద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు ఎక్స్‌ట్రార్డినరీ పవర్సు ఇచ్చారు. ఇది దుర్వినియోగానికి దారి తీసే క్లాజు. కమిటీ ప్రత్యేకమైన పవర్సును ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు డెలిగేటు చేయవచ్చు దానిని ఆధారంగా ఆయన వేయవచ్చు. కమిటీ అప్రూవల్ ప్రతి దానికి ఉండాలి ఏదైనా ఆయన చేసినప్పుడు కమిటీకి ఆయన తెలియచేయాలని అన్నారు. అప్రూవల్ కావాలని కూడా లేదు. రాజకీయ సంక్షోభాలు వచ్చినప్పుడు రాజకీయమైన పక్షపాత దృష్టితో ఒక ప్రత్యేకమైన అధికారిని అక్కడ పెట్టినప్పుడు ధనం దుర్వినియోగం చేయడానికి ఈ క్లాజు ఉపయోగపడుతుంది. అటువంటి ఎక్స్‌ట్రార్డినరీ పవర్సు అక్కరలేదు. కమిటీ ఇచ్చిన పవర్సును బట్టి ఆయన చేసేట్లు ఉండాలి. ఆయన చేసిన పని వచ్చే సమావేశంలో కమిటీ ఆమోదం పొందేట్లు ఉండాలి. టి. టి. డి. కి సంబంధించిన ఖర్చులు పదులు, వందలలో కాక లక్షలలో ఉంటుంది. జనరల్ విషయాలు చెప్పాలంటే ప్రయాణీకులకు భద్రత తగ్గిపోతున్నది. దొంగతనాలు దౌర్జన్యాలు ఎక్కువై పోతున్నాయి. స్త్రీలపై మానభంగాలు ఎక్కువ అవుతున్నాయి. హత్యలు అవుతున్నాయి. ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది. టిటిడి జూదగాళ్ళకు కేంద్రమైపోతున్నది. వ్యభిచారులకు త్రాగుబోతులకు స్మగ్లర్లకు కేంద్రమైపోతున్నది. దీనిని సీరియస్‌గా పరిశీలించవలసి ఉంది.

అక్కడున్న పూజారులు చాల కాలము నుంచి తమకు రావలసిన పరిహారం సరిగా రావడంలేదని ఆందోళన చేస్తున్నారు. న్యాయంగా ఎంతవరకు ఇవ్వాలో అంతవరకు వారికి ఇవ్వడం మంచిది. ప్రయాణీకుల ఆరోగ్య వసతులు సరిగా లేవు: అవి బాగా పెంచవలసిన అవసరం వుంది. రు. 25/ లు యిచ్చిన వారికి స్పెషల్ దర్శనం అన్నారు. దానిని 1000/ లకు పెంచండి. ధనవంతుల దగ్గరనుంచి మనకు డబ్బు రావడం ముఖ్యం. కనుక రు 1000/ లకు పెంచండి. ఇటువంటి ముఖ్యమయిన బిల్లులను ఆర్డినెన్సు ద్వారా తీసుకువచ్చి శాసన సభ ప్రతిష్టకు దెబ్బ తీస్తున్నారు. ఇక మీదట అట్లా చేయకూడదని, మనవి చేస్తున్నాను. మత విశ్వాసం పెంచే చర్యలు తీసుకోనవద్దు శాస్త్రీయ పరిజ్ఞానము పెంపొందించే అవకాశం యివ్వండి. పారిశ్రామిక, వ్యావసాయక, వైద్య, విద్యా రంగాలలో అభివృద్ధి కావడానికి అవకాశం వున్న అన్ని కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట): అధ్యక్షా, పేజి 9 సెక్షన్ 7లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఐ.ఎ.ఎస్. అన్నారు జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఐ.ఎ.ఎస్. అన్నారు డెప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్.డి. సర్వీసెస్ నుంచి తీసుకుంటారని వ్రాశారు చాల సంతోషం ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ పూర్తి వలసిందే కాని జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని ఎండోమెంట్ డిపార్టుమెంటులోని జాయింట్ కమీషనర్ కేడర్ నుంచి ఎందుకు తీసుకోనకూడదు? కనుక జాయింట్ కమీషనర్ కేడర్ నుంచి తీసుకొంటే బాగుంటుందని నేను ఉద్దేశ్య పడుతున్నాను. సెక్షన్ 24 క్రింద రెండు సంస్థలను స్టార్ట్ చేస్తున్నారు. హిందూ ధర్మ రక్షణ సంస్థ, వెంకటేశ్వర శిల్పాచార విద్యాసంస్థ మెయిన్టెనెన్స్ కోసము ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు సెట్ ఎపార్ట్ చేయాలని అన్నారు. సంవత్సరానికి కేటాయించే లక్ష రూపాయల తో హిందూ ధర్మమును విస్తృతముగా ప్రచారం చేయాలంటే ఈ ఫౌండేషన్ క్రింద ఒక కోటి రూపాయలు పెట్టుకొని దానిపై వచ్చే ఇంట్రెస్ట్‌తో ఈ రెండు డెవలప్ చేస్తే బాగుంటుంది.

పేజి 25 సెక్షను 35 లో కోరమ్ గురించి చెప్పారు. బోర్డులో 18 మంది మెంబర్లు అన్నారు మేనేజింగ్ కమిటీలో 5 మంది మెంబర్స్ అన్నారు. ఈ రెంటికి కూడా కోరం ఇద్దరు మెంబరు అన్నారు. మేనేజిమెంట్ కమిటీలో వున్న 5 మంది సభ్యులలో చైర్మన్ ఆబ్సెంట్ అయితే కమీషనర్ ప్రిసైడ్ చేయవచ్చు అన్నారు. కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇద్దరూ కూర్చొని ఏదైనా చేయవచ్చు. అది బాగుండదు అందువల్ల 5 మందిలోను కోరం కోసము 3 మంది వుండాలని పెట్టాలి. అప్పుడే ఎవరికి అన్యాయం జరగకుండా వుంటుంది. 18 మంది మెంబర్సులో కోరం ఇద్దరు అన్నారు ఇద్దరు వస్తే కోరం అంటే ఎంత సమంజసంగా వుందో ఆలోచించండి. ఇద్దరే మొత్తము అంతా నడిపితే టి.టి.డి. మొత్తము సంస్థలు ఏమి అవుతాయి అని ఆలోచించండి. ఇది చాలా అన్యాయమని తోస్తున్నది. 5 మందికి 3 మంది, 18 మందికి 5 మంది వుండాలని ఆలోచించవలసిన అవసరం ఎంతయినావుంది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంవత్సరానికి 14నుంచి 16 కోట్ల వరకు ఆదాయం వస్తున్నది దీనిలో మన ఇన్వెస్ట్‌మెంటు ఏమీలేదు. అంతా యాత్రికుల ను చే వస్తున్నది. మనం దానిని ఉపయోగించుకుంటున్నాము. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాము. యాత్రికులకు సదుపాయాలు చాల తక్కువగా వున్నాయి యాత్రికుల సదుపాయాల కోసము యింత మొత్తం వినియోగించాలనే క్లాజు పెట్టివుంటే ప్రజలు చాల హర్షించేవారు. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి సంబంధించి ఆక్టులో ప్రావిజను పెట్టారు. వాటిని గవర్నమెంటుకుగాని, వేరే అథారిటీకిగాని హేండ్ఓవర్ చేయడానికి ఆక్టులో ప్రావిజను పెట్టారు బాగానే వుంది, గవర్నమెంటుకు హేండ్ఓవర్ చేయవద్దు అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను 11-10 a.m

శ్రీ కె. వి. పతి:— అధ్యక్షా, కాంపోజిట్ మద్రాస్ స్టేటులో తిరుపతి దేవస్థానము కమిటీ అనేది లేదు. ఆ జిల్లా కలెక్టరుగ వున్నవారో, ఆ రోజులలో జిల్లాబోర్డు చైర్మనుగా వున్నవారో దేవస్థానం కమిటీ చైర్మన్‌గా వుండేవారు. కాని రానురాను చిత్తూరుజిల్లాకు ప్రాతినిధ్యము లేకుండా పోయింది. అందువల్ల ఈ బిల్లును సభ ఆమోదించే ముందు చిత్తూరుజిల్లా శాసనసభ్యులలో ఒకరు అయినా ఈ కమిటీలో వుండితీరాలని పెట్టాలి. శాసనసభ్యులకు తక్కువ ప్రాతినిధ్యము యిచ్చారు. ఎక్కువ యిస్తేగాని వీలుపడదు. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లను యిద్దరిని వేస్తున్నారు. చట్టరీత్యా వచ్చే యిబ్బందులను అధిగమించి యిక్కడ చర్చించడానికి అవకాశము కల్పించడానికి శాసనసభ్యుల నుంచి ఎక్కువమందిని వేయాలని కోరుతున్నాను. చైర్మన్‌ని నామినేట్ చేసే పద్ధతి కాకుండా డెమక్రటిక్ నారమ్స్ మెయింటెయిన్ చేస్తే బాగుంటుంది. పంచాయతీని ఏర్పాటు చేస్తున్నారు. సివిక్ అమెనిటీస్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తే అవసరమైన పనులు చూసుకోనడానికి బాగుంటుంది. గ్రామ పంచాయతీని ఏర్పాటు చేస్తే దానికి తరువాత వచ్చే కమిటీకి క్లాష్ వస్తే కార్యక్రమాలు నిలిచిపోయే అవకాశము ఏర్పడుతుంది. అందువల్ల సివిక్ అమెనిటీస్ సబ్ కమిటిని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. తిరుపతి కొండకు పోయాము అంటే దర్శనము చేసుకొని హుండీలో కొంత డబ్బు వేస్తాము. హిందూ ధర్మ పునరుద్ధరణ వ్యాప్తికి భక్తులు హుండీలో డబ్బు, మొదలయినవి వేస్తున్నారు. మన స్టేటు సెక్యులర్ స్టేటు అయివుండవచ్చు. కాని హిందూమత ధర్మప్రచారము కోసము ఉపయోగించుకోకూడదు అనడం న్యాయం కాదు. భక్తులు వేసిన డబ్బును హిందు ధర్మ వ్యాప్తికి ఏర్పాటుచేయాలి. మిషనరీస్ అమెరికానుంచి, యితర యూరప్ దేశాలనుంచి వస్తున్న డబ్బుతో ఎన్నోసంస్థలను నడుపుతున్నారు. అదే ప్రకారం మనకుకూడా మన దేశంలో ప్రతి రాష్ట్రంలో కొన్ని పాఠశాలలు, కళాశాలలు పెట్టాలని, సత్యసాయిబాబా నడుపుతున్న ఇన్స్టిట్యూషన్ మాదిరి నడిపి హిందూమత ప్రచారం చేయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను వేశారు. జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ఎక్కువ చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-20 a.m. శ్రీ కె. బి. సిద్ధయ్య :— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన బిల్లు. దీనిని రెండు భాగాలుగా విభజించి చెప్పాలనుకొంటున్నాను. మొదటిది బిల్లులోవున్న సెక్షన్సుకు సంబంధించినది. రెండవది బిల్లుయొక్క ఉద్దేశ్యాలకు సంబంధించినది. దేవాదాయ శాఖకు కొత్త మంత్రి వచ్చారు. వారు చాలా ఉత్సాహంగా పని చేయటానికి పూనుకొంటున్నందుకు వారికి ధన్యవాదాలు. తిరుమల, తిరుపతి దేవస్థానానికి రెండంతస్థుల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్నారు. 13 మంది సభ్యులతో ఒక బోర్డు, 5 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. బోర్డుయొక్క అధికారాలు కుదించబడి నామమాత్రంగా చేయబడింది. బోర్డులో స్త్రీకి, షెడ్యూలు కులానికి ప్రాతినిధ్యం ఇవ్వబడింది. కాని కమిటీలో వారికి

ప్రాతినిధ్యం తప్పకుండా వుంటుందనే హామీ లేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు ఎక్కువ అధికారాలు యివ్వడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఈ దేవాలయం చిత్తూరు జిల్లాలో వుంది. అయినా చిత్తూరు జిల్లాకు తప్పకుండా ప్రాతినిధ్యం వుంటుందని ఎక్కడా లేదు. హిందూ ధర్మ రక్షణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర శిష్టాచార విద్యా సంస్థ అను రెండు సంస్థలను పెట్టారు. భగవద్గీతకు సంబంధించి ఒక సంస్థను పెట్టాలని చాలాకాలం నుండి కోరుతున్నాము. దాని గురించి ఏమీ లేదు. సెక్షను 23 (4) (iii)లో మతపరమైన సాహిత్యమును ముద్రించి, ప్రచురించి వాటిని తక్కువ ధరకు విక్రయించుట ద్వారా" అని తెల్పారు. ఇతర మతస్తుల వారు తమ మత ప్రచారానికి కరపత్రాలు, పుస్తకాలు ఉచితంగా చేస్తున్నారు కనుక దేవస్థానం కూడా తక్కువ ధరకు కాక ఉచితంగా అందచేయాలని కోరుతున్నాను. అర్చకుల శిక్షణకు సంబంధించి అన్ని కులాల వారికి తప్పక శిక్షణ ఇవ్వటానికి తీసుకొంటామని ప్రకటించాలని కోరుతున్నాను. సెక్షను 25 (2) (1)లో సంప్రదాయ విరుద్ధమైన రీతిలో వేద పరిజ్ఞానమును బోధించుటకొరకు అని వుంది. దానిలో "సాంప్రదాయసిద్ధమైన రీతిలో" అనే మాటలు తీసివేస్తే బాగుంటుంది. వేద పరిజ్ఞానము పెంపొందించటానికి చర్యలు తీసికొంటామని చెప్పడం సమంజసంగా వుంది, 20 (5) సెక్షనులో తిరుమల తిరుపతి దేవస్థానముల యొక్క వివిధ వేదపారాయణ పథకముల కొరకు వేద పండితలను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చుట అని వుంది. దానికి అన్ని కులాల వారిని తీసుకొనే అవకాశం కల్పిస్తామని స్పష్టంగా వుండాలని కోరుతున్నాను. ఇక బిల్లుయొక్క ఉద్దేశ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు 17 కోట్ల వార్షికాదాయము వుండి ప్రతిదినమున సగటున 15 నుండి 20 వేల వరకూ యాత్రికులకు సౌకర్యములు కల్గించుచున్నవి అని తెల్పారు. ఈ యాత్రికులందరూ ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండి మాత్రమే రావటం లేదు. భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి వస్తున్నారు. దేశం మొత్తంపై హిందూమతంపై, హిందూ ధర్మంపై నమ్మకము, విశ్వాసము కలిగిన భక్తులు వచ్చి కానుకలు అర్పిస్తున్నారు. కనుక ఒక ఆంధ్ర ప్రదేశ్ అనే సంకుచిత దృష్టితో ఆలోచించకూడదు. ఉద్దేశ్యములలో చెప్పబడిన మొదటి వాక్యానికి నేను సంతోషపడుతున్నాను. ప్రపంచములోనే పురాతన మత సంస్థ. మానవులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించటానికి మతం చాలా అవసరం. ఇతర మతాలతో పోల్చి చూసి హిందూమత ప్రచారం ఎలా జరుగుతున్నదో ఆలోచించాలని కోరుతున్నాను. క్రైస్తవ బిడ్డను నీ మతగ్రంథం ఏమిటని అడిగితే బైబిల్ అని సమాధానం చెబుతాడు. ఒక మహమ్మదీయ బిడ్డను నీ మత గ్రంథం ఏమిటని అడిగితే ఖురాన్ అని చెబుతాడు. వారికి చిన్నతనం నుండి తమ మతానికి సంబంధించిన విషయములు బోధిస్తారు కనుక వారు నేడు మంచి ఉచ్ఛ స్థితిలో వున్నారని నా వ్యక్తిగత అభిప్రాయం. నేను బి.ఎ. చదివినా హిందూమత గ్రంథం ఏమిటో చెప్పే స్థితిలో లేనందుకు చింతిస్తున్నాను. వాస్తవంగా హిందూమత గ్రంథాలుగా బ్రహ్మసూత్రము, ఉపనిషత్తులు, భగవద్గీత ఈ మూడు గ్రంథాలను పరిగణించాలని నిర్ధారణ చేశారని అనుకొంటున్నాను.

ఈనాడు మతముద్వారా నైతిక శక్తిని ఆధ్యాత్మిక విలువను పెంపొందించడానికి శ్రద్ధ తీసుకోవాలి. భారత దేశము మొత్తం మీద దీనిని ఏ విధంగా పెంపొందించాలనేది ఆలోచన చేయాలి ఈ దేశములో పేదరికాన్ని ఆసరాగా తీసుకొని ఎన్ని మత మార్పులు జరుగుతున్నాయో మనం ఆలోచించాలి. ఇది చాలా తీవ్రమైనటువంటి విషయం. భారత దేశానికి అందులోను హిందువులకు సంబంధించిన విషయం. చాలా దీర్ఘంగా ఆలోచన చేయాలి ఇంతవరకు మాట్లాడిన మిత్రులు ఏదో సులభంగా ఎప్పటికప్పుడు చట్టం వ్రాసి చేయవచ్చునే ధోరణిలో చెప్పడం జరిగింది కాని సెలక్టు కమిటీలో బాగా ఆలోచన చేసి బిల్లు తీసుకురావలసిన అవసరముంది. మన దేశములో ఒక నైతిక స్థాయిని పెంపొందించడానికి యీ బిల్లులో ఏ విధంగా అయితే హిందూ శ్రీ వేంకటేశ్వర శిష్టాచార సంస్థ, హిందూ ధర్మ ప్రతిష్టాపన సంస్థను స్థాపించాలని అన్నారో—నా అమెండుమెంటు ద్వారా ఒక సూచన చేశాను—దానికి తోడుగా ఒక భగవద్గీత ప్రచార సంస్థ వుండాలి. ఎందుకంటే హిందూ మతములో ఎన్ని బేధాలున్నప్పటికీ అన్ని వర్గాలవారికి సంబంధించినటువంటి గ్రంథం భగవద్గీత తప్ప మరొకటి లేదు. అటు శైవులు గాని ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతకు చెందినవారు గాని అన్ని వర్గాల వారికి సమ్మతమైన గ్రంధము భగవద్గీత. ఏ విధంగా అయితే రెంటిని పొందుపర్చారో అదే విధంగా భగవద్గీత ప్రచార సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరము వుంది. భగవద్గీత గురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. అందులో ఒక శ్లోకం వుంది.

రాజ విద్యా రాజగుహ్యం పవిత్ర మిదముత్తమం
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయం

11-30 a m

అని చెప్పబడింది. విద్యలలో కెల్లా రాజ విద్య భగవద్గీత కంటే మించిన రాజ విద్య లేదని స్పష్టంగా చెప్పబడింది. దేశములో ఆధ్యాత్మిక ప్రబోధం చేయడానికే గాకుండా నైతిక స్థాయిని పెంపొందించడానికి సోమరితనం తొలగించి క్రమశిక్షణతో కష్టపడి దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి భగవద్గీత చాలా అవసరమని చెప్పవలసి వుంది. అందుకని దయచేసి యీ రెండు సంస్థలతోపాటు నా అమెండుమెంటులో కోరిన విధంగా మూడవ సంస్థగా భగవద్గీత ట్రేనింగు యినిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేసి యీ భగవద్గీత ప్రచార సంస్థలో వీలైనంత మందికి ప్రచారకులుగా ట్రేనింగు యిచ్చి ఆంధ్రప్రదేశ్‌లో తాలూకాకు ఒక ప్రచారకుడిని ఒక తెలుగు భాషలోనే గాకుండా, భారతదేశంలో వుండే యితర భాషలలో కూడ ప్రచారకులను ఏర్పాటు చేసి యితర రాష్ట్రాలలో కూడ ప్రచారం చేసేదానికి పూనుకోవాలి ఇక రెండవ భాగం, చిన్నతనం నుండి పిల్లలకు భగవద్గీత గురించి చెప్పడం చాలా అవసరం ప్రతి ఎలిమెంటరీ స్కూల్‌లో ఒక ఉపాధ్యాయుడికి, హైస్కూల్‌లో ఒక ఉపాధ్యాయుడికి, కళాశాలలో లెక్చరరుకు ప్రత్యేకంగా ట్రేనింగు యిచ్చి భగవద్గీతను గురించి యోగాభ్యాసం గురించి నేర్పడానికి పార్టుటైముగా ఏపాయింటు చేస్తే బాగుంటుంది,

స్కూల్ స్కీములో చెప్పవలసిన అవసరం లేదు. ఉదయం గాని సాయంత్రం గాని సెలవు దినాలలో గాని చిన్నతనము నుండి శిక్షణ యివ్వడానికి పూనుకుంటే తిరుపతి దేవస్థానం నిధులు సక్రమంగా వినియోగించినట్లు అవుతుంది. క్రైస్తవులు స్కూల్స్ హాస్పిటల్స్ కట్టించి ఏ విధంగా చిన్నతనం నుండి మత ప్రచారం చేస్తున్నారో అదే విధంగా విశాల దృక్పథముతో చిన్నతనము నుండి నైతిక స్థాయిని పెంపొందించడానికి సమగ్రమైన చర్య తీసుకోడానికి పూనుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. అళ్వార్ దాస్ : — అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం చాలా పెద్ద వ్యవస్థగా రూపొందింది. దానిని ఒక ఎటానమస్ యినిస్టిట్యూషనుగా చేయవలసిన అవసరం చాలా కాలం నుండి వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం యీ పనికి పూనుకున్నది. వారిని అభినందిస్తున్నాను. యాక్టు మామూలుగా ప్రతి కార్పొరేషను దానిలాగానే వుంది. విశేషం ఏమీ లేదు. పాలసీ మేకింగ్ బాడీని పెట్టినందున ఎక్కువ మందిని కన్సల్టు చేయవచ్చు. అయితే ఆర్డినెన్సు తీసుకురావలసినంత అర్జన్సీ ఏమీ కనబడడం లేదు. అర్జన్సీ వుంటే చేయాలి అసెంబ్లీలో డైరక్టుగా పెడితే బాగుండేది. ఈ సబ్జక్టు మీద ఒక విషయం చెప్ప దలచుకున్నాను. ఒక ఆధ్యాత్మిక సంస్థను ఐహికమైన వ్యాపార సంస్థగా తయారు చేశారు. ఎంతో భక్తితో ఏదో వున్నదనుకొని వేలాది ప్రజలు అక్కడికి పోతే అక్కడ వుండే వాతావరణం, ఆఫీసర్లలో గాని పూజార్లలో గాని చూస్తే మనకు చాలా డిస్ఎపాయింటుమెంటు వస్తుంది. కొన్నాళ్ళకు యీ చిన్న ప్రతివారిలో పోతుందేమోననిపిస్తుంది. నేను ఎందుకు యీ విషయం చెబుతున్నానంటే గాంధీజీ చెప్పినట్లు కడుపు కాలుతూవుంటే భగవద్గీత గురించి చెప్పడం అన్యాయం—అయితే అన్ని కోరికలు తీరిన తరువాత జీవితం అయిపో లేదు. మనిషికి పరిపూర్ణత రాలేదు. ఏదో లోటు వుంది. అమెరికాలాంటి దేశములో అన్ని కోరికలు తీరినా ఏదో లోటు కన్పించి, the man is yielding for some thing else. జీవితానికి ఒక లక్ష్యం గాని అర్థం కాని కన్పించక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వుంది. ఇది స్పిరిచ్వలిజం. మనిషిలో అంతర్గతంగా వుండే శక్తిని బయటకు తీసి మంచి మనిషిగా తయారు చేయడం స్పిరిచ్వలిజం. అది ఒక హిందువులకే కాదు. It is common for every religion whether it is Hinduism, Islamism, Christianism or even for communism. అందుచేత ప్రపంచమంతా యిది అంతా ప్రొఫైల్ చేయ గలిగింది ఒక హిందూ దేశమే అని మన దేశమువంకా చూస్తున్నారు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకొని దొంగ సాధువులు అమెరికా యూరపులకు పోయి మోసం చేసి అందులో నమ్మకం లేకుండా చేసి మానవుడికి స్పిరిచ్వలిజం లేదు అన్న అభిప్రాయం క్రియేట్ చేస్తున్నారు. Tirumala should be the Spiritual Headquarters of the World and every nook and corner of this world should have Centres. ఆ యాస్పెక్టును నెగ్లెక్టు చేశాము. ప్రభుత్వం టాక్సులద్వారా చేయవలసిన పనులకు దీనిని ఉపయోగించడం జరుగు

తున్నది. రోడ్సు వేయడానికి గాని హాస్పిటల్స్ కట్టడానికి గాని ఉపయోగిస్తున్నారు. ఇది అర్థం చేసుకునే మనుష్యులే కరువు అయిపోయారు. అన్నారావు గారికి నాలుగు పేజీల ఉత్తరం వ్రాస్తే జవాబు యివ్వడానికి ఆయనకు తీరిక లేదు

11-40 a.m. పూర్తిగా ఆధ్యాత్మిక చింతన ఉండే మనుషులు అక్కడ కనిపించడంలేదు. That should be there. Service to humanity is the important thing. మనం ప్రపంచానికి ఇచ్చేది ఏమీ లేదు. ఫారిన్ కంట్రీస్ అన్నీ సైన్సులో ముందుకు పోయాయి. ఏమైనా మానవాళికి కాంట్రిబ్యూషను చేయడమనేది చాలాముఖ్యమైనది. అటువంటి దానిమీద కాన్సెంట్రేట్ చేయమని మనవి చేస్తున్నాను అది చేయనప్పుడు ఈ బిల్లు అనవసరం, ఈ వ్యవస్థ అనవసరం. This will be great service to humanity. Spiritualism should be developed properly. మంత్రిగారికి ఈ ఐడియా ఉందో, లేదో. ఇది తప్పకుండా కన్సిడర్ చేసి అలాగ చేయాలని, అటువంటి వ్యక్తులను అందులో వేయాలని కోరుతున్నాను. ఎక్స్పెండిచరు విషయంలో ఒక విషయం చెబుతాను. ప్రపంచం అంతా ఈ సెంటర్సు పెట్టి సరైన మనుషులను—వివేకానందుడులాంటి మనుషులను చేకూర్చి చేస్తే వచ్చే 14 కోట్లు సరిపోదు. ఈ 14 కోట్లు పెద్ద విషయంకాదు. అందులో ఏమైనా మిగిలితే ఎడ్యుకేషనుకు, హాస్పిటల్స్కు ఖర్చు పెట్టండి. ఎప్పటినుంచో వస్తున్నటువంటి వేదాలు, ఉపనిషత్తులు మొదలైన గ్రంథాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ ప్రింటు చేయడానికి, అందరికీ అందుబాటులో ఉండడానికి ప్రయత్నం చేయాలి. అవి కమర్షియలైజు చేయకూడదు. Otherwise, this will be another commercial department to collect money from innocent people, That should not be there, That should not be our attitude, We should not compel for conversion at all, కన్వర్షన్ ఏమి ఉంది. Names of Gods does not make religion. Even practices also. Spiritualism is the only thing that is common for all religions and all institutions. దానిని కాన్సెంట్రేట్ చేయాలని కోరుతున్నాను. అక్కడి ఎమ్. ఎల్. ఎ. గారు తిరుమల యూనివర్శిటీకి ఎక్కువ గ్రాంటు ఇవ్వాలని అన్నారు. రాయలసీమకు కావలిస్తే అనంతపురంలో ఒక యూనివర్శిటీ ఇవ్వండి. ఇది అందరి డబ్బుతో పెట్టిన యూనివర్శిటీ. Let us make it a National University, గుజరాతు నుంచి భక్తులు వస్తున్నారు, ఉత్తర ప్రదేశ్ నుంచి భక్తులు వస్తున్నారు. ఎంతోమంది ఇతర ప్రాంతాలనుంచి వచ్చి కాంట్రిబ్యూట్ చేస్తున్నారు. అందుచేత దానిని నేషనల్ ఇన్స్టిట్యూట్గా డెవలప్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అక్కడ ఈ మధ్య ఒక నేచురల్ ఆర్టు కనుగొన్నారు. అది నేను పోయి చూసాను. అటువంటిది ఒకటి అమెరికాలో ఉంది, ఇంగ్లండులో ఒకటి ఉంది, తరువాత ఇది ఒకటి. ఇది 10 మిలియన్ ఇయర్సు ఓల్డు అంటున్నారు. ఇంకా అది అడవిలోనే ఉంది. ఎవరైనా ఆ ఆర్టుమీద ఎక్కితే పడిపోయేట్లు ఉంది. ఇది ప్రిజర్వు చేస్తే చాలా మంది దేశదేశాల నుంచి వచ్చి చూస్తారు. కాబట్టి దానికి వెంటనే ప్రొటెక్షను కల్పించాలి. దీనిని టూరిస్టు కేంద్రంగా కూడా చేయడాని

అవకాశం ఉంటుంది. ఈ బోర్డులో రిప్రజంటేషను ట్రైబల్సుకు లేదని మా మిత్రులు అంటున్నారు. అందరికీ రిప్రజంటేషను ఇచ్చినప్పుడు ట్రైబల్సు ఏమి పాపం చేసారు. వారికి కూడా ఇస్తే బాగుంటుంది. ఈ ఫండ్సు దుర్వినియోగం కాకుండా మొదట స్పిరిట్యువల్ సెంటర్సుకు, టెంపుల్సు రెనొవేషనుకు, ఎడ్యుకేషనుకు ఉపయోగించాలి. కాని అందులో 10 గవర్నమెంటు వారి ఇష్టం వచ్చినట్లు ఇండస్ట్రీస్‌కు ఖర్చు పెట్టడానికి తీసుకుంటే బాగుండదు. It is not the purpose for which the people have contributed. That should be realised. ఆ పర్పస్ క్లియర్‌గా ఉండాలి. రిలంట్‌లెస్‌గా ఇంప్లిమెంటు చేయాలి. ఏదైనా అర్థం చేసుకొని ఇంప్లిమెంటు చేసేవారిని అక్కడ పెట్టాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, ఈ బిల్లు అంత తొందరగా ఆదరాబాదరాగా తీసుకొని రావడం అంత మంచిది కాదు. ఇంత పెద్ద బిల్లును ఆర్డినెన్సుగా తీసుకొని వచ్చి ఆదరాబాదరా బిల్లుగా చేయడం అనవసరం అని మనవి చేస్తున్నాను. సావధానంగా యోచించి చేసి ఉంటే బాగుండేది. ఇందులో కొన్ని క్లాజులు మన దేశ రాజ్యాంగానికి, మన దేశం అంగీకరించినటువంటి సెక్యులర్ స్పిరిట్‌కు కొంత భిన్నమైన పద్ధతిలో ఉన్నాయి. ఇందులో రివైవలిస్టు టెండన్సీస్ కనిపిస్తున్నాయని చెప్పవలసిన అవసరం లేదు. 24వ క్లాజులో హిందూ ధర్మ రక్షణ సంస్థ అని పెట్టి దానిని పెంపొందించడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలో అందులో పొందుపరచడం జరిగింది. మనం ఏ కాంటెక్స్టులో ఉన్నామో, మన దేశంలో ఉన్నటువంటి పరిస్థితులు ఏమిటో మనం ఒకసారి వెనుకకు తిరిగి చూస్తే బాగుంటుంది కాని తొందరపడి దీనిని బిల్లుగా తీసుకొని వస్తే నష్టం జరుగుతుంది. మన దేశంలో అనేకమైన భాషలు, అనేకమైన మతాలు, కులాలు ఇవన్నీ ఉండడంవల్ల ప్రత్యేకంగా రాజ్యాంగంలో మనం సెక్యులర్ స్టేట్ అని పొందుపరచుకోవలసిన అవసరం కలిగిందని నేను వేరే చెప్పనక్కరలేదు. మనం అంతా సెక్యులర్ స్టేట్ అని చెప్పుకొంటున్నా ఆచరణలో వివిధ మతాల మధ్య, వివిధ కులాల మధ్య విపరీతమైన సంఘర్షణ పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మత సామరస్యంలో ఆనాడు గాంధీగారు, పెద్దలు జాతీయోద్యమంలో ఏదైతే చెబుతూ వచ్చారో దానికి భిన్నమైన పరిస్థితులు ఈనాడు దేశంలో వస్తున్నాయి. తప్ప మన దేశంలో శాంతి సామరస్యాలు వివిధ మతాలమధ్య పెరగడానికి ఇది దోహదం కావడంలేదు. ఇటువంటి పరిస్థితులలో మళ్లీ కొంత రివైవలిస్టు టెండెన్సీస్ చూపించే విధంగా మనం బిల్లును తీసుకొనిరావడం చాలా నష్టకరమని, ప్రమాదకరమని మనం గుర్తించవలసిన అవసరం వుంది. అటువంటి క్లాజులు ఏమిఉన్నా వాటిని తీసివేయడం చాలామంచిదని మనవి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం చాలా పెద్దసంస్థ అవడమేకాకుండా కేవలం ఆధ్యాత్మికచింతన కలిగించేటటువంటి కేంద్రంగానేకాకుండా ఆరోగ్య కేంద్రంగా, టూరిస్టుకేంద్రంగా అభివృద్ధి అయింది. బ్రహ్మాండమైన డబ్బు వస్తున్నది. దానిని జాగ్రత్తగా

వాడవలసిన అవసరం వుంది: దానిని పటిష్టం చేయవలసిన అవసరం ఉందని అనడములో ఎటువంటి అభిప్రాయ భేదం లేదు. అయితే దీనికి ఒక బోర్డు అని, ఒక కమిటి అని ఇందులో పొందుపరచడం జరిగింది. కేవలం హిందూధర్మం అంగీకరించినటువంటివారు, హిందూమతం అంగీకరించినవారే ఉండాలని పెట్టడం మన సెక్యులర్ స్టేట్ స్పిరిట్‌కు వ్యతిరేకమని నేను మనవిచేస్తున్నారు. అది అనవసరం, ఆవిధంగా పెట్టవలసిన అవసరం లేదు. అందరికీ ప్రాతినిధ్యం ఇచ్చి ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సులో వివిధ పార్టీలకు దామాషా ప్రాతినిధ్యంప్రకారం ప్రాతినిధ్యం కలుగజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. బోర్డు, కమిటీ అనేవి రెండూ ఉంటే వుండవచ్చు లేకపోతే ఒకటి చేసినా ప్రమాదం ఏమీలేదు. ఈ మేనేజిమెంటుకు ఇవ్వవలసిన దామాషా ప్రాతినిధ్యం ఇచ్చి రికగ్నయిజుడు పొలిటికల్ పార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వడం అవసరమని నేను నమ్ముతున్నాను. తిరుమలతిరుపతి దేవస్థానానికి అవసరమైన ఖర్చులు పోయిన తరువాత మిగిలినది ఏమి చేయాలనే సమస్య వచ్చినప్పుడు ఒకేవిధంగా స్టేట్ రెవిన్యూకు కలిగే పద్ధతులలో మొత్తం డెవలప్‌మెంటల్ యాక్టివిటిస్‌కు ఉపయోగించడానికి చేయాలి. అది ప్రజల డబ్బు కనుక దేవస్థానానికి కావలసిన ఖర్చుపోయిన తరువాత మిగిలినది అంతా చారిటబుల్ పర్పసెస్‌కు అని పెట్టారు. దానిని డిఫైన్ చేశారు. విద్యాసంస్థలు వైద్యసంస్థలు అని కాకుండా మొత్తం డెవలప్‌మెంటల్ యాక్టివిటీసుకు మిగిలిన డబ్బు అంతా ఖర్చుపెట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే స్కూలు కావచ్చు; హాస్పటలు కావచ్చు. వీటికి మాత్రమే లిమిట్ కావాలని ఏమి ఉన్నది. నిజానికి స్టేటులో ఈవేళ ఏదో ఒక పెద్ద ప్రోజెక్టు అవసరం ఉంటుంది. దానికి అవసరమైన ఖర్చు పెట్టడానికి ఇందులోనుంచి తీయకూడదని మనకు ఆంక్షలు పెట్టుకోవలసిన అవసరం ఏమి ఉన్నది. అందుచేత స్టేటు రివెన్యూకి ఇది వచ్చే పద్ధతిలో డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్‌కి వినియోగ పడే పద్ధతిలో దీనిని ఉపయోగ పరచడం మంచిదని చెప్పి నేను సూచిస్తూ శలవు తీసు

11-50 a.m. కుంటున్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :— అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు ఇంత తొందరపడి తీసుకురావలసిన అత్యావసరం ఏమి ఏర్పడింది అని చెప్పి గౌరవ ప్రతిపక్ష సభ్యులు చాలమంది ప్రశ్నించారు. కాని ఈ విషయంలో నేను ఒక విషయం తమ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. సాధారణంగా మన సామాజిక వ్యవస్థకు వ్యవసాయకంగా కానివ్వండి, లేకపోతే ఆర్థిక పరముగా కానివ్వండి పారిశ్రామికంగా కానివ్వండి, విద్యకు సంబంధించిన ఏదైనా ఒక బిల్లు ముందుగా ఒక ఆర్డినెన్సు రూపములో తీసుకురావడానికి ఏదైనా కారణం బలమైనది ఉండి ఉండకపోవచ్చు గాని ఈ తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ఆర్డినెన్సు అన్నది బహుశః మంత్రిగారో లేక ప్రభుత్వమో తమంతట తాము తీసుకువచ్చింది కాదని నా ఉద్దేశం. ఎందుకంటే భగవంతుడుకి ఎప్పుడు బుద్ధి పుడతుందో మనకు తెలియదు. నేను ఆరు మాసాల నుంచి తిరుమలుడుని దర్శించాలనుకొని జుట్టుపెంచాను. కాని ఆ భగవంతుడు తిరుమలకు తీసుకువెళ్ల లేదు.

ఎప్పుడు తీసుకు వెడతాడో తెలియదు. ఏ నిమిషమున మనకు బుద్ధి పుట్టి తిరుమలకు వెళ్లి పోతామోగాని మనం అనుకున్నప్పుడు వెళ్లలేము. గనుక ఆ భగవంతుడు చౌదరిగారిలో ప్రవేశించి ఇది అత్యవసరం. భక్తులకు కష్టాలు కలుగు తున్నాయి కాబట్టి వెంటనే ఈ ఆర్డినెన్సు తీసుకురమ్మని ఆయనలో ప్రవేశించి ఉంటాడు. కనుక ఆ భగవంతుని తాలూకు ఆదేశం మేరకే మంత్రిగారు ఈ ఆర్డినెన్సు తీసుకువచ్చారు కాబట్టి దీనిని ఒక పెద్ద అత్యవసర పరిస్థితి క్రింద వ్యవహ రించవలసిన అవసరం ప్రతిపక్ష సభ్యులకు లేదని నా ఉద్దేశం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఈ ప్రభుత్వము భగవంతుని కూడా మిస్ యూజ్ చేస్తుంది.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :— నేను ఇదివరకు మా గౌరవ జైపాల్ రెడ్డి గారు వ్యక్తులను విమర్శిస్తారని అనుకున్నాను. పార్టీలను విమర్శిస్తారని అనుకున్నాను. పెద్దలను సహితం ధిక్కరిస్తారని అనుకున్నాను. ఇప్పుడు భగవంతుని కూడా ఆయన ఖాతరు చేయడు. తలవంచడు అని చెప్పేసి నేను అను కుంటున్నాను. అంటే మా జైపాల్ రెడ్డిగారికి విమర్శ ఉగ్గుపాలతో వచ్చిందేమో అని అనిపిస్తుంది. ఈ ఉగ్గుపాలకి జైపాలుకి ఏదో అవినాభావ సంబంధం ఉండాలి. కాబట్టి ఆయన విమర్శకోసమే విమర్శిస్తున్నారేమో అని నేను అనుకుంటున్నాను.

ఇకపోతే ఈ రోజున ఓంకార్ గారు, అందరు పెద్దలు కూడా చెప్పినారు. దేశంలో భౌతిక వాదము పెరుగుతున్నది. కనుక ఈ మత మౌఢ్యానికి అవకాశం ఇవ్వకూడదు అని. నాకు వారికి ఒక చిన్న తేడా ఉంది. నేను మొదట నాస్తికుడుని తరువాత ఆస్తికుడుని. ఆయన మొదట ఆస్తికుడు తరువాత నాస్తికుడు. ఇది నాకు ఎలా తెలిసిందంటే ఒకసారి వారే చెప్పుకున్నారు. అయితే నేను ప్రయత్నం చేసి చేసి చేసి మానవుని శక్తికి అతీతం అయినటువంటిది దైవశక్తి అని నిర్ణయానికి వచ్చిన తరువాత ఆస్తికుడిగా మారినాను. మరి వారు ఏ విధంగా మారారో నాకు తెలియదు. దీనికి కారణం ఏమిటో నేను మనవి చేస్తున్నాను. ఈ రోజున మానవుడు మేధస్సు సృష్టిలోని అమోఘమైనటువంటి రహస్యాన్ని సోధించి అద్భుతమైన విజయాలను సాధిస్తోంది. ఎంతవరకు పోయిందంటే ఈ రోజున గ్రమరీతులను అధిగమించి ఘనమైన తారలను పదమురించి చంద్రమండల ముందే శయనించి చుక్కలను చూపించే సూర్య కుటుంబంలో మానవ నిర్మితమైన గ్రహాలను ఈ రోజున నిర్మించ గలిగినట్టి స్థాయికి మానవుడు పోయినా ఒక ప్రకృతి వైపరీత్యాన్ని గాని ఒక తుపానునిగాని, జలప్రళయాన్నిగాని, ఒక భూకంపాన్నిగాని ఒక ప్రాణం పోకుండా ఆపగలగడంగాని ఈనాటికి మానవుడు చేయలేకపోతున్నాడు అంటే అక్కడే భగవంతుడు ఉన్నాడు అని చెప్పి ఈనాడు అశేష ప్రజానీకం నమ్ముతోందని నా ఉద్దేశం. ఈ రోజున నాగరికత ఎంత పెరుగుతూ ఉంటే, విజ్ఞాన శాస్త్రం ఎంతగా పెరుగుతూ ఉంటే మనిషిలో ఈ రోజున ఆధ్యాత్మిక విప్లవం, దైవం, ధర్మ : నష్టము అంతగా పెరుగుతూ ఉన్నవేమో

ఈ నాడు మానవ సమాజంలో అవినీతి ఉండవచ్చు, దేవుడి సొమ్మునే దొంగతనం చేసినా చేయవచ్చు. కాని దేవుడు పట్ల ఈ రోజు పెరుగుతున్నటువంటి విపరీత మైనటువంటి భక్తిగాని విశ్వాసంగాని నేను ఈ రోజున మాటలలో చెప్పలేదు. ఎందుకంటే ప్రతిమానవుడుకి ఏదో నూటికి ఒక మార్క్సిజానికి సంబంధించినవారు గాని లేక అతివాదులకు సంబంధించినవారో నమ్మకపోవచ్చుగాని ఈ రోజున దేశంలో నూటికి 99 మంది ఉద్యోగం కావాలి అన్న, ప్రమోషన్ కావాలి అన్న మంత్రి కావాలి అన్నా లాటరీలో గెలవాలి అన్నా ఎన్నికలలో గెలవాలి అన్నా ఏది కావాలి అన్నా ఏడు కొండలవాడి తాలూకు దయ ఉంటేనేగాని సాధ్యము కాదు అన్నటువంటి అనుమానం ఈ రోజున ప్రబలంగా వ్యాపిస్తున్నది. ఇది ఒక మన రాష్ట్రంలోనే మన దేశంలోనే కాదు ఈ రోజున చంద్రమండలంలో కాలుపెట్టి సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రరాజ్యాలుగా ఉన్న అమెరికాలో ఈ రోజున తిరుపతి దేవస్థానం వెలిసింది. అంటే ప్రపంచంలో మన భగవంతుడికి ఎంత గొప్పతనం ఎంత విశ్వాసం, ఎంత గౌరవం ఏర్పడిందో దీనిని చూసి మనం అర్థం చేసుకోవచ్చు అని సవినయంగా నేను ప్రతిపక్షాలవారికి మనవి చేస్తున్నాను. అయితే ఇందులో భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చు. ఈ చట్టములో కొన్ని లోపాలు ఉండవచ్చు. వీటిని ఏవిధంగా సవరించి మనం దిన దినానికి దిగజారిపో తున్నటువంటి నైతిక విలువలను పెంపొందించడానికి కనీసం భగవంతుడు అనే వాడు ఒకడున్నాడు అని భయమో భక్తో ఉంటే ఈరోజున పెరుగుతున్నటువంటి ఈ విపరీతమైన పరిణామాలకు అది కొంచెమైనా అదుపులో పెట్టగలుగుతుందేమో.

శ్రీ ఎస్. జై పాల్ రెడ్డి:—ఇది బిల్లుపైన చర్చనా భగవంతునిపై చర్చనా?

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—భగవంతుని పైన బిల్లు కాబట్టి అధ్యక్షా, మనం బిల్లుపైన చర్చించక తప్పదు. చాలమంది మిత్రులు చెప్పి ఉన్నారు ఒక విషయంలో మాత్రం నేను ఓంకార్ గారితో అంగీకరిస్తాను. హరిజనులకు, గిరి జనులకు, స్త్రీలకు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. అది మళ్లీ తిరిగిరిపీట్ చేయకుండా నేను ఈ విషయంలో వారి సూచన నేను బలపరుస్తూ ఇట్లానే ఐ ఎ ఎస్. ఆఫీసర్ కి సంబంధించి ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుని ఐ.ఏ.ఎస్ అన్నారు. అలాగే జాయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుని ఐ ఏ. ఎస్ అన్నారు. అసలు ఈ ఐ ఏ. ఎస్, వారితోనే మరి భయం. ఒక ఐ ఏ ఎస్ ఆఫీసరు జిల్లా స్థాయిలో ఉంటేనే ఐ ఏమ్ గవర్నమెంటు అంటున్నారు. ఈ ఐ. ఏ ఎస్. ఆఫీసర్సు ఇద్దరు అయ్యేప్పటికి ఐ ఏమ్ గవర్నమెంటుకాదు. ఐ ఏమ్ గాడ్ అనే పరిస్థితికి వస్తుంది ఏమో నాకు అనుమానంగా ఉంది వారిని నేను విమర్శించడం కాదు. ఎంతో కాలంగా ఆ డిపార్టుమెంటుని నమ్ముకొని కనిపెట్టుకొని దేవుడి సేవ, ప్రజల సేవ ఎంతగానో చేసినటువంటి ఎండోమెంటు డిపార్టుమెంటుకి పాపము రిప్రజెంటేషను లేకుండా వారికి అవకాశం లేకుండా చేశారు కనుక ఈ జాయింటు కమిషనరు పోస్టులకు అయినా కనీసము ఎండో మెంట్సులో ఇంతకాలం దేవుని సేవ చేసిన వారికి ఇస్తే చాల బాగుంటుదని చెప్పి

మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అయితే కోరం గురించి కూడా నా ప్రతి పక్షసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. 18 సభ్యులు కలిగినటువంటిదానికి ఇద్దరు కోరం అన్నది అసమంజసం. కాబట్టి దానిని పెంచాలి. ఇంకా చాలామంది మాట్లాడవలసినవారు ఉన్నారు కనుక ఈ అవకాశం నేను ఏడుకొండలవాడి భక్తుడుగా మీరు నాకు ఇచ్చినందుకు నా ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. మఛ్చేంద్రరావు :—ఈ బిల్లు అతి తొందరలో ప్రవేశపెట్టారు. దీనికి 51 క్లాజులు ఉన్నాయి. బాగా ఆలోచన చేసి పెట్టి ఉంటే చాల లాభకరంగా ఉండి ఉండేది. ఈ తిరుమలా తిరుపతి దేవస్థానంలో అధిక సంఖ్యలో బలహీన వర్గాలవారు బీద జాతికి చెందిన వారు ఎక్కువ యాత్రికులు వస్తారు. వారికి తగినంత సౌకర్యాలు లేవు. గొప్పవారికి పెత్తనం చేసేవారికే ఎక్కువ సౌకర్యాలు దర్శనంగాని ఏకాంతసేవనుగాని లభిస్తోంది. పేదవారికి లభించడంలేదు. పేదవారికి సౌకర్యాలు లభించేట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. దాని నిధులు పూజలకు పునస్కారలకు ఉత్సవాలకు పండుగలకు విద్యావైద్య సౌకర్యాలకోసకే కొన్ని జిల్లాలలో గుళ్లు కట్టడానికి లేకపోతే భజన మందిర రూములు కట్టడానికి చిన్న చిన్న దేవాలయాలు కట్టడానికి కేటాయిస్తున్నారు. దీనికి ఒక కమిటీవున్నది. మంచి పలుకుబడి ఉన్నటువారి కాన్‌స్టిట్యూయన్సీలలో మాత్రమే ఇటువంటివి కట్టడానికి డబ్బు కేటాయిస్తున్నారు. వేరే చోట గుడులు నశించి పోతున్నాయి. ఇప్పుడు జంట నగరాలలోను, కొన్ని జిల్లాలలోనూ కొన్ని దేవాలయాలు నశించి పోయే స్థితిలో ఉన్నాయి. దానికి సరి అయిన పద్ధతిలో డబ్బు కేటాయించడంలేదు నగరంలోకాని, జిల్లాలలోగాని కొన్ని దేవాలయాలు నశించిపోయే పరిస్థితులలో 12-00 noon వున్నాయి. వాటికి సరియైన పద్ధతిలో డబ్బు కేటాయించడంలేదు. ఇన్‌ఫ్లుయెన్స్ వున్నవారికి మాత్రమే డబ్బు కేటాయించడం సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా మరొక విషయం ఏమిటంటే అక్కడ దేవస్థానంలో వుండే వుద్యోగాలలో ఎస్. సి. లకు గాని, ఎస్. టి లకు గాని సరియైన ప్రాతినిధ్యం లేదు కాబట్టి ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్సు కల్పించి అది సక్రమంగా అమలు అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. అదే గాక హరిజన, గిరిజన జాతులవారికి అర్చకులుగా ట్రయినింగు యిచ్చి వారిని అర్చకులుగా నియమించాలని కోరుతున్నాను. అదే కాకుండా అక్కడ వున్న ఆస్థులు, కట్నాలు మొదలగు రూపంగా వచ్చేవాటిని దేవస్థానం డబ్బులోనుంచి ప్రీమియం కట్టి ఫైర్ నుండి, దొంగతనాల నుండి కాపాడడానికి ఇన్‌స్యూర్ చేయాలని కోరుతున్నాను. ఇక 5 మంది సభ్యులతో మేనేజింగ్ కమిటి వేసారు. దాని అధికారాలు ఎట్లా వుంటాయి? ఎవరు నిర్వహిస్తారు అనే విషయం ఆ క్లాజులో సక్రమ పద్ధతిలో లేదు. ఈ మేనేజింగ్ కమిటీ మెంబర్సులో హరిజనుడుకాని, గిరిజనుడుగాని,

బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిగాని లేక స్త్రీలుగాని వున్నట్లయితే అది సక్రమ పద్ధతిలో నడుస్తుంది. ఇది భారతదేశంలో వున్న పెద్ద దేవస్థానం కాబట్టి దీనిలో అస్పృశ్యతను నివారించి యితరులకు మన ఆంధ్రదేశం మార్గాన్ని చూపించాలి. హరిజనులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశించడానికి అవకాశాన్ని కల్పించాలి, అదే కాకుండా తిరుమల హిల్స్‌లో వుండే ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి ఒక సబ్ కమిటీని కూడా వేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (చంద్రగిరి):—అధ్యక్షా, టి.టి.డి. పై మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తూ కొన్ని విషయాలు మాత్రం మీ దృష్టికి తెస్తున్నాను. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ బిల్లులో ఆ కమిటీలో ఒక వుమెన్ రిప్రజెంటేటివ్‌కు, ఒక ఎస్.సి కి అవకాశం యివ్వడం మంచిదే. గత మూడు, నాలుగు సంవత్సరాలనుండి దేవస్థానం వారు శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి మెయింటెనెన్స్ కోసం గాను 10 లక్షల రూపాయలు యిచ్చారు. కాని ఈ బిల్లులో మాత్రం దానిని రెండున్నర లక్షలు అని పెట్టారు. ఇది చాలా అన్యాయం. ఇప్పటికే యూనివర్సిటీ చాలా డెవలప్ అయింది. కాబట్టి మంత్రిగారు ఈ విషయం కన్సిడర్ చేసి యూనివర్సిటీ మెయింటెనెన్స్ కోసం కనీసం 20 లక్షలైనా యివ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇందులో ఆల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ను గవర్నమెంటు తీసుకోవచ్చు అనే ప్రపోజల్ పెట్టారు. ఇది న్యాయం కాదు. ఎందుకంటే ఇప్పటివరకు కూడా తిరుపతిలోని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అన్నీ కూడా బాగా పని చేస్తున్నాయి. రిజల్ట్స్ కూడా బాగా వస్తున్నాయి, వాటి మెయింటెనెన్స్ కూడా బాగుంది. కాబట్టి ఈ పరిస్థితుల్లో ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ను తీసుకుంటే బిగ్రెస్ అవుతుందే కాని ఇంకేమీ కాదు. మిత్రులు కొందరు చెప్పారు. టి.టి.డి చిత్తూరు జిల్లాలో, అందులోనూ చంద్రగిరి తాలూకాలో వుంది. కాని ఆ తాలూకా వారికి కాని, జిల్లా వారికి గాని ప్రాతినిధ్యం లేకుండా వుంది, కాబట్టి చంద్రగిరి తాలూకాకు, చిత్తూరు జిల్లాకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించాలని మంత్రివర్యులను కోరుతున్నాను. ఇంతకు ముందు టి.టి.డి బోర్డు, మెంబర్స్ వుండగా వేరు వేరు జిల్లాలలో ఎన్నో కల్యాణ మంటపాలు కట్టించారు, టెంపుల్స్ రినోవేషన్ చేయించారు. ఇతర ప్రాంతాలతో పోల్చి చూస్తే చిత్తూరు జిల్లాలో ఇటువంటి పనులు చాలా తక్కువగా జరిగాయి కాబట్టి రాబోయే రోజులలో చంద్రగిరి తాలూకాలోను, చిత్తూరు జిల్లాలోను ఎక్కువగా కల్యాణమంటపాలు కట్టించి, అక్కడి టెంపుల్స్ రినోవేట్ చేయించాలని కోరుతున్నాను. ఇప్పుడు కల్యాణమంటపాలు చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి చంద్రగిరి తాలూకాలోనే కాకుండా అన్ని తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోనూ కల్యాణమంటపాలు కట్టిస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. శ్రీ వెంగళరావుగారి కాలంలో చంద్రగిరినుండి కొండపైకి ఉయ్యాలబాట రోప్ వే వేయాలనే ప్రపోజల్ వుండింది కాని రాజకీయ కారణాలవల్ల ఆ ప్రపోజల్ మానుకున్నారు. కాబట్టి ఇప్పటికైనా మంత్రిగారు ఈ విషయం ఆలోచించాలని

కోరుతున్నాను. తిరుపతిలో రోడ్స్ మెయింటెనెన్స్ బాగా లేనందువల్ల పిల్‌గ్రిమ్స్ ఎక్కువ బాధపడుతున్నారు. వర్షం వస్తే ఆ నీళ్ళలో వెళ్ళడం మరీ కష్టంగా వుంటుంది. కనీసం దేవస్థానం యొక్క డబ్బులైనా ఖర్చుచేసి రోడ్స్ సరిగా మెయింటెన్ చేస్తే బాగుంటుంది. తెలంగాణాలో కె. వి. రంగారెడ్డి జిల్లాను కోస్తాలో విజయనగరం జిల్లాను ఏర్పాటు చేసినట్లుగా దేవుని పేరం బాలాజీ డిస్ట్రిక్టును ఏర్పాటుచేయాలని ఈ బిల్లు ప్రవేశపెట్టిన శ్రీ మయాన వీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ వడ్డె రంగారావు (ఎం. రు.) :- అధ్యక్షా, ఈ బిల్లుపైన పెద్దలు అనేక విధాలుగా మాట్లాడారు. ఐతే నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇప్పుడు దేవాలయానికి వున్న ఆస్తి 80 కోట్లు సంవత్సరానికి 1[illegible] కోట్లు ఆదాయం వస్తుంది. ఈ ఆదాయం న్యాయసంబంధమైందా కాదా అనే విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. న్యాయంగా వుండి దేవుణ్ణి దర్శించడానికి వెళ్ళిన భక్తుల ద్వారా వచ్చే ఆదాయం చాలా తక్కువ. ఎవరయితే ఈ పేద జనాన్ని కొల్లగొడుతున్నారో, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారో, వడ్డీ వ్యాపారం చేస్తున్నారో ఇదంతా లెక్కకు రానటువంటి వారి ధనం. వాళ్ళు హుండీలో లక్షలాది రూపాయలు వేస్తున్నారు. అందువల్లనే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఈ డబ్బంతా నూటికి 8 వంతులుగా వున్న పేదజనాన్ని కొల్లగొట్టేవాళ్ళ ద్వారా వచ్చేదే అని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల ఈ డబ్బంతా దేశంలో కష్టపడి పనిచేస్తున్న పేదవాళ్ళకని నేను మనవిచేస్తున్నాను. వాళ్ళ వద్దనుండి దోచుకున్న కోటీశ్వరులు హుండీలో వేసి మనకు ఎక్కువ ఆదాయాన్ని చూపిస్తున్నారు. అందువల్ల మనం సరియైన విషయాలు ఆలోచించి మార్పులు తేవలసివుంది. ఈ బిల్లులోని క్లాజులలోకి వివరంగా వెళ్ళ పోవడంలేదు రెండు, మూడు సవరణలు తెస్తే బాగుంటుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 13 మంది గల ఒక బోర్డులో కేవలం ఇద్దరిని మాత్రమే కోరంగా పెట్టడం మా అనుభవంలో మేము ఎక్కడా చూడలేదు. ఈ విధంగా ఎప్పుడూ లేనటువంటి దానిని ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టినట్లయితే అప్రతిష్ట పాలౌతుంది. అందుకని కనీసం 5 గురిని కోరంగా పెట్టుకోవాలి. 5 గురు వున్నటువంటి బోర్డుకి ముగ్గురు కోరంగా వుండాలి. ఇన్ని కంపెనీలు వున్నాయి కాని ఎక్కడా కూడా 13 మంది మెంబర్స్ వున్నటువంటి బోర్డుకు ఇద్దరు కోరం అని ఎక్కడా లేదు. కాబట్టి ఈ విషయాన్ని మీరు ఆలోచించి సవరణను అంగీకరిస్తే బాగుంటుందని హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. దేవాలయంలో వచ్చే ఆదాయంలో వారికి వున్న సంస్థలకు కావలసినంత డబ్బు సంతృప్తిగా ఖర్చుచేసి, మిగిలిన దానిని పేద ప్రజానీకం సంక్షేమం కొరకు సద్వినియోగ పరచాలని కోరుతున్నాను. స్కూల్సు ద్వారా గాని, వారికి కట్టేటటువంటి పాఠశాలలో పేద ప్రజానీకానికి అనేకరకాలైన సౌకర్యాలు కలుగజేయాలి. గవర్నమెంటు దగ్గర సరయిన ఫండ్స్ లేవు. లేకపోవడంవల్ల వారికి కావలసిన సౌకర్యాలు యివ్వలేకపోతున్నాము. ఇంకొకటి కూడ తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక్కొక్క

కళ్యాణమంటపానికి రూ. 7 లక్షల, 10 లక్షలు, 12 లక్షలు. 15 లక్షలు ఖర్చు పెడుతున్నారు. వీటిని అనుసరించి ఆ మంటపాలు ఎవరు ఉపయోగించుకుంటారు? ఎవరైతే ధనవంతులు ఉన్నారో, ఎవరికయితే దానిని ఉపయోగించుకోగలిగిన శక్తి సామర్థ్యాలు కలిగినవారు, సంఘంలో పేరు ప్రతిష్టలు కలిగినవారు కళ్యాణ మంటపాలు ఉపయోగించుకుంటారు తప్ప ఎవరికయితే పెళ్ళిళ్లు చేయడానికి స్థలాలు లేవో, ఎవరికయితే కూర్చోడానికి సౌకర్యాలులేవో. ఎవరైతే ఇక్కట్లు పడుతున్నారో వారికి ఏ విధమైన సౌకర్యం కలుగజేయడంలేదు. ఈ కళ్యాణ మంటపాలు చాల నిరుపయోగం అని మనవి చేస్తున్నాను. భారతదేశములో ఉండే మన స్టాండర్డుబట్టి మన ప్రజానీకం యొక్క అవసరాల దృష్ట్యా యిదంతా దుర్వినియోగం అని మనవి చేస్తున్నాను. 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లయితే వారికి నవానను మొత్తము ఇంటికి 10 వేల రూపాయలు ఖర్చుపెట్టి చక్కని కాలనీ నిర్మాణం చేయవచ్చు. అక్కడ ఒక దేవాలయము కట్టవచ్చు. వారిని కూడ భక్తి పరులు చేయవచ్చు వారి దరిద్రాన్ని తీర్చడానికి దేవాలయ సొమ్ము, ప్రజాసొమ్ము ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న కాలాన్ని బట్టి మన యొక్క దృక్పథం మారాలి. మన ఆలోచనాశక్తిని మార్చుచేసుకోవాలి ఈ విధంగా మార్పుచేసుకొని దేవాలయానికి వచ్చే సొమ్మును ఈ ఖర్చులంతా తీరిపోను మిగిలిన సొమ్మును ప్రజల యొక్క సౌకర్యాల కోసము ఖర్చుపెట్టడం కొరకు ప్లాన్ చేయాలని మనవిచేస్తున్నాను. ఈ దేశములో మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకొన్న వేంకటేశ్వర విశ్వవిద్యాలయమునకు రెండున్నర లక్షల రూపాయలు యిస్తాము అంటె ఎంత న్యాయం? ఎందుకుగాను ఈ ఆలోచన వచ్చినది. ఈ దేశంలో ఉండే విద్యార్థులను ఏమిచేయదలచుకున్నారు? తిరిగి ఒకసారి ఆలోచించండి. మినిమం 7 లక్షల రూపాయలు యివ్వాలి. ఒక్కసారి రెండున్నర లక్షల రూపాయలు దింపేస్తే మిగిలిన సొమ్ము అంతా, ఈ కోట్ల రూపాయలన్నీ ఏమిచేయాలి అనుకుంటున్నారో నాకు అర్థంకాలేదు. సక్రమమైన మార్గాన్ని ఉపయోగించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? ఈ సొమ్మును కూడగట్టి ఎవరికి పెట్టాలని ఆలోచిస్తున్నారు? ఆలోచిస్తే చాల దుర్వినియోగముగా వున్నది. వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆ దేవుని పేరుతో వున్నది. కనీసము 10 లక్షల రూపాయలు సంవత్సరానికి కేటాయిస్తే బాగా వుంటుందని సలహాపూర్వకంగా మనవి చేస్తున్నాను. వెంకటేశ్వర స్కూల్స్ అనేపేరుతో ఎలిమెంటరి పాఠశాలలు నడుపుతున్నారు గవర్నమెంటుస్కూల్స్ నడపలేకపోతున్నాము. 50 మందికి ఒక మాస్టర్‌ను పెట్టి నానా అగచాట్లు పడే మనం ఆ స్కూల్స్ మనం తీసుకుంటే సక్రమంగా ఉండవు. ఆ సమస్య తీసుకోకుండా మర్యాదగా నడపడం బాగా ఉంటుందని సలహా ఇస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (బన్సవాడ):—అధ్యక్షా, ఈ చట్టం ఎంతవరకు 'కాన్‌స్టిట్యూషనల్‌'గా వున్నదనే విషయంకూడా ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

How far it is correct to single out an endowment from all other endowments and make a separate statute when compared to other statutes. This is the legal point. There are so many endowment institutions in our State. There is a separate Endowments Act in this endowment also is dealt with under a separate chapter and one Endowments Act was applicable to all endowments in the State. Now only T.T.D. is being made subject to a separate statute. So there will be differences and discrimination in the administration of endowments. So it is permissible under Art. 14 of the Constitution which lays down that there should be equality before law. ఈ యాస్పెక్టను పరిశీలన చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. సెక్షను 47లో Endowment Act ceases to apply to TTD అన్నారు. This is self contained Act అని ఎండోమెంట్స్ యాక్టు అప్లికబుల్ కాదు ఈ సెక్షను ప్రకారం అయితే యిందులో సెల్ఫ్ కంటెయిన్డ్‌గా ఎన్ని ప్రొవిజన్స్ లేవు? ట్రస్టీల మధ్య మహంతుల మధ్య తగాదా ఉత్పన్నం అవుతుంది, దీని పరిష్కారం ఎంత వరకు కమిషనర్, సివిల్ కోర్ట్స్ చేసే అధికారం వున్నది. ఎండోమెంట్స్ యాక్టులో వున్నది. అలాంటి వివాదాలు ఉత్పన్నం అయినప్పుడు ఎలా పరిష్కారం చేయాలో ఈ యాక్టులో లేదు. ఎండోమెంట్ యాక్టులో టి.టి.డి. సెక్షన్స్ ఒమిట్ చేసి యితర ప్రొవిజన్స్ ఆఫ్ ఎండోమెంట్ యాక్టు అని పెట్టి ఉంటే చాల బాగా ఉండేదేమో? ఎండోమెంట్ యాక్టు యింప్లిమెంట్ చేయడంలో ఉత్పన్నం అయిన సమస్యలను ఆ చట్టం ప్రకారం టి. టి. డి వ్యవస్థను డీల్ చేయడానికి ఈ ప్రొవిజన్ ఉపయోగపడి ఉంటుంది. The Act shall cease to apply to TTD. అది నా అభిప్రాయంలో చట్టరీత్యా కొన్ని చిక్కులు, యిబ్బందులను కలిగిస్తున్నది. అందువల్ల యిది పరిశీలన చేయాలని మనవి చేస్తున్నాను. Sec. 23: All moneys to be invested in securities in accordance with the guide lines as may be issued by the Government in this behalf. బ్యాంక్‌లో ట్రెజరిలో డిపాజిట్ చేయడం. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే యింటరెస్ట్ వస్తుంది. దివాళా తీసే కంపెనీలలో సెక్యూరిటీస్ పెడితే దివాళా తీస్తే ఏమి అవుతుందో పరిశీలన చేయండి అని మనవి చేయదలచుకున్నాను. ఆ ప్రమాదం వున్నది. డబ్బును దుర్వినియోగం చేసి టి.టి.డి.ని దివాళా కంపెనిగా సిద్ధం చేసే ప్రమాదం లేకుండా చేయమని మనవి చేస్తున్నాను కోరం విషయంలో ఒక ఆర్డర్‌లో చేయాలంటే రెండు బదులు more than half అని పెడితే బాగా ఉంటుంది. కమిటీకి మూడు, బోర్డుకు 18 కాబట్టి ఏడుగురు అని పెడితే బాగా ఉంటుంది.

Section 44 - "Save as otherwise expressly provided in this Act no notification issued, order passed, decision made, proceedings or action taken, or other things done under the provisions of this Act by the Government, the Board, the Committee, the Executive Officer shall be liable to be questioned in any court of law." కోర్టు ఆఫ్ లా

కు పోకుండానే ప్రొవిజన్ పెట్టారు. ఆ యాక్ట్‌లోనే 9వ షెడ్యూల్‌లో ఈ ప్రొవిజన్ వున్నది. కాన్‌స్టిట్యూషన్‌లో 9వ షెడ్యూల్‌లో యిన్‌క్లూడ్ చేసే చట్టాలకు కోర్టుకు వెళ్లకుండా నిరోధించే అవకాశం వున్నది. చట్ట రీత్యా అవకతవకలు జరిగితే కోర్టుకు వెళ్లకుండా వుండనేది ఎంతవరకు కాన్‌స్టిట్యూషనల్? కోర్టులో ఎంతవరకు నిలబడుతుంది? ఈ సెక్షన్. అది కూడ పరిశీలన చేసుకోమని మనవి చేస్తున్నాను. ఇంకా కొద్ది టైమ్ ఉంటే బాగా స్టడీ చేసే అవకాశం ఉండేది సెలక్ట్ కమిటీకి పంపి ఉంటే బాగా ఉండును. ఇప్పటికైనా పరిశీలించి సెల్ఫ్ కంటెయిన్డ్ యాక్ట్‌గా రూపొందించే దానికి, ఏ ఉద్దేశ్యాల కొరకు టి. టి. డి. వున్నదో ఆ ఆశయాల కొరకు దుర్వినియోగం కాకుండా దానిని నిర్వర్తించే ఆలోచన చేసి తీవ్రమైన కట్టుదిట్టాలు చేస్తారని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి:— గౌరవనీయ అధ్యక్షా, మన పెద్దలందరు దేవస్థానం బిల్లు గురించి మాట్లాడి ఉన్నారు. ప్రస్తుతం ఆ దేవస్థానంలో ఉన్న స్నానాలు చేసే కోనేరు అపరిశుభ్రతగా ఉన్న విషయం తమకు విన్నవించుకుంటున్నాను. అనేక మంది యాత్రికులు వచ్చి స్నానం చేసి పవిత్రంగా ఉండే దానికి బదులు అపవిత్రం చేసుకొని వెళుతున్నారా అనే సందేహం నాలో వున్నది. అంటు వ్యాధులు ఉన్న వారు కూడ అదే నీటిలో స్నానం చేయడంవల్ల అక్కడ వచ్చే అనారోగ్యం మీకు తెలుసు. అందుచేత దానిని శుభ్రపరచే విషయం అమలులోకి తీసుకురావాలని విన్నవించుకుంటున్నాను. స్త్రీలకు ఎక్కువ ప్రాముఖ్యత లేదు. స్త్రీలు స్నానాలు చేసేటప్పుడుగాని, విశ్రాంతి గదులు గాని అక్కడ లేకుండా పోతున్నాయి. వాటన్నిటిని తమరు దృష్టిలోకి తీసుకోవాలని విన్నవించుకుంటున్నాను. యాత్రికులు యిచ్చే డబ్బుతో స్త్రీలకు, తదితర యాత్రికులకు, అక్కడ హాస్పిటల్స్‌లో బెడ్స్ ఎక్కువ పెంచి థియేటర్స్ అభివృద్ధిలోకి తీసుకురావాలని మనవి చేస్తున్నాను. విశ్వవిద్యాలయంలో కూడ అనేక లేబరేటరీస్ కావలసినటువంటివి అభివృద్ధిలోకి తీసుకురావాలని తమరిని కోరుతున్నాను. ఈనాడు వచ్చే ఆదాయంతో అక్కడ హరిజనులకు గిరిజనులకు, తదితర పేద వర్గాలకు యిళ్లు వేయించాలని మనవి చేస్తున్నాను. యాత్రికులు ఎంతో డబ్బు చెల్లిస్తున్నారు. అక్కడ లడ్డూలు, ప్రసాదం, రాళ్ళు రప్పలతో, కల్మషంతో చేస్తున్నారు. అదిమంచిగా లేదని, దానిని సరిగా చెయ్యాలని నేను మీద్వారా మనవిజేస్తున్నాను. మా పార్టీ తరపున యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలని నేను మీద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

12-20 p. m. శ్రీ వి. బాలయ్య (కామరెడ్డి) — అధ్యక్షా, హిందూదేశం, హిందూధర్మం హిందూ సంస్కృతికి చాలా ప్రాచీన చరిత్ర వుంది. ఈ ధర్మాన్ని రక్షించడానికి ఎందరో మహర్షులు, మహాత్ములు ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం భారత దేశంలో మఠాధిపతులు, పీఠాధిపతులు, జగద్గురువులు, దేవాలయాల పెద్దలు అనేక మంది వున్నారుగాని, యీ ధర్మాన్ని రక్షించడానికి, యీ ధర్మాన్ని ప్రచారం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు లేదు. ప్రస్తుతం, యావద్భారతంలో అందులోను ముఖ్యంగా మన ఆంధ్రదేశంలోనున్న తిరుమల తిరుపతి

దేవస్థానం కొంత పని హిందూ ధర్మ ప్రచారనిమిత్తం చేపట్టింది. అయితే, సమగ్రమైన పద్ధతిలో, హిందూ మత ప్రచారం, ధర్మ ప్రచారం జరగవలసివున్నదో ఆ పద్ధతిలో మాత్రం జరగడంలేదు. మనకు మన ప్రాచీన మహర్షులు యిచ్చిన వేదాలు, స్మృతులు, ఉపనిషత్తులు వున్నాయని వింటున్నాం. అవి కేవలం సంస్కృతంలో వున్నవి. అవి సాధారణ ప్రజలు చదవుకోవడానికి వీలయిన తెలుగులోగాని, మిగతా భాషలలోగాని లేవు. వేదాలగురించి మేమువిన్నాం గాని వాటిని చదువుకునే అవకాశం మాత్రం కలగలేదు. తిరుపతి దేవస్థానానికి కోట్ల కొలది ఆదాయం వున్నది కాబట్టి యీ వేదాలు, స్మృతులు, ఉపనిషత్తులు ఇతర పవిత్ర గ్రంథాలను సాధారణ ప్రజలు చదవుకునే విధంగా సాధారణమైన భాషలోకి అనువదింపచేసి, ప్రచారంచేసి ప్రజలంతా చదువుకునే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. క్రైస్తవులు బైబిల్ ఉచితంగా యిస్తూ వారి మత ప్రచారం సాగించుకుంటున్నారు. చర్చిలు నెలకొల్పి ప్రచారం చేస్తున్నారు, ఇంకా అనేక విధాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. మహమ్మదీయులు ఖురాని షెరిఫ్ ప్రచారం చేస్తున్నారు ప్రజలలో. హిందూమతం, ధర్మాలకు సంబంధించి మాత్రం ఆ విధంగా ప్రచారం జరగడంలేదు. కనీసం తాలూకా కేంద్రాలలోనయినా, ఒక వేద పాఠశాల, ఒక సంస్కృత పాఠశాల, ఒక గీతా పాఠశాల ఏర్పాటు చేయాలని, దానితోపాటుగా ప్రతి తాలూకాకు ఒక హిందూ ధర్మ ప్రచారకున్ని తిరుపతి దేవస్థానం తరఫున ఏర్పాటు చేయాలని నేను మనవిచేస్తున్నాను. కోట్ల కొలది వున్న ఆదాయాన్ని ముఖ్యమైన పనులకు వినియోగించడంలేదు. కేవలం ధర్మ సత్రాలు, కళ్యాణ మంటపాలు కట్టడం వలన లాభంలేదు. విద్యా ప్రచారంవలన లాభం కలుగుతుంది. దేశానికిమేలు కలుగుతుంది. అలాగే, ప్రతి తాలూకాలో ఒక ప్రచారకున్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఇంక, మన ఆంధ్రదేశంలో కొన్ని వేల సంఖ్యలో దేవాలయములు శిథిలావస్థలో వున్నాయి. అటువంటి శిథిలావస్థలోవున్న దేవాలయాలకు సంబంధించి ఆయా చోట్ల కమిటీలనువేసి వాటిని పునరుద్ధరిస్తే దేశానికి, జాతికీ మేలు కలుగుతుందని చెబుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :— అధ్యక్షా, హిందూ ధర్మమే నశించిపోతే, ప్రపంచంలో ధర్మమే నశించి పోతుంది. హిందూ మత మనేది... Hinduism is not exactly a religion. It is a way of thought.. ఈ మధ్య కాలంలో స్వామి వివేకానందుడు జన్మించి వుండకపోతే హిందూమతం, హిందూ ధర్మం పూర్తిగా నశించిపోయేవి. చికాగో నగరములో జరిగిన సర్వమత సమావేశంలో స్వామీ వివేకానందుడు Hinduism is a universal religion హిందూయిజం యూనివర్శిఎల్ రెలిజియన్ అని ప్రూఫ్ చేశారు. ఇంత సెక్యులరిజం అంటే మతం నశించిపోవడం కాదు. మత సహనం కావాలి. హిందూ మతాన్ని, మత సహనాన్ని రక్షించవలసిన అవసరం వుంది

ఈరోజున తిరుపతి దేవస్థానానికి వచ్చే భక్తులలో హిందూమతం పై పూర్తిగా నమ్మకం వున్నవారు వస్తారు. అందుచేత ఆ ధనాన్ని కేవలం హిందూ మత ప్రచారం నిమిత్తం వెచ్చించాలి. మరొక దానికి కాదు. ఈనాడు రష్యా, అమెరికాలలో కూడ భగవద్గీత, రామాయణాదులను వారు పారాయణం చేస్తున్నారు. భారతదేశంలో మాత్రం హిందూ మత ప్రచారానికి ప్రయత్నాలేమీ సరిగా జరగడం లేదు. క్రైస్తవ మతం కొరకు లక్షలా కోట్లాది ఖర్చు పెడుతున్నారు. మతం మార్పిడి జరుగుతూ, చివరికి హిందూ మతం నశించి పోయే పరిస్థితి వస్తున్నది. అందుచేత దేవస్థానం డబ్బును ఇంకొక దానికి వెచ్చించడానికి వీల్లేదు. ప్రాంతాలకు, పతర్వాతా దీనిని వినియోగించవలసిన అవసరం లేదు. మొట్టమొదట హిందూ ధర్మ ప్రచారం కొరకు గీత ప్రచారం కొరకు దీనిని వినియోగించాలి.

భారతదేశంలో ఈనాడు ఒక వివాదం ఏర్పడింది, అది ఏ భాష వుండాలనేది, హిందీ వుండాలంటున్నారు. Sanskrit is the mother of all languages సంస్కృత భాష అనాదిగా వున్న భాష. సంస్కృతం మాట్లాడిన రోజులు వున్నవి. అందుచేత దక్షిణ భారత దేశంలో మన హిందీని మాట్లాడడానికి వీల్లేదు. హిందీ నేషనల్ లాంగ్వేజ్‌గా వుండటానికి వీలేదు. సంస్కృతాన్ని పునరుద్ధరించవలసివున్నది. ఇందులో 2-వలో చెప్పింది చాలా తప్పు. దేని కొరకయితే భక్తులు డబ్బు యిస్తున్నారో దానికొరకే ఖర్చు పెట్టాలి. హరిజన వాడలలో దేవాలయాలు కట్టమనండి, భగవద్గీత, రామాయణం గురించి చెప్పండి. దీని నుండి స్కూల్సు, ఇళ్ళు కట్టడం ధర్మం కాదు. ధర్మం నశించి పోతున్నది. హిందూ మతంకొరకు, ధర్మంకొరకు యిది ఖర్చు పెట్టాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ధనరాజు (ఆచంట) :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. మొత్తం భారతదేశంలోనే గాక, ఆసియా ఖండానికి అంతటికి పవిత్రమైన దేవస్థానంగా ఏర్పడడానికి దీనికి అవకాశాలున్నాయి. ఈ దేవస్థానంయందు అచంచలమైన భక్తి విశ్వాసాలతో ప్రజలు దైవ సాన్నిధ్యానికి వారికి కావలసిన కోరికలతో వెళ్ళి, అక్కడ హుండీలో వేస్తున్న ధనం యీనాటికి ఎంతో అభివృద్ధి చెందుతున్నది. ఈ విషయాన్ని గమనించిన కొంతమంది యీ ధనాన్ని కూడా దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అలా జరిగేది కూడా ఆ విషయమై దేవస్థానంలో తగిన కట్టుబాట్లు వుండాలని నేను మనవిచేస్తున్నాను. ఈ దైవం విషయంలో ముఖ్యంగా హరిజనులకు కూడా ఎంతో ప్రీతిపాత్రమైన పాత్ర వుంది. అయితే చాలామంది కి దైవాన్ని దర్శించవచ్చే ఆర్థిక స్తోమతు లేదు. ప్రతి హరిజనవాడలోను రామాలయమో మరొక ఆలయమో నిర్మించి వాటి ద్వారా హరిజనులలో భక్తి ప్రపత్తులు కలిగేటు ప్రభుత్వం వారు కృషి చేయాలని మనవిచేస్తున్నాను. దేవస్థానం భూములు లక్షల ఎకరాలు భూస్వాముల చేతుల్లో ముడిపడి ఉండడం వల్ల పేదవర్గాలకు వ్యవసాయ కూలీలకు వ్యవసాయం

12-30 p. m.

చేసుకోడానికి కొంచెం భూవసతి కూడా లేకుండా పోతున్నది. ధనవంతుల చేతులలో వందలాది ఎకరాలు అట్లాగే వుంచడం ధర్మం కాదు. ప్రజలకు దేవుని యందు విశ్వాసం కోల్పోయే అవకాశం ఉంది కనుక దేవాదాయం భూములను ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకుని పేద వ్యవసాయ కార్మికులకు తలో రెండెకరాలు యిస్తే వారు సేద్యం చేసుకోవడమే కాకుండా దేవునియందు భక్తి విశ్వాసాలతో ఉండడానికి అవకాశం ఉంది. ఇప్పుడు భూములను చేసి వచ్చే ఆదాయం దేవస్థానాలకు ముట్టడం లేదు. భూస్వాములు కోర్టులలో ప్రవేశించి శిస్తులు వండలేదని ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారు. వీటిని పరిశీలించి దేవాదాయం భూములను ప్రభుత్వం తీసుకుని వ్యవసాయ కూలీలకు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా, ఈ బిల్లును ప్రత్యేకంగా ఆర్డినెన్సుద్వారా తీసుకురావలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం ప్రజలకు భయపడదు. వెంకటేశ్వర దేవునికి కూడా భయపడకుండా వారిష్టం వచ్చినట్లు అధికారం దుర్వినియోగం చేస్తున్నారు. దేవస్థానాలకు సంబంధించి మంత్రిగారున్నారు, వేరే డిపార్టుమెంటు ఉంది, వారిద్వారా అన్యాయాలు అక్రమాలు ఏమైనా జరిగితే కరెక్టు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ బిల్లు రాజకీయోద్దేశాలతో తీసుకువచ్చింది. ఇందులో చెప్పబడిన కమిటీలో ఆఫీషియల్సు ఎక్కువగా ఉన్నారు. అనధికారులు తక్కువగా ఉన్నారు. వారికి విలువ లేకుండా చేసారు. అధికారులైతే తమ చెప్పుచేతల్లో ఉంటారని అనధికారులైతే ఉండరని ఈవిధంగా చేసారని భావిస్తున్నాను. 13 మందిలో ఇద్దరుంటే చాలును కోరం సరిపోతుంది అన్నారు, ఇది చాలా అన్యాయం. మూడవవంతు కోరం ఉండాలి. కనీసం ఐదుమంది ఐనా ఉండాలని పెట్టాలని కోరుతున్నాను. ఇంతకపూర్వం ఎడ్యుకేషను క్రింద 10 లక్షల వరకూ ఇస్తూండేది ఇప్పుడు రెండున్నర లక్షలకు తగ్గించారు. ఇది అన్యాయం. ఇది ప్రజలనుంచి వచ్చిన డబ్బు ఇది వారికి ఉపయోగపడేటట్లు చూడాలి. విద్య అనేది చాలా ముఖ్యమైనది. దానికి ఖర్చు చేయాలి. ఇదివరకు మాదిరిగా 10 లక్షలకు పెంచాలని కోరుతున్నాను. ఇప్పుడే రంగారావుగారు చెప్పారు—పేద ప్రజలను కొల్లగొట్టి హుండీలో వేసిన డబ్బు పేద ప్రజల ప్రయోజనానికి ఉపయోగించాలని కోరుతున్నాను. ఇక్కడనుంచి మంత్రులతో నుంచో ఉద్యోగులనుంచో చీటీ తీసుకు వెడితేనే అక్కడ దేవుని దర్శనం దొరుకుతుంది. సామాన్య జనానికి దర్శనం దుర్లభమైపోయింది. ఐదారు గంటలు కనీసం క్యూలో ఉండాలి. సామాన్య జనానికి దర్శనందొరికే సదుపాయం కల్గించాలని కోరుతున్నాను, దేవస్థానం కమిటీలో అనధికారులకు ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. దేవస్థానం నిధులను విద్యకు ప్రజలకు ఉపయోగపడే సంస్థలకు ఖర్చు చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) :—అధ్యక్షా, చెన్నారెడ్డిగారికి దేవునిపై మహా భక్తి. స్వాములంటే మరీ భక్తి. ఆయన స్వాములను దేవుళ్ళనుకూడ ఆర్డినెన్సు నుండి విముక్తి చేయలేదు. ఈ ఆర్డినెన్సు తీసుకురావలసిన అవసరం

లేకంటె, రాజకీయ కారణాల వల్ల దేవునిపై కూడా ఆర్డినెన్సును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లు ఆసనం పై రుద్ది పాస్ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దేవునిపై నమ్మకం ఉన్నవారు, నమ్మకం లేనివారు అందరూ మాట్లాడారు. దేవునిపై నమ్మకం లేనివారు దేవుని ఆస్తులను మాత్రం జాగ్రత్తగా కాపాడాలి అన్నారు. జైపాల్ రెడ్డిగారు తనకు దేవునిపై నమ్మకం లేదన్నారు. మార్క్సిస్టు ఓంకార్ గారు నమ్మకం లేదన్నారు కాని దేవుని ఆస్తులను రక్షించాలి అన్నారు. ఆధునిక యుగం పేరుతో ప్రోగ్రెసివ్ మెంటాలిటీ అంటూ ఇక్కడ ఏది చెప్పినా ఇండ్లవద్ద ప్రోగ్రెస్ కనపడదు, డెమాక్రసీ కనపడదు. బైట పోజులు కొడుతుంటాము. బైటకు నాస్తికులం అంటూ లోపల ఆస్తికులు కొందరు. నాస్తికులమని చెప్పుకునే వారి భార్యలు తెల్లవారున లేచి 3 గంటలు పూజలు చేస్తుంటారు. ఏమిటంటే వారికి స్వతంత్రం ఇచ్చాం అంటారు. భార్య చేసే పూజా ఫలమే భర్తకు దొరుకుతుంది. నాస్తికత్వం, ఆస్తికత్వం అని చెబుతూ ఉంటారు. భార్యల వెంబడి పోతారు. శాసన సభ్యుడు ఎస్.వి.కె. ప్రసాదు గారు తిరుపతి వెళ్లారు, భార్యతో వెళ్లాను అన్నారు.

శ్రీ ఎం. ఓంకార్ : ఒక విషయం - చరిత్రాత్మక స్థలాలను దర్శించడం అనే మార్క్సిస్టులకు గల ఆసక్తులలో ఒకటి. మేము నాస్తికులం ఐనప్పటికి ప్రాచీన కాలంలో వర్ధిల్లిన శిల్ప, కళా వైభవం, వారి జీవన పరిస్థితులు చూడడానికి వెడుతూంటాము. చూసిన ప్రతిదానికి దైవత్వం ఆరోపిస్తే మేము మరొకటి ఆరోపించవచ్చును. వారు నా వద్దకు వచ్చి తరుచు మాట్లాడుతూంటారు. అందువల్ల నాస్తికుడు అవుతారా?

శ్రీ సి. జంగారెడ్డి :— మిత్రులు ఓంకార్ గారు చారిత్రికముగా చూడడానికి వెడితే ఎవరికి అభ్యంతరం లేదు. కేవలము ఆస్తికులు యిచ్చే డబ్బు, ఇన్‌కం
12 40 p.m. టాక్సు వారికి, పోలీసు వారికి భయపడి యిచ్చేది కాదు. దేవునికే భయపడి పదింతలుగా సంపాదించినది యిచ్చేది కావచ్చు. శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత ఎంతమంది తిరుపతి వెళ్లి గుళ్లు కొట్టించుకుని వస్తారో సభకు తెలుసు. గెలిచినవారికి దేవునిపైన నమ్మకము. దేవునిపైన నమ్మకముకొద్దీ భక్తులు డబ్బు యిస్తున్నారు. ఆ డబ్బును ప్రభుత్వం యితరత్రా ఉపయోగించకుండా యాత్రికుల సౌకర్యము కోసము, ధర్మ ప్రచారం కోసము ఉపయోగించాలి. దేవునిపైన సంపూర్ణముగా నమ్మకము వున్న వారినే బోర్డులో వేయాలి. నమ్మకము లేనివారిని వేస్తే దేవాలయాన్నే స్వాహా చేస్తారు. హిందూ మతముమీద నమ్మకం వున్నవారినే వేయాలి. ముస్లిమ్ లాను మనము పుట్టుకొనడం లేదు. అదే పెర్సనల్ లా అంటున్నారు. అట్లాగే పార్లమెంటులో మత మార్పిడి పైన్న నాన్ ఆఫిషియల్ బిల్లును తీసుకువస్తే దానిని విత్‌డ్రా చేయించాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల భక్తులిచ్చిన డబ్బును హిందూధర్మమును పరిరక్షించడానికి ఉపయోగించాలి. దేవస్థానము భగవద్గీతను ప్రింట్ చేయించి రు. 2 లకు సప్లయి చేయడం, సంస్కృతములో వున్న పుస్తకాలను తెలుగులోకి, యితర భాషలలోకి

ట్రాన్స్‌లేట్ చేయించి, హైందవ మతములో వున్న గొప్పతనాన్ని తెల్సుకోవడానికి అవకాశం కల్పించాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాల మంచి ఆదర్శవంతము, విప్లవాత్మకమైన బిల్లు అనడంలో సందేహం లేదు. దీనికి మన ప్రభుత్వాన్ని, ప్రభుత్వంలో వున్న మంత్రిగారిని అభినందించవలసిన అవసరం ఎంతైనా వుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఏర్పడినప్పటినుంచి దేవస్థానం నిర్వహణ కమిటీపైన అనేక ఆరోపణలు, అనుమానాలు వింటున్నాము. ఇక్కడ అనేక తర్జనభర్జనలు జరిగాయి. లడ్డు దగ్గరనుంచి బంగారము అమ్ముకొనే విషయం వరకు ఆరోపణలు విన్నాము. సరియైన పరిపాలనా దక్షత లేక పాత చట్టమునే పట్టుకుని యిన్నిరోజులనుంచి నడిపించారు. ఆర్డినెన్సుద్వారా తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చిందని చాలమంది సభ్యులు అన్నారు. రోజుకు తిరుపతికి 20, 30 వేల మంది యాత్రికులు వస్తున్నారు. సంవత్సరానికి 14 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. ఆ ఆదాయమంతా సక్రమపంథాలో ఉపయోగించుకొనడానికి అవసరమైన మార్పులు తీసుకురావాలనే ఆలోచన చేసినపుడు ఎందుకు ఆర్డినెన్సు ద్వారా తీసుకువచ్చారని అడగడం చాల హాస్యాస్పదముగా వుంది. అన్ని విధాల ప్రజలకు ఉపయోగపడే బిల్లు యిది. దేవుని దర్శనము చేసుకొనడమే కష్టముగా వుందని చెప్పారు. మిత్రులు నరసింహారెడ్డిగారు ఈ మధ్య అక్కడకు వచ్చి వున్నారు. అర్ధగంటలో దర్శనం చేసుకొనే అవకాశమును ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసినది. తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసినప్పటినుంచి ప్రభుత్వ యంత్రాంగము కూడా బాగా పని చేయడం జరుగుతున్నది. ఉద్యోగులలో కూడ ఆశాకిరణము కన్పిస్తున్నది. ప్రభావతమ్మగారు కొన్ని మంచి సూచనలు చేశారు. వాటిని ఆమోదించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అయ్యపురెడ్డి (పాణ్యం) :— అధ్యక్షా, ఈ బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి పంపి సావకాశముగా, సావధానముగా పరిశీలించడం చాల అవసరమని విన్నవిస్తున్నాను. బిల్లులన్నీ ఆర్డినెన్సుల ద్వారా తీసుకువచ్చారు. సావకాశముగా పరిశీలించి డ్రాఫ్టు చేయలేదు. పద జాలములో అయితేనేమి, సెక్షన్స్‌ని రూపొందించడంలో అయితేనేమి సరియైన విజ్ఞతను ప్రదర్శించలేదనుకొంటున్నాను. అడ్వకేట్ జనరల్‌గాని, లా సెక్రటేరియట్ గాని కష్టపడి చేసినట్లు కన్పించదు. బిల్లుకు సృష్టి, స్థితి, లయకారుడు అంతా సెక్రటరీగారు లేకపోతే సెక్రటేరియట్ డిపార్టుమెంటులో వున్నవారు వున్నట్లు కన్పిస్తున్నది. దీనిలో వున్న అధికారాలన్నీ కేవలము ఏకవ్యక్తిగా కేంద్రీకరింపబడుతున్నాయి. ఈ చట్టము అమలులోకి వచ్చిన తరువాత ఎండోమెంట్ కమీషనర్‌కి తిరుపతి దేవస్థానానికి సమ్మంధము సంబంధం వుండదు. కమిటీలో మెంబరుగా వుండవచ్చును కాని అంతకు మించిన సంబంధము వుండదు. దీనిలో చాల ఆశ్చర్యకరమైన ప్రొవిజన్స్‌ని పెట్టారు. సెక్షన్ 43, 44 చూడండి.

Section 44 : Save as otherwise expressly provided in this Act no notification issued, order passed decision made, proceedings or action taken, or other things done under the provisions of this Act by the Government, the Board, the Committee, the Executive Officer shall be liable to be questioned in any court of law. ఏ ఆర్డరులోను లేని అధికారాలను సొంతం చేసుకుంటున్నారు. వారు ఏమి చేసినప్పటికి కూడ బోర్డు కాని, మెంబర్స్ కాని, కమిటీ కాని ఎవరు చేసినా కూడ కోర్టుకు పోయి న్యాయాన్యాయాలను ప్రశ్నించేదానికి వీలులేదు. కాని సెక్షన్ 43 దీనికి పూర్తిగా విరుద్ధముగా వుంది.

Save as otherwise expressly provided in or under this Act, nothing herein contained shall affect any established usage, custom, tradition or ritual of any temple or the rights, honours, emoluments and perquisite to which any person may, by custom or otherwise, be entitled in such temple.

అంటే ఎవరైనా తమ హక్కులు ట్రెడిషన్స్, రిచ్యువల్స్, ఆనర్స్ తమకు జరగలేదంటే కోర్టుకు పోయి అన్యాయం జరిగింది అంటే హైకోర్టులో రిట్ వేసి న్యాయమును పొందించుకొనడానికి 44 ప్రకారం అవకాశము లేదు. కాని 43 లో it shall not effect except to the extent that is provided in the Act. రిచ్యువల్స్ కాని, ఆనర్స్ కాని, ట్రెడిషన్స్‌కి కాని భంగము కల్గించడానికి వీలు లేదని వుంది. ఏది రిచ్యువల్, ఏది ట్రెడిషన్, ఏది ఆనర్ అనేది నిరూపించుకొనడానికి కాని అవకాశం లేక బోర్డు లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చెప్పినదే వేదమవుతుంది. వారు చెప్పినదే సంప్రదాయం అవుతుంది. ఎఫెక్టు అయినవారు కోర్టుకు 2.50 p.m. పోవడానికి వీలులేదు. సెక్షన్ 44 ఎందుకు పెట్టారు ? దీని పరిణామాలు ఏమిటి ? కానిస్టిట్యూషనల్‌గా నిలబడుతుందా ? స్పెషల్ కోర్ట్సు బిల్సు పాస్ అయినపుడు ఓహోహో అని పెద్ద గందరగోళం చేశాం. ఇది దాని తలదన్నింది. ఈ బిల్లు చూసి ఆ బిల్లు చూస్తే ఆ ప్రొవిజన్స్ చాల మంచివి, సరియైనవి అని చెప్పవలసి వుంటుంది. దీని సారాంశం చెప్పండి. అప్పీల్స్, రివిజన్ అండ్ రెవ్యూ సెక్షన్ 88 క్రింద గవర్నమెంటుకు రివిజన్ పవర్స్ సెక్షన్ 84 క్రింద రివ్యూ పవర్స్ వున్నాయి. ఎప్పుడు ఏది కావాలంటే దానిని మార్చుకొనే సర్వాధికారాలు సెక్షన్ 84 క్రింద వున్నాయి. ఈ రోజు గవర్నమెంటు ఒక అర్డరు పాస్ చేసి సెక్షన్ 84 క్రింద దానిని మరునటి రోజు రద్దు చేయవచ్చు. ఆ మరునటి రోజు మరల దానిని రద్దు చేయవచ్చు. వారి ఇష్టమైనప్పుడు ఇష్టమైనట్లుగా రద్దు చేయవచ్చు. ఈ బిల్లు ద్వారా తిరుమల తిరుపతి, దేవస్థానంపై సంపూర్ణ అధికారాన్ని సెక్రటేరియట్ లెవెల్‌కు కేంద్రీకరించుకొంటున్నారు. సాధారణ పౌరునికి గల హక్కులు రద్దు అయి దేవస్థానం పూర్తిగా మంత్రిగారికి లేదా ముఖ్యమంత్రిగారి స్వాధీనం అయ్యేట్లుగా ఈ బిల్లు రూపొందించబడింది. వారు చేసే యాక్టును ఎవరూ ఛాలెంజి చేయటానికి వీలు లేదు. ఎవరూ కోర్టుకు

పోరాటానికి వీలు లేదు ఇంత నియంతృత్వంతో. ఏకృపగా అధికారాన్ని ఇచ్చిన బిల్లును ఇటీవల 10 సంవత్సరాలలో నేను ఎప్పుడూ చూడలేదు. అన్ని అధికారాలు నా చేతులో పెట్టుకొంటాను. దేవుడ్ని కూడా శాసిస్తాను అని చెప్పే నేనెప్పుడూ చూడలేదు. మూడు నామాలు నిలువుగా కాదు అడ్డంగా పెట్టుకోవాలి అని చెప్పినా అడిగే హక్కు ఎవరికీ లేదు. అటువంటి ప్రొవిజన్స్ బిల్లులో పెట్టారు. ఇక బిల్లులో ఉపయోగించిన పదజాలం చూస్తే ఆ ఇంగ్లీషును ఎంత స్వేచ్ఛగా వాడుకొన్నారో అర్థం అవుతుంది "దేవస్థానమ్స్". "కానుకాస్" ఇవి తెలుగు మాటలా ఇంగ్లీషు మాటలా లేక సంస్కృతమా? పిల్ల అయితే పిల్లాస్, దండ అయితే దండాస్, లడ్డు అయితే లడ్డూస్ అని మీ ఇష్టం వచ్చినట్లుగా భాషను ఉపయోగించారు. పవిత్రమైన దేవస్థానానికి సంబంధించి తెచ్చే చట్టంలో ఉపయోగించేటాని విశిష్టమైన భాషే కరువైనదా? కాంట్రాడిక్టరీ సెక్షన్స్ పెట్టారు. సెక్షన్స్ 43, 44 ఒకదానికొకటి విరుద్ధంగా వున్నాయి, 43 లో అన్ని హక్కులున్నాయని చెప్పి 44 లో ఏ హక్కు లేదని చెప్పారు. కోర్టుకు పోయే హక్కు లేదు. సెక్షన్ 28 (1) చూడండి డ్రాఫ్ట్ చేసిన మహానుభావునికి నమోవాకాలు అర్పించాలి.

The Tirumala-Tirupathi Devasthanams shall have its own funds the corpus of which shall include all the amounts received by it by way of donations, gifts, kanukas including offerings deposited in Hundis and any income from any other source and all payments by Tirumala-Tirupathi Devasthanams shall be made from the said funds.

అధ్యక్షా, మీరు చదవండి. మొదటి పదానికి చివరి పదానికి అర్థం వున్నదా? ఫండ్స్ గురించి చెప్పేటప్పుడు పేమెంట్స్ విషయం ఎందుకు వచ్చింది. సబ్ క్లాజు 8 చూడండి.

All moneys belonging to the funds.

Sri S. Jaipal Reddy :—Funds belonging to the moneys.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఈ పదజాలం అర్థం కాదు. ఫండ్స్ అంటే ఏమిటి, మనీస్ అంటే ఏమిటి, మనీస్ బిలాంగింగ్ టు ది ఫండ్స్ అంటే ఏమిటి? దీనిని జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేయకుండా యథాతథంగా పాస్ చేయాలని మీరు అనుకొంటే చేయవచ్చు కాని రేపు ఎవరైనా కోర్టుకుపోతే మీ ఎసెంబ్లీలో చదువుకొన్నవారే లేరా అనే ఆక్షేపణ చేస్తారేమో అనిపిస్తున్నది. అలాంటి అపనింద మనకు వస్తుందేమో ననిపిస్తున్నది. దీనిలో మూల సిద్ధాంతాలు చర్చించబడలేదు. ఎవరూ పరిహాసం చేయలేని పద్ధతిలో పదికాలాలపాటు నిలిచేటట్లుగా బిల్లు చేసుకొందాము. పెద్దల అభిప్రాయాలు తెలుసుకొందాము. ఆరు వారాలలో మీగిపోతుందనే భయం వుంటే రివైజ్ చేయవచ్చు. మంత్రిగారు ఈ బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి పంపడానికి అంగీకరించవలసిందని కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, ఈ బిల్లుపై గౌరవసభ్యులు 24 మంది మాట్లాడి సముచితమైన సలహాలు ఇవ్వటం జరిగింది. నేను సమాధానం చెప్ప బోయే ముందు గవర్నమెంటు తరఫున రెండు సవరణలు ప్రతిపాదిస్తున్నాను.

Proposed amendment to clause 23, reads like this:

In sub-clause (5) of clause 23 for the words "a sum of not less than rupees two and a half lakhs" substitute the following :—

"a sum of not less than rupees seven lakhs." For sub-clause (2) of clause 36 substitute the following :

(2) the quorum for a meeting-

(a) of the Board shall be five of which one shall be the Chair man or the Commissioner ;

(b) of the Committee shall be two of which one shall be the Chairman or the Commissioner."

Sri S. Jaipal Reddy :-One of them will be a Legislator.

Mr. Deputy Speaker :-All of them are nominated. Where is the difference ?

శ్రీ పి.వి. చౌదరి :—ఈ రెండు అమెండుమెంట్సు నేను ప్రతిపాదిస్తున్నాను.

1-00 p.m.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—మంత్రిగారు, మేనేజింగు కమిటీలో అయిదుగురు మెంబర్సు వుంటారు, వారిలో ముగ్గురు ఎక్స్ అఫీషియో మెంబర్సు, చైర్మన్, కమీషనరు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అన్నారు. ఆ ముగ్గురిలో one of them will be a Legislator. అది కన్సిడరు చేయాలి.

Mr. Deputy Speaker: — All of them are nominated. Where is the difference?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వారు ఒప్పుకున్నారు. రెండవది, అర్చకుల విషయం లీగల్‌గా యిబ్బందులు వున్నవి అన్నారు. మిగతా వారి విషయములో రిజర్వేషను ప్రిన్సిపుల్ పాటించాలి.

శ్రీ పి.వి. చౌదరి :— గౌరవ సభ్యులు జయపాల్ రెడ్డిగారు మరికొంత మంది మిత్రులు మాట్లాడుతూ రాజకీయంగా యీ బిల్లును తీసుకురావటం జరిగిందని చెప్పారు. నేను సవినయముగా మనవి చేస్తున్నాను. ఇందులో రాజకీయాలకు ఏ మాత్రం తావు లేదు. ఏమైనా దినదినము పెరిగిపోతున్న దేవాలయ ఆదాయాన్ని పురస్కరించుకొని అక్కడికి వస్తున్న భక్తుల సేవా కార్యక్రమానికి కావలసిన రక్షణ యివ్వడానికి వారికి కావలసిన సౌకర్యములు కలుగజేయడానికి యీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. చాలా మంది ప్రధానంగా కొన్ని విషయాలు చెప్పారు. ఏ భక్తులద్వారా అయితే యీ ఆదాయం మనకు వస్తున్నదో ఆ ధనాన్ని ప్రధానంగా వారి అభిమతాన్ని అనుసరించి ఎక్కువ మొత్తాలు వినియోగించవలసిన అవసరముంది విద్యా వైద్య సదుపాయాల కొరకు యింతవరకు కొంత అనుకూలత చేయబడింది. అది మాత్రం యిందులో లేదని

దానికి లేదు. ఇంతకంటే ఎక్కువ యివ్వడానికి లేదు అనేది లేదు. కమిటీ నిర్ణయానుసారం కావాలంటే నిధులు విద్య, వైద్య, యితర వాటికి సమకూర్చడానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ప్రధానంగా ఇందులో హరిజనులకు స్త్రీలకు అవకాశం కల్పించినటువంటి విషయం అందరకు తెలుసు. గిరిజనులకు అవకాశం కావాలన్నారు. అందులో ఆక్షేపణ లేదు. ఉన్నటువంటి సంఖ్యలో వారికి అవకాశం కల్పించాలంటే అది ఆలోచించవలసిన అవసరం వుంది. గనుక ఏదైనా అవకాశము వుంటే అందులో వున్న 18 సభ్యులలో అవకాశం కల్పించడానికి ఏర్పాటు చేస్తాము. వేంకటేశ్వర దేవాలయములో ప్రధానంగా స్థానికంగా వున్నవారికి అవకాశం కల్పించాలని స్థానిక శాసన సభ్యులు వుంటే అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పరిశీలన చేయడానికి వీలుంటుందనే ఆ విధంగా చేస్తే బాగుంటుందన్నారు. దానిని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని నామినేట్ చేసే సందర్భములో ప్రాధాన్యత యిస్తుందని మనవి చేస్తున్నాను. ఈ దినం బిల్లులో చెప్పిన విధంగా హిందూ ధర్మం, మతం ప్రచారం చేయడానికి కావలసిన లిటరేచరు తయారు చేయడానికి ఎక్స్‌పెర్ట్సు తో కమిటీని చేయించాలని చెప్పారు. అది మంచి అభిప్రాయం. ప్రచురణ చేసే సందర్భములో పుస్తకాలు ప్రింటు చేసే సందర్భములో హిందూ ధర్మానికి సంబంధించి చక్కటి అభిప్రాయాలు గల విద్వాంసుల చేత పరిశీలన చేయించడానికి వ్రాయించడానికి ప్రభుత్వానికి గాని ఆ సంస్థకు గాని ఎలాంటి అభ్యంతరం వుండదని మనవి చేస్తున్నాను. పరశురామనాయుడు గారు దేవాలయ ఆస్తులను కాపాడడానికి అన్ని రకాల ఏర్పాటు చేయాలన్నారు. ఆ దృష్టితోనే చేయడం జరుగుతున్నది. అక్కడ జూదం, వ్యభిచారం యింకా ఏమేమో జరుగుతున్నాయన్నారు. వాటి అన్నింటిని అరికట్టడానికి కావలసిన ఏర్పాట్లు చేయడం అవసరం గనుకనే దీనిని తీసుకురావలసిన అవసరం ఏర్పడిందని మనవి చేస్తున్నాను. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జాయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వుండాలనేది వుంది. జాయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఐ.ఎ.ఎస్. ఆఫీసరు వుండాలా, దేవాదాయ ధర్మాదాయ వ్యవస్థకు సంబంధించిన వున్న అధికారి ఎందుకు వుండకూడదు అన్నారు. దానికి ఆక్షేపణ లేదు. ఆ స్థాయిలో వున్న ఎవరినైనా వేయవచ్చు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా జడ్జిని వేయకూడదని లేదు. వేయవచ్చు. ఆ స్థాయికి తగ్గకుండా వుండాలని ప్రభుత్వం పొందుపరిచిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— డిస్ట్రిక్ట్ కలెక్టరుకు ఒక స్టేటస్ ప్రభుత్వ రూల్సులోనే వుంది. జాయింటు కలెక్టరుకు యీక్వివలెంట్ గా మిగతా డిపార్టుమెంట్సులో ఎవరు అనేది ప్రభుత్వ రూల్సులో లేదు. Joint Collector or the the person who has equal position.. ...Who is equal to the Joint Collector in some of the departments? Can you explain?

శ్రీ పి.వి. చౌదరి :— జాయింటు కలెక్టరు స్థాయికి తక్కువ కాని వారిని వేయాలని ప్రభుత్వ వుద్దేశము. ఈశ్వరరెడ్డి గారు ట్రస్టుబోర్డు వేయడంలో ఆలస్యం అయిందన్నారు. దానిని తగ్గించడానికే యీ కార్యక్రమం చేపట్టాం

వారు. లోకల్‌గా వుండేవారిని అందులో వేయాలన్నారు. దానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఒకకారుగారు మాట్లాడుతూ వచ్చినటువంటి డబ్బును విద్య, వైద్య, మిగతా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు ఖర్చు పెట్టాలన్నారు. యాత్రికుల డబ్బు, హిందూ ధర్మం పైన విశ్వాసం వుండి ఆ దేముడిపైన భక్తి వుంచి యిచ్చినటువంటి నిధులు. అందుకని హిందూ ధర్మ ప్రచారానికి కావలసింది మొదట వినియోగించిన తరువాత విద్య వైద్యానికి యిందులో కొంత అవకాశం వుంది డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కొరకు. చెరువులు కట్టడానికి, హరిజన వాడలు అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం వుంది

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— విద్య, వైద్య సముదాయాల కొరకు అవకాశం వుందన్నారు.

ఏ క్లాజు ప్రకారముగా ఏ సెక్షను ప్రకారముగా అవకాశం వుంది ?

If you throw light we are prepared to be convinced.

శ్రీ పి. వి. చౌదరి — యూనివర్శిటీస్‌కు డబ్బు యిచ్చేది వుంది. ఏడున్నర లక్షలకు తక్కువ గాకుండా.

Sri S. Jaipal Reddy—We are not talking of existing institutions.

కొత్త యినిస్టిట్యూషన్సుకు ఎక్కడ అవకాశం వుంది ?

శ్రీ పి. వి. చౌదరి:—కొత్త యినిస్టిట్యూషన్సు అని చెప్పడం లేదు.

Sri S. Jaipal Reddy:—I would like to ask whether it is the object of the Government that T.T.D funds should not be used for any new institution.

Sri Srinivasa Rao: I will clarify the position, Sir.

Sri S. Jaipal Reddy :—Sir, Point of order. He is not entitled to give answer, on behalf of the Minister.

శ్రీ పి. వి. చౌదరి :— సెక్షను 28 లో ఉంది చూడండి.

1-10 p. m.

శ్రీ అయ్యపు రెడ్డి :—సౌకర్యాలు. రక్షణలకు ఎక్కడా లేదు. సెకండు షెడ్యూలులో under "B. List of other Institutions",

(1) Sri Venkateswara Home for the Disabled and Physically handicapped, Tirupathi (S.V Poor Home); and

(2) Sri Venkateswara Balamandir. Tirupathi. are there.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— అందుకే మేము జాయింటు సెలక్టు కమిటీకి రిఫర్ చేయమని అంటున్నాము. సెక్షను 28, సబ్ సెక్షను 4, క్లాజు 3 లో సెకండు పేరాలో ఏమి ఉందో చూడండి. ఈ షెడ్యూలు ఏమాత్రం మార్చాలన్నా లెజిస్లేచర్ లో ఒక రిజల్యూషను రావాలి, గెజిట్ నోటిఫికేషను రావాలని చెబుతున్నారు.

There is an elaborate procedure to be adopted ఇప్పుడు శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ చారిటబుల్ అంటే డెఫినిషనులో ఇచ్చామని అంటున్నారు. ఒక వైపు స్పెసిఫిక్‌గా సెక్షను 18, సబ్ సెక్షను 4లో ప్రొహిబిట్ చేస్తూ మేము డెఫినిషనులో ప్రొవైడ్ చేసాము అంటే Ii is not rediculous? It has no application here.

Mr. Deputy Speaker:—The funds are utilised also for the "establishment and maintenance of hospitals and dispensaries for the relief of the pilgrims and worshippers visiting the temples.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—విజిటింగు టెంపుల్సులోనండి. ఐ గివ్ ఇన్ టి. టి. టి. డి. ఆవరణలో, టి.టి డి. ప్రిమిసెస్‌లో నండి తిరుపతి టౌనులో-అవుట్ సైడ్ విషయం చెప్పండి. I have gone through the entire Bill. The Minister has got gone through the Bill. Let him go through it.

శ్రీ పి. వి. చౌదరి:—క్లాజు 28లోని సబ్ క్లాజు 8 చూడండి.

"(viii) establishment and maintenance of hospitals and dispensaries for the relief of the pilgrims and worshippers visiting the temples;

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అదేమిటండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఈ బిల్లును ప్రత్యేకంగా ఒకసారి కాదు, రెండు సార్లు కాదు 3 సార్లు చదవాలి. అంత హారిబరీగా చేయడం అనేది బాగోలేదు.

Sri S. Jaipal Reddy :—We will ratify the Ordinance. Let the Bill be referred to the Joint Select Committee.

శ్రీ పి. వి. చౌదరి:—గౌరవ సభ్యులు పూర్తిగా బిల్లుయొక్క ధ్యేయాన్ని అర్థం చేసుకోవాలి కాని ప్రతి మాటను తీసుకొని అది లేదు, ఇది లేదు అని అభ్యంతరం చెప్పడం మంచిది కాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ధ్యేయం ఒకటి ఉంది, వ్రాత ఒకటి ఉంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—దేవాలయాన్ని సందర్శించడానికి వచ్చిన యాత్రికులకు వైద్య సదుపాయం కల్పించవచ్చు అన్నారు. మిగిలిన వారికి హాస్పిటల్సు పెట్టకూడదా?

Sri S. Jaipal Reddy:—If the Minister takes up the position that the T.T.D. funds here-afterwards will not be used at all for any Educational Institution or Medical Institution or Social purpose, I can disagree with him. But he is not taking that position.

Where is this Bill which enables the T.T.D. to use its fund for the Educational, Medical or Social hereafter-wards except the institutions mentioned in the First Schedule? ఔట ఇన్‌స్టిట్యూషన్సు పెట్టడానికి సిద్ధాంతపూర్వకంగా వారు అగ్రీ కాలేదు.

The Minister should not stand on presige heie.

శ్రీ పి. వి. చౌదరి :—ప్రభుత్వం అభిప్రాయంలో చారిటబుల్ అనేదాని క్రింద ఉంది కనుక......

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—చారిటబుల్ అనే డెఫినిషనును యాక్టులోనుంచి బైటకు తీసుకొని వచ్చేసారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— సెక్షనులో ప్రొహిబిట్ చేసినతరువాత చేయగలిగిందేమిటి ?

శ్రీ పి. వి. చౌదరి :—చేయగలిగింది ఇవ్వడమే.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ఆబ్జెక్టుగా టెంపుల్ అనేది తీసివేయండి మాకు వచ్చేది ఏమీ లేదు. We are only bothered about the fulfillment of the objectives outlined by him. If he want to differ with the basic objectives, it is a different matter

శ్రీ పి. వి. చౌదరి :—యాత్రికులకు కావలసినటువంటి వసతులు ఏర్పాటు చేయడానికి, హాస్పిటల్సు, డిస్పెన్సరీస్ ఉంచవలసిందిగా వుంది.

Sri S. Jaipal Reddy :—I am putting a specific question and the Minister is not in a position to answer it. Under the provisions of the Bill, can the T.T.D. think of starting any new Institution?

శ్రీ పి. వి. చౌదరి :—ప్రభుత్వం అనుకుంటే ఇవ్వడానికి అవకాశం వుందని ప్రభుత్వం అభిప్రాయం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ప్రభుత్వం అనుకున్నట్లయితే అని ఎక్కడుంది చెప్పండి ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—సెక్షను 23 లో 4, 2 చూడండి. "(ii) the maintenance, management and administration of the educational or other institutions specified in the Second Schedule and the endowments and the properties thereof;

Provided that the Government, may, on a resolution passed by both Houses of the State Legislature by notification published in the Andhra Pradesh Gazette, alter, add to or omit any of the items in the said Schedules;. ..

Mr. Deputy Speaker :—It may not be very clear. But there is a provision. This does not prohibit the Government to open any new institution.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇదేమీ కొత్తది కాదు ఇది ఎట్లాగుందంటే at any time they can come forward with an Ordinance. Again should they come back to the Legislature for all these things? That means,

again the Legislature power has to be invoked. లెజిస్లేటివ్ పవరును ఇన్‌వోక్ చేయాలి. దానికి ఈ రిజల్యూషను అవసరం ఎందుకు. వారు ఈ రిజల్యూషనుకు రానేరారు. కొట్టివేసి ఇంకొక ఆర్డినెన్సు తెచ్చారు. ఆ పవర్సు ఉన్నాయి, కాదనీ కాదు, దానిని గురించి కాదు. It must be self-sufficient and comprehensive. It must be self contained. ఇంకొక గవర్నమెంటు వచ్చినప్పుడు ఇంకొక బిల్లు తీసుకొని రావచ్చు, ఆర్డినెన్సు తీసుకొనిరావచ్చు. అందుచేత ఇది సమగ్రంగా ఉండాలి, కాబట్టి ఇవన్నీ సమగ్రంగా ఆలోచించి వారి ఐడియాస్‌ను ఎడ్జస్టు చేసుకోవాలి. సరైన పదజాలం ఉపయోగించాలి. మెయిన్ ఆబ్జెక్టివ్ ఏమిటనేది నిర్వచిస్తే దాని ప్రకారం యాక్టును తయారుచేయడానికి మేము సంపూర్ణంగా వారితో సహకరిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :—ఒకవేళ ఉద్దేశం అదే అయితే ఒక ఎడిషనల్ సబ్ క్లాజు పెట్టవచ్చు. క్లాజు 7 పెట్టి దీంట్లో బోర్డు ఆమోదంతో గాని లేక ప్రభుత్వ ఆదేశ ప్రకారంగాని ఏ ఇనిస్టిట్యూషన్ అయినా పెట్టవచ్చు అని క్లాజు పెట్టవచ్చు కదా ? 1-20 p.m.

Mr. Deputy Speaker :—That is for the Government to decide.

Sri S. Jaipal Reddy :—We gave an amendment to Sub Clause (4) of Clause 23, which reads like this—

"Any proposal chosen to provide educational and medical facilities or to promote the economic well being of the needy people. You should have such a provision in the Bill. ముట్టమొదట పెట్టాలి. మీరు సైక్లోనుకి ఇవ్వాలి అంటే వీలు లేదు. నేషనల్ డిఫెన్సుకి ఇవ్వాలంటే వీలులేదు. ఇదివరకు నేషనల్ డిఫెన్సుకి ...లెడు ఇచ్చాము.

Mr. Deputy Speaker :—We will take it up at the appropriate time.

Sri S. Jaipal Reddy :—For omitting or adding anything, they have to come to this House. . ఎమెండుమెంటు ఇప్పుడు తీసుకుంటాము.

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, ప్రతి గౌరవసభ్యులు ఎమెండుమెంట్సు కూడా ఇచ్చినారు. ఆ ఎమెండుమెంట్సు అన్ని మనం ఒకటొకటి తీసుకున్నప్పుడు ఏదైనా ఉంటే వారు దాని మీద మాట్లాడవచ్చు. మరి మిగతా వాటి అన్నిటిలోకూడా మాకు ఒకటే అభిప్రాయం. ఈ దేవాలయానికి వచ్చిన నిధులను సక్రమంగా ఖర్చు పెట్టాలని మరి, యాత్రికులకు కావలసిన రక్షణ ఇవ్వాలని మత ధర్మ ప్రచారము ఎక్కువ కావాలని, అందుకోసమే, ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. సభ్యులు అందరూకూడా ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—నేను ఒకటి సజెష్టు చెప్తాను. ఇప్పుడు ఈ సెషనులో ఈ బిల్లుని పాస్ చేయాలని ప్రభుత్వం అనుకుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కాని ఇప్పుడు సెలెక్టు కమిటీని వేసి ఒక 3. 4 రోజులు

కూర్చుని తుణ్ణంగా ఆలోచించవచ్చు. క్లాజు బై క్లాజు చర్చించి లీగల్ ఎక్స్‌పర్ట్సుని ఆలోచించి తుణ్ణంగా ఆలోచించి దీంట్లో బ్లండర్సు టెక్నికల్ డిఫెక్ట్సు ఇవి అన్ని కిక్సడరు చేసి కమిటీ రిపోర్టు చేస్తుంది. అప్పుడు వెంటనే పాస్ అవుతుంది. ఇప్పుడు కూర్చుంటే క్లాజు బై క్లాజు అపోజిషన్ ఉంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— నేనుకూడా గౌరవనీయులయిన అయ్యపురెడ్డిగారి సూచనను బలపరుస్తున్నాను, అనేక అవకతవకలు పెట్టుకొని ఇట్లా చేసేదాని కన్నా ఈ సెషనులో మీ ఆర్డినెన్సు లాప్సు కాకుండా పాసు కావాలిగదా. దానికి మేము అనుకూలంగా ఉన్నాము. ఒక సెలెక్టు కమిటీని వేయండి. బిల్లుని ఆపు చేయాలనే ఉద్దేశం కాదు. మంత్రిగారు అంగీకరించాలి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు సమాధానంలో, we could not get the satisfac'ory answers. He could not convinceue. Even if the Bill is passed, దానిలో కాంట్రివర్సీలు వస్తాయి.

I appeal to the Minister to refer this Bill to the Select Committee.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మీరు ఒక సెలెక్టు కమిటీ పెట్టండి. క్లాజు తరువాత క్లాజు స్క్రూటినైజ్ చేద్దాము. సెక్రటేరియట్ లో యు.డి.సి. డ్రాఫ్టు చేస్తే, మినిస్టరుగారు ఇక్కడ పాస్ చేయాలంటే మేము ఎట్లా చేయాలి? I do not think that even the Secretary has seen it.

శ్రీ పి. వి. చౌదరి:— ఎడ్వొకేటు జనరల్ కూడా చూసినాడు. ఈ బిల్లుని పాస్ చేయవలసిదిగా నేను సభ్యులను కోరుతున్నాను.

ఎస్. జైపాల్ రెడ్డి: — ఎడ్వొకేట్ జనరల్ యిక్కడ హాజరుకావాలని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:— ఎడ్వొకేట్ జనరల్ గారు చూస్తే ఇంత డిఫెక్టివ్‌గా వుండదు. అది సరిఅయినది కాదు. అపోజిషన్ అంతా కూడా దీనిని ఏకగ్రీవంగా సెలెక్టు కమిటీకి రిఫరు చేయమని చెప్పిన సందర్భంలో సెలెక్టు కమిటీకి రిఫర్ చేయడం ఉచితం. మంత్రిగారు దానికి అంగీకరించడం అంతకన్నా ఉచితం.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి (నరసరావుపేట):— ప్రతిష్టలకు పోకుండా, ఈ సెషను అయ్యేలోపుగా మేము దీనికి పూర్తి అంగీకారము తెలుపుతాము కాబట్టి సెలెక్టు కమిటీ వేసి మూడు నాలుగు రోజులు అవకాశం యివ్వడానికి అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :— ప్రతిష్ట ఏమీలేదు. ఈ బిల్లుని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యప్పరెడ్డి:—ఇట్లాగ అయితే క్లాజు బై క్లాజు డిస్కషనులో చాల కాలహరణం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:— ఇందులో డౌటుకి ఏమీ స్థానంలేదు. ఈ ఫండ్సు మిస్ యూజ్ అవకుండా కొంత కంట్రోలు గవర్నమెంటు దగ్గర ఉంచుకుందామనే ఉద్దేశముతో స్పెసిఫిక్ గా దీంట్లో ఈ ప్రొవిజన్ పెట్టారు. సెలెక్టు కమిటీ గాని ఏదిగానీ గవర్నమెంటు పోలసీమాత్రం మార్చుకునే ప్రశక్తి లేదు. ఆర్డినెన్సు పెట్టారు 6 నెలలలో యిక్కడ పెట్టాలి గాబట్టి. అది ఏమిటి? గవర్నమెంటు వ్యూ ఒకటి. అది దీట్లో ఇన్ కార్పొరేటు చేయలేకపోయారు కాబట్టి సెలెక్టు కమిటీకి పంపించాలని కాదు. The Governm nt's view is very clear.

Sri S. Ja ipal Reddy:—Sir, the Hon'ble Minister has not answered even a single question. He must cover atleast one point raised by us. Let him not stand on preatige. Let the bill be refered to the Select Committee.

Sri P. Janardhan Reddy:—I think, Sir, you are convinced that the Minister has not gone through the Bill. ఏవైతే అబ్జక్ట్సు ఉన్నాయో అవి ఈ సెక్షనులో ఉన్నాయి అన్నారు. వారు చెప్పిన ప్రొవిజన్సు సెక్షనులో చూపించలేకపోయారు.

శ్రీ పి. వి. చౌదరి:—నేను బిల్లు చదివాను.

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి :—ఇప్పుడు శ్రీనివాసరావుగారు కొన్ని కాన్ స్టిట్యూషనల్ క్వశ్చన్స్, నేను కొన్ని లీగల్ క్వశ్చన్స్ రైజు చేశాము మంత్రిగారు నేను ఎక్స్ పర్టుని నేను సమాధానం చెబుతాను అంటే అర్థముంది. ఇక్కడికక్కడే సమాధానం చెబుతాను బిల్లు కన్సిడర్ చేద్దాము అంటే క్లాజు బై క్లాజు చర్చ తీసుకుంటే ఇదే ప్రకారం జరుగుతుంది. మనం సెలక్టు కమిటీలో కూర్చుంటే ఇట్లా కాక చాలవరకు క్లియర్ చేయవచ్చు. కాంట్రవర్సీ ఉండదు కనుక పెద్ద డిబేట్ లేకుండా మిస్ అండర్ స్టాండింగ్ లేకుండా బిల్లు పాస్ చేసుకోవచ్చు. ఇప్పుడు లీగల్ క్వశ్చన్స్ కూడా ఆన్సర్ చేసే పరిస్థితిలో లేనప్పుడు దీనిని సెలక్టు కమిటీకి రిఫర్ చేయడం అవసరం

శ్రీ ఎం. శ్రీనివాసరావు :—మంత్రిగారు దయచేసి ఒకటి ఆలోచించాలి. మూడు రోజులు సెలక్టు కమిటీకి పంపితే గవర్నమెంటుకి ఏమైనా చాలా ఇబ్బంది వస్తుంది అంటే చెప్పండి అప్పుడు ఆలోచించవచ్చు. డ్రాఫ్టింగు కూడా బాగా లేదు. కొన్ని ప్రొవిజన్స్ కూడా చూడవలసి ఉన్నాయి. వాటి బట్టా [illegible] కోర్టులకు వెళ్ళి తరువాత ఇబ్బంది అవుతుంది. ఇప్పుడు పాస్ అవకపోతే నష్టము అవుతుంది అంటే చేయండి.

శ్రీ బి. సమ్మయ్య :—బిల్లుని గురించి మంత్రిగారు సరిగా ఎక్స్‌ప్లెయిన్ చేయనంతమాత్రాన దీనిని సెలక్టు కమిటీకి పంపించాలి అని అనడం బాగాలేదు.

Mr. Deputy Speaker:—That is not the relevant point here.

శ్రీ బి. సమ్మయ్య :—ఏక్టులో ఏమైనా చిన్న బలహీనతలు ఏమైనా ఉంటే పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉంది. అంతమాత్రంచేత సెలక్టు కమిటీకి పంపవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మేము చెప్పిన ఎమెండ్‌మెంట్స్ ఒప్పుకోండి. Then without discussion we will pass.

శ్రీ ఎన్.ఎస్. ఎన్. రెడ్డి :—అధ్యక్షా, అందులో చాలా తప్పులున్నాయని శ్రీ అయ్యపు రెడ్డిగారు చెబితే దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేక పోయారు. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపిస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker :—There is only one amendment given by Sri P. Janardhan Reddy.

The question is:

That the Bill be preferred to a Joint Select Committee.

(Interruptions)

The House has not come to any consensus. I can only put it to vote. That is the only way out for the Speaker.

Sri S. Jaipal Reddy:—Government has not said anything.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ప్రతిపక్షాల నుంచి ఒక సలహా వచ్చిన తర్వాత ప్రభుత్వాన్ని ఆలోచించుకొని ఒక నిర్ణయానికి రానివ్వండి. మెజారిటీ నిర్ణయాన్ని మేము వ్యతిరేకించడానికి వీలు లేదు. ఇప్పుడు ఒకటిన్నర గంటలు అయింది. కాబట్టి వారిని రేపటి వరకు ఆలోచించుకొని రమ్మనండి.

Mr. Deputy Speaker :—According to your own B.A.C. it has to go to Council today itself. (interruptions) Let the concerned Minister for Parliamentary Affairs say something.

Sri P. Ganga Reddy :—B.A.C. decided it already. It has to go to Council. The business of the other House also will be affected.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ పశ్చిమం) :—వారికి సమయం వచ్చినప్పుడు మూడు గంటలయినా పరవాలేదంటారు. ఇప్పుడేమో ఇట్లా.

Mr. Deputy Speaker :—The amendment No. 1 given notice of by Sri P. Janardhana Reddy is before the House.

Sri S. Jaipal Reddy :—We have already moved our amendment. Why should we forego our lunch for this obnoxious Bill.

శ్రీ వి.వి. చౌదరి:—హౌస్ అభిప్రాయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

(Interruptions)

Sri E. Ayyapu Reddy :—It is only the first reading. You can't finish clause by clause to-day. Therefore the only thing we can do now is, to take it up later on. The Minister himself has not answered us. We have got a right to get answers for the points raised in the debate. Even without answering it he can't say 'I am putting the motion and the motion must be passed.'

Mr. Deputy Speaker :—It is only at the consideration stage.

Sri E. Ayyapu Reddy : The first reading itself can be taken up to-morrow. Let him consult the Chief Minister. We don't want that the matter should prolong. We want that this matter should be considered by some important persons, stage by stage. Instead of having the first reading today, let us have all the readings tomorrow.

(Interruptions)

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :—అధ్యక్షా, టైము 1-30 అయింది.

Mr. Deputy Speaker :—The Government also will agree with me when I say that as it is, there are 63 clauses, and without going into the merits of the first amendment moved by Sri P. Janardhan Reddy the House now stands adjourned to meet again at 8-30 a. m. tomorrow.

[The House then adjourned to meet again at 8-30 a.m. on Friday the 22nd June, 1979. 1-30 p.m.